పరమ కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

# 5. అల్ మాయిదా పరిచయం

సూరతుల్ మాయిదా మదీనాలో అవతరించింది. ఇందులో 120 ఆయత్‌లు మరియు 16 రుకూలు ఉన్నాయి. ఈ సూరా 15వ రుకూలో “మాయిదహ్” అనే పదం వచ్చింది. మాయిదా అంటే భోజనం చేసే చాప. ఒకసారి హవారీలు ఈసా (అ)తో మీ ప్రభువు మాపై అన్న పానీయాలతో చాపను అవతరింపజేయగలడా అని ప్రశ్నించారు. అప్పుడు ఈసా (అ) మీరు విశ్వాసులే అయితే అల్లాహ్‌కు భయపడండి అన్నారు. దానికి వారు, మేము అందులో నుండి తింటాము. మరియు తృప్తి చెందుతాము. మీరు మాతో సత్యం పలికారని మాకు పూర్తిగా నమ్మకం కలుగుతుంది. మరియు మేము కూడా సాక్షులలో చేరుదుము అన్నారు. ఈసా (అ) వారితో ఇలాంటి ప్రశ్నలు వేయరాదని హెచ్చరించారు. ఎందుకంటే మోజిజా (మహిమ) అవతరించబడిన తరువాత విశ్వసించకపోతే దైవశిక్షకు గురవుతారంటూ వారిని వారించారు, భయపెట్టారు. అప్పుడు వారు దానిని మానుకున్నారు.

సూరె మాయిదా మొదటి వాక్యంలో కట్టుబాట్లు, హద్దులు, నిబంధనలు వివరించబడ్డాయి. అల్లాహ్ ఇలా ఆదేశిస్తున్నాడు : “ఓ విశ్వాసులారా! కట్టుబాట్లను పూర్తిగా పాటించండి, మానవుడు అల్లాహ్‌తో కూడా ఒప్పందం చేసుకుంటాడు. అంటే అల్లాహ్‌ను ప్రార్థిస్తానని, అల్లాహ్ ఆజ్ఞాపాలనే చేస్తానని మరియు అల్లాహ్ సందేశాన్ని ప్రచారం చేస్తానని. యూదులు అల్లాహ్‌తో చేసిన వాగ్దానం భంగం చేసారు. అల్లాహ్ దానికి ప్రతీకారంగా వారిని శపించాడు. మరియు వారిని పందులుగా, కోతులుగా చేసాడు. వారిని కఠోర మనస్కులుగా చేసివేసాడు. ఇదే అన్నిటికంటే పెద్ద శిక్ష. ఎందుకంటే కఠోర మనస్కులకు రుజుమార్గ భాగ్యం కలుగదు. యూదుల వలె కాకూడదని ముస్లిములకు బోధించబడుతుంది. ఎవరైనా సరే అల్లాహ్ ఆరాధనలో ఎలాంటి లోటు రానివ్వరాదు. దైవాజ్ఞల్ని తిరస్కరించరాదు. ఖుర్‌ఆన్ సందేశాన్ని దైవదాసుల్లో ప్రచారం చేయాలి. దీనివల్ల అల్లాహ్ మనల్ని కనికరిస్తాడు. మనకు సహాయం చేస్తాడు. అల్లాహ్ దయవలన ఇహపరలోకాల్లో సాఫల్యం పొందుతాము.

హుజైఫా (రజి) ఇలా ఉల్లేఖిస్తున్నారు – “ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు : “ఎవరి చేతుల్లో నా ప్రాణం ఉందో, ఆయన సాక్షి! మీరు తప్పకుండా సత్కార్యాల గురించి ఆజ్ఞాపించండి. మరియు దుష్కార్యాల నుండి నివారించండి లేదంటే మీపై అల్లాహ్ శిక్ష అవతరించును. దాన్నుండి తప్పించుకోవటానికి మీరు దుఆలు చేస్తారు, కాని దుఆలు స్వీకరించబడవు.” (సహీహ్ తిర్మిజీ – హ.నెం.2169)

అల్లాహ్ తఆలా ఖుర్‌ఆన్‌లో ఇలా ఆదేశిస్తున్నాడు :

మానవులకు మార్గం చూపటానికి ఉనికిలోనికి తీసుకురాబడిన ఉత్తమ సమాజం మీరే. మీరు మంచిని ఆజ్ఞాపిస్తారు. చెడు నుండి ఆపుతారు. (ఆలి ఇమ్రాన్ 110). ఈ వాక్యంలో ముస్లిం వర్గం ఉత్తమ సమాజంగా పేర్కొనబడింది. ఎందుకంటే వీరు మంచిని ఆజ్ఞాపిస్తారు. చెడు నుండి నివారిస్తారు. యూదులు చెడును చూసేవారు కాని చెడు నుండి నివారించేవారు కారు. అందువల్లే వారిని అల్లాహ్

శిక్షించాడు. మరియు వారిని శపించాడు. ముస్లింలందరూ సందేశ ప్రచారంలో పాల్గొనాలి. ప్రతి ఒక్కరూ ధనం ద్వారా, జ్ఞానం ద్వారా, సమయం ద్వారా అనేక రకాలుగా అందరూ కలసి, ధర్మ ప్రచారం చేయాలి.

ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు :

“ఎవరికైనా ఒక్క సూక్తి గుర్తున్నా ఇతరులకు తెలియజేయండి.” (సహీహ్ బుఖారీ – హ.నెం.3202)

ఈనాడు ముస్లిములు అవమానాలకు గురవుతున్నారు. అత్యాచారాలకు గురవుతున్నారు. అనేక బాధలు భరిస్తున్నారు. ఇంకా అల్లాహ్ వైపు నుండి ఎలాంటి సహాయం రావటం లేదు. దానికంతటికీ మూలకారణం మనం అల్లాహ్ ధర్మాన్ని వదలి వేయటమే, అందువల్లే అల్లాహ్ మనకు ఎలాంటి సహాయం చేయుట లేదు.

మాయిదా ప్రత్యేకత :

పదిహేనవ రుకూలోని ఒక వాక్యంలో మాయిదా పదం వచ్చింది. అందువల్లే దీనికి ఈ పేరు వచ్చింది. ఈ సూరాలో 16 రుకూలు, మరియు 120 ఆయత్‌లు ఉన్నాయి. ఇది మదీనాలో అవతరించింది. రసూలుల్లాహ్ ఒంటెపై ప్రయాణం చేస్తున్నప్పుడు ఈ సూరా అవతరిచింది. దైవవాణి అవతరించినపుడు ఒత్తిడి పెరిగిపోయేది. ఒంటె భరింపలేకపోయింది. ప్రవక్త (స) క్రిందికి దిగిపోయారు. సూరయె బఖరా, సూర ఆలి ఇమ్రాన్ రెండు ఒకే తరహాకు చెందినవి. వీటిలో చాలావరకు ఆదేశాలు, నమ్మకాలు, ధర్మాల గురించే వివరించడం జరిగింది.

యూదులు మరియు క్రైస్తవులూ ఒప్పందాన్ని భగ్నం చేసినట్లు మీరు చేయకండి. ముస్లిములు అల్లాహ్‌తో చేసిన ఒప్పందాన్ని పూర్తిచేయాలి. హరామ్ నెలలు అంటే రజబ్, జీఖఅదహ్, జిల్ హిజ్జహ్, ముహర్రమ్ నెలలను గౌరవించాలి మరియు అల్లాహ్ చిహ్నాలను గౌరవించాలి. చివరికి ఇహ్రామ్ స్థితిలో వేట కూడా నిషేధించబడింది. తిరస్కారులు, విగ్రహారాధకుల శత్రుత్వం వల్ల అల్లాహ్ చిహ్నాలను అగౌరవపర్చకండి అని ఉపదేశించబడింది.

ప్రత్యేక అంశం : దీని పరంపర సూరె బఖరా నుండి మొదలై ఈ సూరాతో ముగుస్తుంది. ఇందులో సంపూర్ణ షరీఅత్‌తో పాటు దైవాజ్ఞలు, విధులు, నియమాలు, కట్టుబాట్ల స్థాపన ప్రోత్సహించబడింది. షరీఅత్‌ను పరిపూర్ణం గావించటానికి వ్యక్తిత్వ సామూహిక విషయాల గురించి ఆదేశాలు వివరించడంతో పాటు విశ్వాసులను దైవంతో తమ ఒప్పందంపై స్థిరంగా ఉండటాన్ని తాకీదు చేయబడింది. ఈ విషయంలో యూదులు, క్రైస్తవుల్లా కాకూడదని హెచ్చరించబడింది. వాళ్ళు వాగ్దానాలను, కట్టుబాట్లను అధిగమించారు. దీనితో పాటు నూతన ఆచారాలను సృష్టించారు. ఇందులో వీటన్నిటి గురించి బోధించడం జరిగింది. ధార్మిక కట్టుబాట్లను గౌరవించాలని, యూదులు, క్రైస్తవుల్లా కాకూడదని హెచ్చరించబడింది.

## 5. అల్ మాయిదా

**ఆయత్‌లు : 120** **అవతరణ : మదీనాలో**

పరమ కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన
అల్లాహ్ పేరుతో

(1) ఓ విశ్వాసులారా! కట్టుబాట్లను పూర్తిగా పాటించండి. మీ కొరకు పశువుల్లాంటి జంతువులన్నీ ధర్మసమ్మతం చేయబడ్డాయి– క్రింద మీకు తెలుపబోయేవి తప్ప. ఇహ్రామ్ స్థితిలో వేటను ధర్మసమ్మతం చేసుకోకండి. నిస్సందేహంగా అల్లాహ్ తాను కోరినది ఆజ్ఞాపిస్తాడు. (2) విశ్వసించిన జనులారా! దైవ చిహ్నాలను అగౌరవపర్చకండి. నిషిద్ధ మాసాలలో ఏ మాసాన్నీ ధర్మసమ్మతం చేసుకోకండి. ఖుర్బానీ పశువులపై చెయ్యి చేసుకోకండి. అల్లాహ్ మొక్కుబడికి సూచనగా మెడలలో పట్టెడలు కలిగి ఉన్న జంతువులను ముట్టుకోకండి. తమ ప్రభువు అనుగ్రహాన్ని, ఆయన సంతోషాన్ని అన్వేషిస్తూ పవిత్రగృహం (కాబా) వైపునకు పోయేవారి జోలికి పోకండి. కానీ ఇహ్రామ్ స్థితి సమాప్తమయిన తరువాత మీరు వేటాడవచ్చు. మిమ్మల్ని మస్జిదె హరామ్‌కు పోనివ్వకుండా ఒక వర్గం వారు నిరోధించారని వారిపై ఆగ్రహించి ఆవేశంలో మీరూ వారిపై అనుచితమైన దౌర్జన్యానికి పాల్పడకండి. కాని మంచికి దైవభక్తికి సంబంధించిన పనులలో అందరితోనూ సహకరించండి. పాపకార్యాలలో అత్యాచారాలలో ఎవరికీ సహకరించకండి. అల్లాహ్‌కు భయపడండి. ఆయన శిక్ష చాలా కఠినమైనది.

آيَاتُهَا 120 — 5 سُوْرَةُ الْمَائِدَةِ مَدَنِيَّةٌ — رُكُوْعَاتُهَا 16

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْٓا اَوْفُوْا بِالْعُقُوْدِ ۬ اُحِلَّتْ
لَكُمْ بَهِيْمَةُ الْاَنْعَامِ اِلَّا مَا يُتْلٰى عَلَيْكُمْ غَيْرَ
مُحِلِّى الصَّيْدِ وَاَنْتُمْ حُرُمٌ ؕ اِنَّ اللّٰهَ يَحْكُمُ مَا
يُرِيْدُ ﴿1﴾
يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا لَا تُحِلُّوْا شَعَآئِرَ اللّٰهِ وَلَا
الشَّهْرَ الْحَرَامَ وَلَا الْهَدْيَ وَلَا الْقَلَآئِدَ وَلَآ
آٰمِّيْنَ الْبَيْتَ الْحَرَامَ يَبْتَغُوْنَ فَضْلًا مِّنْ
رَّبِّهِمْ وَرِضْوَانًا ؕ وَاِذَا حَلَلْتُمْ فَاصْطَادُوْا ؕ
وَلَا يَجْرِمَنَّكُمْ شَنَاٰنُ قَوْمٍ اَنْ صَدُّوْكُمْ عَنِ
الْمَسْجِدِ الْحَرَامِ اَنْ تَعْتَدُوْا ۘ وَتَعَاوَنُوْا عَلَى
الْبِرِّ وَالتَّقْوٰى ۠ وَلَا تَعَاوَنُوْا عَلَى الْاِثْمِ
وَالْعُدْوَانِ ۠ وَاتَّقُوا اللّٰهَ ؕ اِنَّ اللّٰهَ شَدِيْدُ
الْعِقَابِ ﴿2﴾

మాయిదా సూరా 1 – 10 ఆయత్‌ల వివరణ : ఆయత్‌ల మధ్య సంబంధం : వెనుకటి ఆయత్‌లలో ముస్లిములకు ఒక సంపూర్ణ ధర్మం ఇవ్వబడిందని, వారిపై అల్లాహ్ అనుగ్రహం పూర్తి అయ్యిందని మరియు దాన్నే ఎంచుకోవడం జరిగిందని తెలుపబడింది. ఈ ఆయత్‌లలో ముస్లిములకు వరాలను గుర్తు చేసుకోవాలని, కృతజ్ఞులై ఉండాలని అంటే ఇస్లాం ఆదేశాలను పాటించాలని ఆదేశించబడుతుంది. ఇంకా యూదులు మరియు క్రైస్తవులతోపాటు "మీరు కూడా ఇస్లాం వెలుగు నుండి లాభం పొందండి. మరియు తమ మూఢాచారాలను దూరం చేసుకోమని" బోధించబడింది.

ఇమామ్ రాగిబ్ ఇలా అంటున్నారు : అన్ని రకాల ఒప్పందాలు ఆజ్ఞలుగా పరిగణించబడతాయి. ఇవి మూడు

(3) మీకు ఇవి నిషేధించబడ్డాయి – మృతపశువు, రక్తము, పందిమాంసము, అల్లాహ్ పేరుతో కాక మరెవరి పేరుతోనైనా “జిబహ్” చెయ్యబడిన పశువు. ఊపిరాడక లేక గాయపడి, పైనుండి పడి లేదా దేన్నయినా ఢీకొని లేదా క్రూరమృగం చీల్చగా మరణించిన జంతువు. సజీవంగా ఉండి మీరు జిబహ్ చేసినది తప్ప – బలిపీఠంపై వధించబడినది. ఇంకా పాచికల ద్వారా అదృష్టం తెలుసుకోవడం కూడా మీకు నిషేధించబడింది. ఇవన్నీ పాపకృత్యాలు. ఈనాడు అవిశ్వాసులు మీ ధర్మం గురించి పూర్తిగా ఆశలు వదులుకున్నారు. కనుక మీరు వారికి భయపడకండి, నాకు భయపడండి. ఈనాడు నేను మీ ధర్మాన్ని మీ కొరకు పరిపూర్ణం చేసాను. మీపై నా అనుగ్రహాన్ని పూర్తి చేసాను. మీ కొరకు ఇస్లామ్‌ను మీ ధర్మంగా అంగీకరించాను. అయితే ఎవరైనా ఆకలి వల్ల గత్యంతరం లేని పరిస్థితిలో పాపం వైపునకు మొగ్గకుండా వీటిలోని ఏ వస్తువునైనా తిన్నట్లయితే అల్లాహ్ క్షమించేవాడు, కరుణించేవాడు.

حُرِّمَتْ عَلَيْكُمُ الْمَيْتَةُ وَالدَّمُ وَلَحْمُ الْخِنْزِيرِ وَمَآ أُهِلَّ لِغَيْرِ اللّٰهِ بِهٖ وَالْمُنْخَنِقَةُ وَالْمَوْقُوذَةُ وَالْمُتَرَدِّيَةُ وَالنَّطِيحَةُ وَمَآ أَكَلَ السَّبُعُ إِلَّا مَا ذَكَّيْتُمْ ۛ وَمَا ذُبِحَ عَلَى النُّصُبِ وَأَنْ تَسْتَقْسِمُوا بِالْأَزْلَامِ ۚ ذٰلِكُمْ فِسْقٌ ۗ الْيَوْمَ يَئِسَ الَّذِينَ كَفَرُوا مِنْ دِينِكُمْ فَلَا تَخْشَوْهُمْ وَاخْشَوْنِ ۚ الْيَوْمَ أَكْمَلْتُ لَكُمْ دِينَكُمْ وَأَتْمَمْتُ عَلَيْكُمْ نِعْمَتِي وَرَضِيتُ لَكُمُ الْإِسْلَامَ دِينًا ۚ فَمَنِ اضْطُرَّ فِي مَخْمَصَةٍ غَيْرَ مُتَجَانِفٍ لِإِثْمٍ ۙ فَإِنَّ اللّٰهَ غَفُورٌ رَحِيمٌ ﴿3﴾

(4) ప్రజలు తమ కొరకు ఏది హలాలు చెయ్యబడింది అని అడుగుతున్నారు. ఇలా బోధించు : పరిశుభ్రమైన వస్తువులన్నీ మీ కొరకు హలాల్ చెయ్యబడ్డాయి. మీరు తర్ఫీదు ఇచ్చిన వేట జంతువులు – దేవుడు మీకు ప్రసాదించిన జ్ఞానం ఆధారంగా మీరు వేటాడే తర్ఫీదును ఇచ్చేవి – అవి మీ కొరకు పట్టిన జంతువును కూడా మీరు తినవచ్చును. కాని దానిపై అల్లాహ్ పేరును ఉచ్చరించండి. అల్లాహ్ శాసనాన్ని ఉల్లంఘించేందుకు భయపడండి. లెక్క తీసుకోవటంలో అల్లాహ్‌కు ఎంతో సేపు పట్టదు.

يَسْأَلُونَكَ مَاذَآ أُحِلَّ لَهُمْ ۖ قُلْ أُحِلَّ لَكُمُ الطَّيِّبٰتُ ۙ وَمَا عَلَّمْتُمْ مِنَ الْجَوَارِحِ مُكَلِّبِينَ تُعَلِّمُونَهُنَّ مِمَّا عَلَّمَكُمُ اللّٰهُ ۖ فَكُلُوا مِمَّآ أَمْسَكْنَ عَلَيْكُمْ وَاذْكُرُوا اسْمَ اللّٰهِ عَلَيْهِ ۖ وَاتَّقُوا اللّٰهَ ۚ إِنَّ اللّٰهَ سَرِيعُ الْحِسَابِ ﴿4﴾

రకాలుగా ఉన్నాయి. 1. మానవునికి అల్లాహ్‌తో ఉన్న ఒప్పందం. ఉదా : విశ్వాసం, విధేయత ధర్మాధర్మాలకు కట్టుబడి ఉండుట. 2. మానవునికి స్వయంగా అతని మనసుతో ఒప్పందం, మొక్కుబడి, ప్రమాణం, 3. ఒక వ్యక్తికి

اَلۡيَوۡمَ اُحِلَّ لَـكُمُ الطَّيِّبٰتُ‌ؕ وَطَعَامُ الَّذِيۡنَ
اُوۡتُوا الۡكِتٰبَ حِلٌّ لَّـكُمۡ وَطَعَامُكُمۡ حِلٌّ
لَّهُمۡ‌ؗ وَالۡمُحۡصَنٰتُ مِنَ الۡمُؤۡمِنٰتِ
وَالۡمُحۡصَنٰتُ مِنَ الَّذِيۡنَ اُوۡتُوا الۡكِتٰبَ مِنۡ
قَبۡلِكُمۡ اِذَاۤ اٰتَيۡتُمُوۡهُنَّ اُجُوۡرَهُنَّ مُحۡصِنِيۡنَ غَيۡرَ
مُسٰفِحِيۡنَ وَلَا مُتَّخِذِىۡۤ اَخۡدَانٍ‌ؕ وَمَنۡ يَّكۡفُرۡ
بِالۡاِيۡمَانِ فَقَدۡ حَبِطَ عَمَلُهٗ‌ؗ وَهُوَ فِى الۡاٰخِرَةِ مِنَ
الۡخٰسِرِيۡنَ (5) ع 1/5/5

(5) ఈనాడు మీ కొరకు పరిశుభ్రమైన వస్తువులన్నీ హలాల్ చెయ్యబడ్డాయి. గ్రంథ ప్రజల భోజనం మీకు, మీ భోజనం వారికి ధర్మసమ్మతం చేయబడ్డాయి. మంచి నడవడి గల స్త్రీలు కూడా మీకు హలాల్, వారు విశ్వాసుల వర్గానికి చెందినవారైనా లేక మీకు పూర్వం గ్రంథం పొందిన జాతులకు చెందినవారైనా సరే. కాని మీరు వారి మహరును చెల్లించి వివాహం చేసుకొని వారికి రక్షకులు కావాలి. అంతేగాని వారితో కామక్రీడలకు పాల్పడటం గాని, దొంగచాటు సంబంధాలను పెంచుకోవటం గాని చెయ్యరాదు. విశ్వాస వైఖరిని అవలంబించటానికి తిరస్కరించేవాడు తన జీవితంలో సాధించినదంతా వ్యర్థం అవుతుంది. ఇంకా అతను పరలోకంలో దివాలా తీస్తాడు.

يٰۤاَيُّهَا الَّذِيۡنَ اٰمَنُوۡۤا اِذَا قُمۡتُمۡ اِلَى الصَّلٰوةِ
فَاغۡسِلُوۡا وُجُوۡهَكُمۡ وَاَيۡدِيَكُمۡ اِلَى الۡمَرَافِقِ
وَامۡسَحُوۡا بِرُءُوۡسِكُمۡ وَاَرۡجُلَكُمۡ اِلَى
الۡـكَعۡبَيۡنِ‌ؕ وَاِنۡ كُنۡتُمۡ جُنُبًا فَاطَّهَّرُوۡا‌ؕ وَاِنۡ
كُنۡتُمۡ مَّرۡضٰۤى اَوۡ عَلٰى سَفَرٍ اَوۡ جَآءَ اَحَدٌ مِّنۡكُمۡ
مِّنَ الۡغَآئِطِ اَوۡ لٰمَسۡتُمُ النِّسَآءَ فَلَمۡ تَجِدُوۡا مَآءً
فَتَيَمَّمُوۡا صَعِيۡدًا طَيِّبًا فَامۡسَحُوۡا بِوُجُوۡهِكُمۡ
وَاَيۡدِيۡكُمۡ مِّنۡهُ‌ؕ مَا يُرِيۡدُ اللّٰهُ لِيَجۡعَلَ عَلَيۡكُمۡ
مِّنۡ حَرَجٍ وَّلٰـكِنۡ يُّرِيۡدُ لِيُطَهِّرَكُمۡ وَلِيُتِمَّ
نِعۡمَتَهٗ عَلَيۡكُمۡ لَعَلَّكُمۡ تَشۡكُرُوۡنَ (6)

(6) ఓ విశ్వాసులారా! మీరు నమాజు కొరకు సిద్ధమైనప్పుడు మీ ముఖాలను, చేతులను, మోచేతుల వరకు ప్రక్షాళనం చేసుకోండి. తలపై చేతులతో తుడుచుకోండి. కాళ్ళను చీలమండల వరకు కడుక్కోండి. మీరు అపరిశుద్ధంగా ఉంటే స్నానం చేసి పరిశుద్ధులవ్వండి. మీరు గనుక అనారోగ్యంగా ఉన్నా లేదా ప్రయాణ స్థితిలో ఉన్నా లేదా మీలో ఎవరైనా కాలకృత్యాలు తీర్చుకొని వస్తే లేదా మీరు స్త్రీలను ముట్టుకుంటే అప్పుడు నీరు లభించని పక్షంలో పరిశుభ్రమైన మట్టితో విధిని నిర్వహించండి. దానిపై చేతులతో కొట్టి మీ ముఖాలపై చేతులపై తుడుచుకోండి. మీకు కష్టం కలిగించటం అల్లాహ్ ఉద్దేశ్యం కాదు. ఆయన మిమ్మల్ని పరిశుద్ధపరచ గోరుతున్నాడు. మీపై తన అనుగ్రహాన్ని పూర్తి చేయగోరుచున్నాడు. మీరు కృతజ్ఞులవుతారని.

وَاذْكُرُوْا نِعْمَةَ اللّٰهِ عَلَيْكُمْ وَمِيْثَاقَهُ الَّذِيْ
وَاثَقَكُمْ بِهٖٓ ۙ اِذْ قُلْتُمْ سَمِعْنَا
وَاَطَعْنَا ۫ وَاتَّقُوا اللّٰهَ ؕ اِنَّ اللّٰهَ عَلِيْمٌۢ بِذَاتِ
الصُّدُوْرِ ﴿7﴾
يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا كُوْنُوْا قَوّٰمِيْنَ لِلّٰهِ شُهَدَآءَ
بِالْقِسْطِ ۫ وَلَا يَجْرِمَنَّكُمْ شَنَاٰنُ قَوْمٍ عَلٰٓى اَلَّا
تَعْدِلُوْا ؕ اِعْدِلُوْا ۟ هُوَ اَقْرَبُ لِلتَّقْوٰى ۫ وَاتَّقُوا
اللّٰهَ ؕ اِنَّ اللّٰهَ خَبِيْرٌۢ بِمَا تَعْمَلُوْنَ ﴿8﴾
وَعَدَ اللّٰهُ الَّذِيْنَ اٰمَنُوْا وَعَمِلُوا الصّٰلِحٰتِ ۙ
لَهُمْ مَّغْفِرَةٌ وَّاَجْرٌ عَظِيْمٌ ﴿9﴾
وَالَّذِيْنَ كَفَرُوْا وَكَذَّبُوْا بِاٰيٰتِنَآ اُولٰٓئِكَ اَصْحٰبُ
الْجَحِيْمِ ﴿10﴾

(7) అల్లాహ్ మీకు అనుగ్రహించిన వరాన్ని గుర్తుచేసుకోండి. ఆయన మీ నుండి తీసుకున్న దృఢమైన ప్రమాణాలన్నీ మరువకండి. అప్పుడు మీరు ఇలా అన్నారు : ''వేము విన్నాము, విధేయులమయ్యాము.'' అల్లాహ్‌కు భయపడండి. అల్లాహ్ హృదయాలలో ఉన్న మర్మాలు కూడా తెలిసినవాడు. (8) ఓ విశ్వాసులారా! అల్లాహ్ కొరకు సత్యంపై స్థిరంగా ఉండండి. న్యాయానికి సాక్షులుగా ఉండండి. పరవర్గంతో ఉన్న వైరం కారణంగా మీరు ఆవేశానికి లోనయి న్యాయాన్ని త్యజించకండి. న్యాయం చెయ్యండి. ఇది దైవభక్తికి చేరువైనది. అల్లాహ్‌కు భయపడండి. మీరు చేసేదంతా అల్లాహ్‌కు బాగా తెలుసు. (9) విశ్వసించి సత్కార్యాలు చేసేవారికి, వారి పాపాలకు క్షమాభిక్ష మరియు గొప్ప బహుమానం లభిస్తాయని అల్లాహ్ వాగ్దానం చేసాడు. (10) కాని అవిశ్వాసానికి పాల్పడేవారు, అల్లాహ్ ఆయత్‌లను నిరాకరించేవారు నరకానికి పోతారు.

– మరొక వ్యక్తికి మధ్య గల ఒప్పందం. ఇందులో అన్ని రకాల ఒప్పందాలు వస్తాయి. ఇద్దరు వ్యక్తుల లేదా ఇరు వర్గాల లేదా ఇరు దేశాల మధ్య ఉండే సంబంధాలు.

వివరణ 1 – 10 ఆయత్‌లు : 1. అల్లాహ్ తఆలా ఈ ఆయత్‌లో ముస్లిములనుద్దేశించి అయిదు విధులను గురించి వివరించాడు. 1. ఒప్పందాలు, కట్టుబాట్లను దృష్టిలో ఉంచుకోవాలి. 2. పశువుల మాంసం ధర్మసమ్మతం చేయబడింది. 3. కొన్ని పశువుల మాంసం ధర్మసమ్మతం కాదు (అవి ముందు వస్తాయి.) 4. ఇహ్రామ్ దీక్ష బూనినవారికి కాబా సరిహద్దుల్లో వేట నిషేధం 5. ముహ్‌రిమ్ కాని వారు : వారి కొరకు హద్దుల వెలుపల వేటాడటం, 'ఉఖుద్' అనే ఈ పదం సామాన్యమైనది. అంటే మానవులపై విధించిన సమస్త ఆజ్ఞలు, మరియు సమాజంలో మానవుల కొరకు నియమించబడిన వ్యవహారాల ఆదేశాలు. బహీమ అనేది మేసే ప్రతి చతుష్పాదానికి వర్తిస్తుంది. అంటే ఇది ఒంటె, ఆవు, గొఱ్ఱె, మేకలకు వర్తిస్తుంది. ఇబ్నె అబ్బాస్ మరియు హసన్ బస్రీ దీన్నే సమర్థిస్తున్నారు. అంటే మీ కొరకు, ఈ జంతువులు హలాల్. సింహం, పులి లాంటి గోర్లు ఉన్న జంతువులకు ఇది వర్తించదు. ఖుర్‌ఆన్ హదీసులు ప్రస్తావించిన వాటిని తినటం ధర్మసమ్మతం అవుతుంది. ఉదా : జింక, అడవి గాడిద మొదలైనవి. ఇలా ఆదేశించబడింది :

"ఓ ప్రవక్తా! ఇలా పలకండి : వహీ ద్వారా నాకు ఇవ్వబడిన ఆజ్ఞలలో ఇందులో ఏదీ నిషిద్ధం కాదు. ఒక్క చనిపోయిన జంతువు తప్ప." (అల్ అన్ ఆమ్ : 145)

ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు :

"కోరలు ఉన్న ప్రతి క్రూర జంతువు మరియు అడవి పక్షులు నిషేధించబడ్డాయి." (సహీహ్ ముస్లిం - హ.నెం.3574) దీనివల్ల తెలిసిందేమిటంటే, ఇది తప్ప మిగతావి అన్నీ ధర్మసమ్మతం అని అర్థం. కొంతమంది సహాబీలు ఈ ఆయత్ ద్వారా జిబహ్ చేయబడిన జంతువు గర్భంలో ఉన్న పిల్లను కూడ ధర్మసమ్మతంగా భావించారు. అంటే ఏ జంతువుల గురించి ఖుర్ఆన్ మరియు సున్నత్‌లో నిషేధం వివరించబడిందో అవి ఇందులోకి రావు. సూరె మాయిదా వాక్యం : "మీకు ఇవి నిషేధించబడ్డాయి. మృతపశువు, రక్తము, పందిమాంసము, అల్లాహ్ పేరుతో కాక మరెవరి పేరుతోనైనా "జబహ్" చెయ్యబడిన పశువు. ఊపిరాడక లేక గాయపడి, పైనుండి పడి లేదా దేన్నయినా ఢీకొని లేదా క్రూరమృగం చీల్చగా మరణించిన జంతువు. సజీవంగా ఉండి మీరు జిబహ్ చేసినది తప్ప బలిపీఠంపై వధించబడినది." (మాయిదా : 3)

(3) "హుర్రిమత్ అలైకుముల్ మైతత" - ప్రవక్త (స) యొక్క ప్రతీ ఆజ్ఞ దైవగ్రంథం పరిధిలోనికి వస్తుంది. ఎందుకంటే ప్రవక్త (స) నిషేధించిన జంతువులు పక్షులు, ఏకగ్రీవంగా పండితులందరూ ఏకీభవిస్తున్నారు. ఒక హదీసులో ఒక వ్యక్తి వచ్చి, ప్రవక్త (స)తో ఇలా అన్నాడు : "ఓ ప్రవక్తా! నా కొడుకు ఫలానా ఇంట్లో పనిచేస్తున్నాడు. అతని భార్యతో వ్యభిచారం చేసాడు. దీన్ని గురించి తీర్పు తెలుపండి."

"మీ మధ్య దైవగ్రంథం ప్రకారం తీర్పు చేస్తాను. అయితే దీన్ని గురించి ఖుర్ఆన్‌లో ఎలాంటి ఆధారాలు లేవు," అల్లాహ్ ఇలా ఆదేశిస్తున్నాడు : "ఇహ్రామ్ స్థితిలో వేట నిషేధించబడినది." ఆ తరువాత ఇలా అన్నారు, అల్లాహ్ తాను కోరినది ఆజ్ఞాపిస్తాడు. ఎందుకంటే ఆయన సర్వాధికారి. అందువల్లనే అల్లాహ్ అజ్ఞానకాలపు ఆచారాలకు వ్యతిరేకంగా ఆజ్ఞాపించాడు. (తైసిరుర్రహ్మాన్)

రెండవ వాక్యం : రెండవ ఆయత్‌లో అల్లాహ్ చిహ్నాలను గౌరవించండని విశ్వాసులకు తాకీదు చేయబడింది. చిహ్నాల గురించి మౌలానా సయ్యిద్ అబుల్ ఆలా మౌదూదీ గారు ఇలా వ్రాస్తున్నారు : ఒక విధానానికి లేక ఒక విశ్వాసానికి లేక ఒక ఆలోచన ఆచరణల పంథాకు ప్రాతినిధ్యం వహించే ప్రతి వస్తువు దాని యొక్క చిహ్నం "షిఆర్" అనబడుతుంది. ప్రభుత్వం పతకాలు, సైన్యం, పోలీసులు, మొదలైన వారి యూనిఫాం, నాణేలు, కరెన్సీ నోట్లు, స్టాంపులు ప్రభుత్వాల చిహ్నాలు చర్చి, బలిపీఠం, శిలువ క్రైస్తవ మతానికి చిహ్నాలు. పిలకజుట్టు, జంధ్యం, దేవాలయం బ్రాహ్మణత్వం చిహ్నాలు. ఒకవేళ ఒక వ్యక్తి ఒక వ్యవస్థ చిహ్నాలలోని దేనినయినా అవమానపరిస్తే అతడు అసలు ఆ వ్యవస్థ పట్ల శత్రుత్వం కలిగి ఉన్నాడని సూచిస్తుంది. ఒకవేళ ఆ చిహ్నాలను కించపరిచే వ్యక్తి స్వయంగా ఆ వ్యవస్థకు చెందిన వాడైతే అతని ఈ చేష్ఠ అతని తిరుగుబాటుకు ప్రతీక అవుతుంది. ఈ అన్ని విధానాలు తమ తమ అనుయాయులను తమ చిహ్నాలను గౌరవించండి అని కోర్తాయి. అల్లాహ్ చిహ్నాలు అంటే బహుదైవారాధన అవిశ్వాసం నాస్తికత్వాలకు ప్రతికూలంగా స్పచ్ఛమైన దైవభక్తి ప్రతిబింబాలైన సమస్త సంకేతాల నిదర్శనాలు అని భావం. అవిశ్వాసులు ముస్లిములను కాబాను సందర్శించకుండా నిరోధించారు. ముస్లిములను హజ్‌కు కూడా పోకుండా చేసారు. అందుకని ఇస్లామీయ రాజ్య సరిహద్దులకు దగ్గరగా ఉన్న అవిశ్వాస జాతుల మార్గాలను మనం కూడా మూసివెయ్యాలి. హజ్ కాలంలో వారి యాత్రికుల బృందాలపై మెరుపు దాడులు చెయ్యడం ప్రారంభించాలి అన్న అభిప్రాయం ముస్లింలకు కలిగింది కాని, అల్లాహ్ ఈ ఆయత్‌లు అవతరింపజేసి వారిని ఆ అభిప్రాయాన్ని వెనక్కి తీసుకునేలా చేసాడు.

3వ ఆయత్ : ధర్మ విరుద్ధంగా పదునులేని వస్తువుల ద్వారా కత్తితో మరియు ఇతర పద్ధతుల ద్వారా జిబహ్ చేయుట నిషేధించబడింది. అజ్ఞాన కాలంలో జంతువు చనిపోయే వరకు కర్రతో కొట్టేవారు. ఆ తరువాత దాన్ని తినేవారు. దాన్ని ఖుర్ఆన్ "మౌఖూజ" అని పేర్కొంటూ నిషేధించింది. (ఇబ్నె కసీర్).

https://teluguislam.net/quran/

ఏ జంతువైనా ఇతర పద్ధతులకు గురిఅయి ఇంకా ప్రాణంతో ఉంటే దాన్ని ధర్మసమ్మతంగా జిబహ్ చేయండి. ఇది నిషిద్ధం కాదు. (ఖుర్‌తుబీ)

ధర్మసమ్మతం అంటే "బిస్మిల్లాహ్ అల్లాహు అక్బర్" అని పలికి పదునైన దానితో మెడ క్రింది భాగం నుండి జిబహ్ చేసి రక్తాన్ని ప్రవహింపజేయాలి. హదీసులో ఉంది – జిబహ్ అంటే మెడ క్రింది భాగంలో మరియు ఆ తరువాత ఇతర ఏ భాగం నుండయినా రక్తాన్ని ప్రవహింపజేస్తే అది ధర్మసమ్మతం అవుతుంది. (ఖుర్‌తుబీ)

"నుసుబ్" అంటే దైవేతరులకు మొక్కుబడిని సమర్పించుకోవడానికి ప్రజలు ప్రత్యేకించుకున్న స్థలాలు అని భావం. అక్కడ రాతి విగ్రహం లేదా కొయ్య విగ్రహం కాని ఉన్నాసరే లేకపోయినా సరే. ఒక మహనీయునికి లేదా ఒక దేవతకి సమర్పించటానికి ప్రత్యేక విశ్వాస సంబంధం ఉంటుంది. ఇటువంటి స్థలాల్లో జిబహ్ చేయబడిన లేక బలి చెయ్యబడిన జంతువు కూడా నిషిద్ధం. (కబీర్ ఖుర్తుబీ)

కొందరు వ్యాఖ్యాతల ప్రకారం అల్ అజ్‌లామ్ అంటే అదృష్టాన్ని పరీక్షించే (బాణాలు) అమ్ములు, అజ్ఞానకాలంలో ఏ పని చేయాలన్నా ముందు ఆ బాణాల ద్వారా ఎంచుకొని చేసేవారు. దీన్నే ఈనాడు లాటరీ అంటారు. ప్రతి వ్యవహారంలో వాళ్ళు బాణాలు ఉపయోగించేవారు. ఇదేవిధంగా చదరంగం, జ్యోతిషం కూడా నిషేధించబడ్డాయి.

అంటే ఇప్పుడు మీ పరిస్థితి బాగుంది. మీ శత్రువులు బలహీనులయ్యారు. వారు దీన్నుండి నిరాశచెందారు. వారు అల్లాహ్ ధర్మానికి ఏమాత్రం హాని కలిగించలేరని తెలిసిపోయింది. ఈనాడు అంటే హజ్జతుల్ విదా (హి.10) అరఫా రోజు ఈ రోజే ఈ వాక్యం అవతరించింది. (ఖుర్‌తుబీ)

ధర్మాన్ని సంపూర్ణం గావించడమంటే దాని ఆదేశాలు, నియమాలు, విధులు పూర్తిగా వివరించడం. తిరస్కారాన్ని విగ్రహారాధనను రూపుమాపి ధర్మాన్ని పూర్తి చేయడం అని అర్థం. (ఇబ్నె కసీర్)

ప్రవక్త (స) ఈ వాక్యం అవతరించిన పిదప 81 దినములు సజీవంగా ఉన్నారు. తరువాత మరణించారు. ఈ వాక్యం తరువాత వడ్డీ గురించి, కలాలా గురించి ఆయత్‌లు అవతరించబడ్డాయి అని కొందరు ఖుర్‌ఆన్ వ్యాఖ్యాతలు అభిప్రాయపడుతున్నారు. ఈ విధంగా ధర్మంలో అధిక భాగాన్ని వివరించడం జరిగింది. (ఇబ్నె కసీర్)

4వ వాక్యం : ప్రజలు మూఢాచారాలకు, వ్యవహార పద్ధతులకు అలవాటు పడి ఉండేవారు. అందువల్లనే మాటి మాటికీ ప్రశ్నించేవారు. మా కొరకు ఏ ఏ వస్తువులు ధర్మ సమ్మతం చేయబడ్డాయి అని అడిగేవారు. ఈ ఆయత్‌లో "మీ కొరకు పరిశుద్ధ వస్తువులన్నీ ధర్మసమ్మతం చేయబడ్డాయి. అపరిశుద్ధ పదార్థాలు నిషేధించబడ్డాయి. వేట జంతువును వేట కొరకు విడిచేటప్పుడు అల్లాహ్ పేరు స్మరించండి. ఒకవేళ వేట సజీవంగా దొరికితే దాన్ని జిబహ్ చేసి తినవచ్చును. అయితే చనిపోయినా తినవచ్చును" అని చెప్పబడింది.

5వ వాక్యం : గ్రంథ ప్రజల భోజనంలో వారు జిబహ్ చేసినది మీకు ధర్మసమ్మతం. మీ భోజనం వారికి, వారి భోజనం మీ కొరకు ధర్మసమ్మతం చేయబడ్డాయి. ఇంకా వారి స్త్రీలను మాత్రమే వివాహం చేసుకునే అనుమతి ఇవ్వబడింది.

6వ వాక్యం : సయీద్ బిన్ జైద్ (రజి) ఇలా ఉల్లేఖిస్తున్నారు : "ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు : 'ఎవరు వుజూకి ముందు బిస్మిల్లాహ్ పఠించరో వారి వుజూ అవదు' (సహీహ్ తిర్మిజీ – హ.నెం. 25) ముఖం కడుక్కోవడంలో పుక్కిలించటం, ముక్కును పరిశుభ్రం చెయ్యటం కూడా చేరి ఉన్నాయి. దీనికి హదీసుల ద్వారా సాక్ష్యాలు ఉన్నాయి. ఇదేవిధంగా గడ్డం ఖిలాల్ కూడా చేయాలి. మెడ మసహ్ చేయటానికి సున్నత్ ద్వారా ఎటువంటి ఆధారాలు లేవు. చెవుల మసహ్ చేయాలి. ఒకవేళ తలపై ఏదైనా (టోపీ, పగిడి) ఉంటే వాటిపై నుండే మసహ్ చేయాలి. హజ్రత్ అలీ (రజి) ఇలా ఉల్లేఖిస్తున్నారు : "ప్రవక్త (స) ప్రయాణీకులకు మూడు రేయింబవళ్ళు, స్థానికులకు ఒక రేయి, ఒక

పగలు మేజోళ్ళపై మసహ్ చేసుకోవచ్చని చెప్పారు.” (సహీహ్ ముస్లిం – హ.నెం.414) కాళ్ళు చీలమండల వరకు కడుక్కోవాలి. ఇంకా ఉజూలో ఏ భాగాన్ని కూడా మూడుసార్లు కంటే ఎక్కువగా శుభ్రపరచరాదు. పండితులు అపరిశుభ్రతను రెండు విధాలుగా విభజించారు. హదసె అస్గర్ అంటే అపాన వాయువు వెడలినా, మలమూత్ర విసర్జన చేసినా వుజూ తప్పనిసరి అవుతుంది. వుజూ ద్వారా పరిశుభ్రత లభిస్తుంది.

“హదసె అక్బర్” : దీన్ని సంభోగస్థితి అని కూడా అంటారు. స్కలనం, భార్యతో సంభోగం, బహిష్టు, ప్రసవం తరువాత స్థితి. స్నానం ద్వారా పరిశుభ్రత పొందాలి.

ఉమర్ (రజి) ఉల్లేఖిస్తున్నారు, “ఒక వ్యక్తి ఉజూ చేసాడు. అతని కాళ్ళపై గోరంత స్థలం కడక్కుండా వదలివేసాడు. ప్రవక్త (స) చూసారు. అతనితో ఇలా అన్నారు, “వెళ్ళు సరిగ్గా వుజూ చేసి రా,” అతను వెళ్ళి సరిగ్గా వుజూ చేసి నమాజ్ చదివాడు. (సహీహ్ ముస్లిమ్ – హ.నెం.359). అయ్యూబ్ అన్సారీ (రజి) ఇలా ఉల్లేఖిస్తున్నారు : “ప్రవక్త (స) ఇలా అన్నారు, “మీలో ఎవరూ కాలకృత్యాల సమయంలో ఖిబ్లా వైపు తిరిగి కూర్చోకండి, అంటే ఉత్తరం లేదా దక్షిణం దిశల వైపు తిరిగి కూర్చోండి.” (సహీహ్ బుఖారీ – హ.నెం.141) అనారోగ్యంగా ఉన్నా లేదా నీళ్ళు దొరక్కపోయినా తయమ్ముమ్ చేసుకోండి. దీని పద్ధతి హదీసులో వివరంగా ఉంది. అమ్మార్ ఇలా ఉల్లేఖిస్తున్నారు : ప్రవక్త (స) తన చేతులను నేలపై ఒకసారి కొట్టారు. వాటిపై ఊది కుడిచేతిని ఎడమ చేత్తో, ఎడమ చేతిని కుడిచేత్తో తుడుచుకున్నారు. ఇంకా చేతులతో ముఖాన్నీ తుడుచుకున్నారు. (బుఖారీ) ఇది ఇస్లాం అనుగ్రహం. ఇస్లాం మనకు జీవించే పద్ధతిని నేర్పింది. శత్రువులను మిత్రులుగా మార్చివేసింది. (తైసిరుల్ ఖుర్ఆన్ మాయిదహ్ : 6)

7వ వాక్యం : ఇస్లాం, ప్రవక్త (స) ముస్లిముల కొరకు మహా అనుగ్రహాలు : అల్లాహ్ తఆలా తన అనుగ్రహాలను గుర్తుచేస్తూ మీ కొరకు గొప్ప ధర్మాన్ని, మహాప్రవక్త (స)ని ఏర్పాటు చేసి మీ వద్దకు పంపామని వివరిస్తున్నాడు. అదేవిధంగా అల్లాహ్‌కు – మీకు మధ్య ఉన్న ఒప్పందాన్ని కూడా అంటే ప్రవక్త(స)ని అనుసరించుట, అతనికి సహాయం చేయుట అతని ధర్మాన్ని విశ్వసించుట, దాని ప్రకారం చేయటం గుర్తుచేస్తున్నాడు. ఇస్లాం స్వీకరించేటప్పుడు ఒక ముస్లిం “మేము విశ్వసిస్తున్నాము, మీ మాటలు వింటాము మరియు వాటిపై అమలు చేస్తాము” అని వాగ్దానం చేసేవారు. సహాబాలు ప్రవక్త (స) మాటలు విని వాటిపై అమలుచేస్తామని వాగ్దానం చేసేవారు. అవి వారికి అర్థమయినా, కాకపోయినా సరే, ప్రాతినిధ్యం విషయంలో ప్రతినిధితో ఎలాంటి వైరం తలపెట్టేవారు కారు. “మీ ప్రవక్త మీ ప్రభువును విశ్వసించమని సందేశం ఇస్తున్నాడు. మరి మీరెందుకు విశ్వసించుట లేదు, ఒకవేళ మీరు విశ్వసించకపోతే మీరు విశ్వాసులే అయితే మీ నుండి వాగ్దానం కూడా తీసుకోబడింది” (అల్ హదీద్ – 8). యూదుల నుండి ప్రవక్త (స) ని అనుసరిస్తామని మరియు అతని ధర్మాన్ని పాటిస్తామని వారి నుండి వాగ్దానం తీసుకోబడింది. గుర్తు చేయడం జరిగింది. మరెందుకు అతన్ని విశ్వసించటం లేదు. ఎల్లప్పుడు అల్లాహ్‌కు భయపడుతూ ఉండాలని ఇంకా మనసులో మెదిలే ఆలోచనలు కూడా అల్లాహ్‌కు తెలుస్తాయని మీ ఎలాంటి రహస్యాలయినా అతనికి తెలియకుండా ఉండవని హెచ్చరించబడింది.

8వ వాక్యం : న్యాయంగా సాక్ష్యం ఇవ్వాలి : ఓ విశ్వాసులారా! ప్రజల సంతుష్టి కొరకు లేక పేరు ప్రఖ్యాతుల కోసం కాక అల్లాహ్ ప్రీతి కొరకు సత్యంపై స్థిరంగా ఉండండి. అధర్మంగా కాకుండా న్యాయంగా సాక్ష్యం ఇవ్వండి, నోమాన్ బిన్ బషీర్ (రజి) ఇలా ఉల్లేఖిస్తున్నారు : “మా తండ్రి గారు నాకు ఒక బహుమానాన్ని ఇచ్చారు. దీనికి మా తల్లిగారైన ఉమ్రహ్ బిన్తె రవాహ ఇష్టపడలేదు. మా వ్యవహారం ప్రవక్త (స) వద్దకు వెళ్ళింది. ఆయన (స) మా నాన్నగారితో “నీవు పిల్లలందరికీ ఇలాంటి కానుక ఇచ్చేవా అని అడిగారు. అతను ‘లేదు’ అని సమాధానమిచ్చాడు. అప్పుడు రసూలుల్లాహ్ “అల్లాహ్‌కు భయపడు, సంతానంతో న్యాయంగా వ్యవహరించు, నేను అధర్మ విషయానికి సాక్షిగా ఉండను” అని అన్నారు. చివరికి మా నాన్నగారు నాకిచ్చిన బహుమానాన్ని తిరిగి తీసుకున్నారు.” (సహీహ్ బుఖారీ – హ.నెం.2456)

يٰۤاَيُّهَا الَّذِيۡنَ اٰمَنُوا اذۡكُرُوۡا نِعۡمَتَ اللّٰهِ عَلَيۡكُمۡ
اِذۡ هَمَّ قَوۡمٌ اَنۡ يَّبۡسُطُوۡۤا اِلَيۡكُمۡ اَيۡدِيَهُمۡ
فَكَفَّ اَيۡدِيَهُمۡ عَنۡكُمۡۚ وَاتَّقُوا اللّٰهَؕ وَعَلَى اللّٰهِ
فَلۡيَتَوَكَّلِ الۡمُؤۡمِنُوۡنَ ﴿11﴾ ع 2 6 6
وَلَقَدۡ اَخَذَ اللّٰهُ مِيۡثَاقَ بَنِىۡۤ اِسۡرَآءِيۡلَۚ وَبَعَثۡنَا
مِنۡهُمُ اثۡنَىۡ عَشَرَ نَقِيۡبًاؕ وَقَالَ اللّٰهُ اِنِّىۡ
مَعَكُمۡؕ لَـئِنۡ اَقَمۡتُمُ الصَّلٰوةَ وَاٰتَيۡتُمُ الزَّكٰوةَ
وَاٰمَنۡتُمۡ بِرُسُلِىۡ وَعَزَّرۡتُمُوۡهُمۡ وَاَقۡرَضۡتُمُ اللّٰهَ
قَرۡضًا حَسَنًا لَّاُكَفِّرَنَّ عَنۡكُمۡ سَيِّاٰتِكُمۡ
وَلَاُدۡخِلَـنَّكُمۡ جَنّٰتٍ تَجۡرِىۡ مِنۡ تَحۡتِهَا الۡاَنۡهٰرُۚ
فَمَنۡ كَفَرَ بَعۡدَ ذٰ لِكَ مِنۡكُمۡ فَقَدۡ ضَلَّ سَوَآءَ
السَّبِيۡلِ ﴿12﴾
فَبِمَا نَقۡضِهِمۡ مِّيۡثَاقَهُمۡ لَعَنّٰهُمۡ وَجَعَلۡنَا
قُلُوۡبَهُمۡ قٰسِيَةً ۚ يُحَرِّفُوۡنَ الۡـكَلِمَ عَنۡ
مَّوَاضِعِهٖۙ وَنَسُوۡا حَظًّا مِّمَّا ذُكِّرُوۡا بِهٖۚ وَلَا
تَزَالُ تَطَّلِعُ عَلٰى خَآئِنَةٍ مِّنۡهُمۡ اِلَّا قَلِيۡلًا مِّنۡهُمۡ
فَاعۡفُ عَنۡهُمۡ وَاصۡفَحۡؕ اِنَّ اللّٰهَ يُحِبُّ
الۡمُحۡسِنِيۡنَ ﴿13﴾

(11) ఓ విశ్వాసులారా! అల్లాహ్ మీకు చేసిన మహోపకారాన్ని గుర్తుకు తెచ్చుకోండి. ఒక వర్గం వారు మీపై చేయి చేసుకోవాలని సంకల్పించారు. కాని అల్లాహ్ వారి చేతులను మీపై లేవకుండా ఆపాడు. అల్లాహ్‌కు భయపడుతూ ఉండండి. విశ్వాసులు అల్లాహ్‌నే నమ్ముకోవాలి. (12) అల్లాహ్ ఇస్రాయీల్ సంతతి నుండి దృఢమైన ప్రమాణాన్ని తీసుకున్నాడు. వారిలో పన్నెండు మందిని నాయకులుగా నియమించాడు. ఇంకా వారితో ఇలా అన్నాడు : నేను మీతో ఉన్నాను. మీరు గనక నమాజు స్థాపిస్తే, జకాత్ చెల్లిస్తే, నా ప్రవక్తలను విశ్వసించి వారికి సహకరిస్తే, అల్లాహ్‌కు మంచి రుణాన్ని ఇస్తూ ఉంటే నేను మీలోని చెడుగులను మీ నుండి దూరం చేసివేస్తాను. ఇంకా మిమ్మల్ని క్రింద కాలువలు ప్రవహించే ఉద్యానవనాల్లోకి ప్రవేశింపజేస్తాను. దీని తరువాత మీలో తిరస్కార వైఖరిని అవలంబించేవాడు, వాస్తవానికి రుజుమార్గం తప్పినవాడౌతాడు.

(13) వారు తమ వాగ్దానాన్ని భంగపరిచిన కారణంగా మేము వారిని మా కారుణ్యానికి దూరంగా విసరివేశాము. వారి హృదయాలను కఠినంగా చేసివేసాము. ఇప్పుడు వారి స్థితి ఎలా ఉందంటే వారు పదాలను తారుమారు చేసి వాటి అర్థాన్ని సందర్భాన్నీ పూర్తిగా మార్చివేస్తారు. వారికి ఇవ్వబడిన బోధనలలో ఎక్కువ భాగాన్ని వారు మరచిపోయారు. ప్రతిదినం వారు చేసే ఏదో ఒక ద్రోహాన్ని గురించి నీకు తెలుస్తూనే ఉంటుంది. వారిలో ఈ లోపం లేకుండా ఉన్నవారు బహు తక్కువ. కనుక వారిని క్షమించండి. వారి చేష్టలను ఉపేక్షించండి. ఉదార స్వభావులను అల్లాహ్ ప్రేమించును.

ఒక వర్గంతో ఉన్న వైరం కారణంగా మీరు ఆవేశానికి లోనయి న్యాయాన్ని త్యజించకండి. న్యాయాన్ని దృష్టిలో ఉంచుకోండి. స్నేహితులైనా శత్రువులైనా, తమ వారైనా పరాయి వారైనా, చిన్నవారైనా, పెద్దవారైనా, పేదవారైనా,

وَمِنَ الَّذِيْنَ قَالُوْٓا اِنَّا نَصٰرٰٓى اَخَذْنَا مِيْثَاقَهُمْ فَنَسُوْا حَظًّا مِّمَّا ذُكِّرُوْا بِهٖ ۪ فَاَغْرَيْنَا بَيْنَهُمُ الْعَدَاوَةَ وَالْبَغْضَآءَ اِلٰى يَوْمِ الْقِيٰمَةِ ؕ وَسَوْفَ يُنَبِّئُهُمُ اللّٰهُ بِمَا كَانُوْا يَصْنَعُوْنَ ﴿14﴾

(14) ఇదేవిధంగా మేము క్రైస్తవులం అని చెప్పుకున్న వారి నుండి కూడా మేము దృఢమైన ప్రమాణం తీసుకున్నాము. కాని వారు తమకు బోధించబడిన విషయంలో ఒక పెద్ద భాగాన్ని విస్మరించారు. ఈ కారణంగా మేము వారి మధ్య పరస్పర విరోధ, విద్వేష బీజాలను ప్రళయం వరకు ఉండేవిధంగా నాటాము. వారు ప్రపంచంలో ఏమేమి చేస్తూ ఉండేవారో దానిని అల్లాహ్ వారికి చూపే ఒక సమయం అవశ్యం అవుతుంది.

يٰٓاَهْلَ الْكِتٰبِ قَدْ جَآءَكُمْ رَسُوْلُنَا يُبَيِّنُ لَكُمْ كَثِيْرًا مِّمَّا كُنْتُمْ تُخْفُوْنَ مِنَ الْكِتٰبِ وَيَعْفُوْا عَنْ كَثِيْرٍ ؕ قَدْ جَآءَكُمْ مِّنَ اللّٰهِ نُوْرٌ وَّكِتٰبٌ مُّبِيْنٌ ۙ﴿15﴾

(15) గ్రంథ జనులారా! మా ప్రవక్త మీ వద్దకు విచ్చేసాడు. మీరు కప్పిపుచ్చిన గ్రంథంలోని విషయాలు బహిర్గతం చేస్తున్నాడు. ఎన్నో విషయాలను వదలి వేస్తున్నాడు. మీ వద్దకు అల్లాహ్ తరఫు నుండి కాంతి మరియు సత్యం వైపునకు మార్గం చూపే ఒక గ్రంథం వచ్చేసాయి.

يَّهْدِيْ بِهِ اللّٰهُ مَنِ اتَّبَعَ رِضْوَانَهٗ سُبُلَ السَّلٰمِ وَيُخْرِجُهُمْ مِّنَ الظُّلُمٰتِ اِلَى النُّوْرِ بِاِذْنِهٖ وَيَهْدِيْهِمْ اِلٰى صِرَاطٍ مُّسْتَقِيْمٍ ﴿16﴾

(16) దాని ద్వారా అల్లాహ్ తన సంతోషం పొందగోరేవారికి శాంతి పథాలను చూపుతాడు. తన ఇచ్ఛానుసారం వారిని చీకట్ల నుండి వెలికితీసి వెలుగువైపునకు తీసుకువస్తాడు. ఇంకా వారిని రుజుమార్గం వైపునకు నడుపుతాడు.

ధనవంతులైనా న్యాయం చేయాలి. న్యాయం, ధర్మం దైవభీతికి సన్నిహితమైనవి. అధర్మం దైవభీతి పరిధిలోనికి రాదు. అల్లాహ్ ఇంకా ఇలా ఆదేశించాడు : "అల్లాహ్‌కు భయపడండి, మీ ప్రతి ఒక్క వ్యవహారం అల్లాహ్‌కు తెలుసు అని గుర్తుంచుకోండి. అల్లాహ్ మీకు ప్రతిఫలం లేదా శిక్షకు గురిచేస్తాడు."

9వ వాక్యం : స్వర్గం శుభవార్త : అల్లాహ్‌ను విశ్వసించి సత్కార్యాలు చేసేవారికి వారి పాపాలకు క్షమాభిక్ష, వారికి గొప్ప బహుమానం లభిస్తాయని అల్లాహ్ వాగ్దానం చేసాడు. స్వర్గం అనేది కేవలం సత్కార్యాల వల్ల లభించదు, అది అల్లాహ్ దయవల్ల లభిస్తుంది. ఆ మాటకొస్తే సత్కార్యాలైనా, స్వర్గమయినా అన్నీ అతని వైపు నుండే.

10వ వాక్యం : అవిశ్వాసులకు నరక శిక్ష : అవిశ్వాసానికి పాల్పడేవారు, అల్లాహ్ ఆయత్‌లను నిరాకరించేవారు నరకానికి పోతారు. ఇదే అల్లాహ్ న్యాయం, ధర్మం, వివేకం. ఇందులో ఎలాంటి అత్యాచారం లేదు. ఆజ్ఞాపించేవాడు ఆయనే, తీర్పు చేసేవాడు ఆయనే. అతను వివేకవంతుడు మరియు శక్తి గలవాడు. (ఇబ్నె కసీర్)

لَقَدْ كَفَرَ الَّذِيْنَ قَالُوْٓا اِنَّ اللّٰهَ هُوَ الْمَسِيْحُ ابْنُ
مَرْيَمَ ؕ قُلْ فَمَنْ يَّمْلِكُ مِنَ اللّٰهِ شَيْـًٔا اِنْ اَرَادَ
اَنْ يُّهْلِكَ الْمَسِيْحَ ابْنَ مَرْيَمَ وَاُمَّهٗ وَمَنْ فِى
الْاَرْضِ جَمِيْعًا ؕ وَلِلّٰهِ مُلْكُ السَّمٰوٰتِ
وَالْاَرْضِ وَمَا بَيْنَهُمَا ؕ يَخْلُقُ مَا يَشَآءُ ؕ وَاللّٰهُ
عَلٰى كُلِّ شَىْءٍ قَدِيْرٌ ﴿17﴾
وَقَالَتِ الْيَهُوْدُ وَالنَّصٰرٰى نَحْنُ اَبْنٰٓؤُا اللّٰهِ
وَاَحِبَّآؤُهٗ ؕ قُلْ فَلِمَ يُعَذِّبُكُمْ بِذُنُوْبِكُمْ ؕ بَلْ
اَنْتُمْ بَشَرٌ مِّمَّنْ خَلَقَ ؕ يَغْفِرُ لِمَنْ يَّشَآءُ
وَيُعَذِّبُ مَنْ يَّشَآءُ ؕ وَلِلّٰهِ مُلْكُ السَّمٰوٰتِ
وَالْاَرْضِ وَمَا بَيْنَهُمَا ۫ وَاِلَيْهِ الْمَصِيْرُ ﴿18﴾
يٰٓاَهْلَ الْكِتٰبِ قَدْ جَآءَكُمْ رَسُوْلُنَا يُبَيِّنُ لَكُمْ
عَلٰى فَتْرَةٍ مِّنَ الرُّسُلِ اَنْ تَقُوْلُوْا مَا جَآءَنَا مِنْۢ
بَشِيْرٍ وَّلَا نَذِيْرٍ ۫ فَقَدْ جَآءَكُمْ بَشِيْرٌ وَّنَذِيْرٌ ؕ
وَاللّٰهُ عَلٰى كُلِّ شَىْءٍ قَدِيْرٌ ﴿19﴾ ع 3 8 7

وَاِذْ قَالَ مُوْسٰى لِقَوْمِهٖ يٰقَوْمِ اذْكُرُوْا نِعْمَةَ اللّٰهِ
عَلَيْكُمْ اِذْ جَعَلَ فِيْكُمْ اَنْۢبِيَآءَ وَجَعَلَكُمْ
مُّلُوْكًا ۖ وَّاٰتٰىكُمْ مَّا لَمْ يُؤْتِ اَحَدًا مِّنَ
الْعٰلَمِيْنَ ﴿20﴾

(17) మర్యమ్ కుమారుడైన మసీహ్‌యే అల్లాహ్ అని అన్నవారు నిశ్చయంగా అవిశ్వాసానికి పాల్పడ్డారు. ఓ ప్రవక్తా! వారితో ఇలా అను : "అల్లాహ్ గనుక మర్యమ్ కుమారుడైన మసీహ్‌ని, ఆయన తల్లినీ, సమస్త భూలోకవాసులనూ నాశనం చేయగోరితే ఆయన తన ఈ నిర్ణయాన్ని విరమించుకునేలా చేసే శక్తి ఎవరికుంది? అల్లాహ్ భూమికీ ఆకాశాలకూ వాటి మధ్య ఉన్న సమస్తానికీ ప్రభువు. తాను కోరిన దానిని సృష్టిస్తాడు. ఆయన ప్రతిదానిపై అధికారం కలవాడు. (18) యూదులు క్రైస్తవులు ఇలా అంటారు – "మేము అల్లాహ్ కుమారులం, ఆయనకు ప్రీతిపాత్రులం." వారిని ఇలా అడుగు : "మరి ఆయన మీ పాపాలకు మిమ్మల్ని ఎందుకు శిక్షిస్తున్నాడు? వాస్తవానికి మీరు కూడా అల్లాహ్ సృష్టించిన ఇతర మానవుల్లాంటివారే! ఆయన తాను కోరిన వారిని క్షమిస్తాడు. తాను కోరినవారిని శిక్షిస్తాడు. భూమీ, ఆకాశాలు వాటిలో ఉన్న సమస్తము ఆయనవే, ఆయన వైపునకే అందరూ మరలవలసి ఉంది." (19) గ్రంథ ప్రజలారా! ప్రవక్తల పరంపర ఎంతో కాలం ఆగిపోయి ఉన్నప్పుడు మా ఈ ప్రవక్త మీ వద్దకు వచ్చాడు. మీకు స్పష్టమైన ఉపదేశాలను అందజేస్తున్నాడు. మా వద్దకు శుభవార్త తెలిపేవాడు, హెచ్చరికలు చేసేవాడు ఎవరూ రాలేదు అని మీరు అనకుండా ఉండాలని. కనుక చూడండి! ఆ శుభవార్త తెలిపేవాడు హెచ్చరికలు చేసేవాడు ఇప్పుడు విచ్చేసాడు. అల్లాహ్ ప్రతి వస్తువుపై అధికారం కలవాడు. (20) మూసా తన జాతి వారితో ఇలా చెప్పిన విషయాన్ని జ్ఞాపకం తెచ్చుకోండి : "నా జాతి ప్రజలారా! అల్లాహ్ మీకు ప్రసాదించిన ఈ వరాన్ని గురించి ఆలోచించండి. ఆయన మీలో ప్రవక్తలను ఆవిర్భవింపజేసాడు. మిమ్మల్ని పాలకులుగా చేసాడు. ప్రపంచంలో ఇతరులకు ఇవ్వని దానిని మీకు ప్రసాదించాడు.

يٰقَوۡمِ ادۡخُلُوا الۡاَرۡضَ الۡمُقَدَّسَةَ الَّتِىۡ كَتَبَ
اللّٰهُ لَـكُمۡ وَلَا تَرۡتَدُّوۡا عَلٰٓى اَدۡبَارِكُمۡ فَتَـنۡقَلِبُوۡا
خٰسِرِيۡنَ ﴿21﴾
قَالُوۡا يٰمُوۡسٰٓى اِنَّ فِيۡهَا قَوۡمًا جَبَّارِيۡنَ ۖ وَاِنَّا لَنۡ
نَّدۡخُلَهَا حَتّٰى يَخۡرُجُوۡا مِنۡهَا ۚ فَاِنۡ يَّخۡرُجُوۡا مِنۡهَا
فَاِنَّا دٰخِلُوۡنَ ﴿22﴾
قَالَ رَجُلٰنِ مِنَ الَّذِيۡنَ يَخَافُوۡنَ اَنۡعَمَ اللّٰهُ
عَلَيۡهِمَا ادۡخُلُوۡا عَلَيۡهِمُ الۡبَابَ ۚ فَاِذَا
دَخَلۡتُمُوۡهُ فَاِنَّكُمۡ غٰلِبُوۡنَ ۚ وَعَلَى اللّٰهِ فَتَوَكَّلُوۡۤا
اِنۡ كُنۡتُمۡ مُّؤۡمِنِيۡنَ ﴿23﴾
قَالُوۡا يٰمُوۡسٰٓى اِنَّا لَنۡ نَّدۡخُلَهَاۤ اَبَدًا مَّا دَامُوۡا فِيۡهَا
فَاذۡهَبۡ اَنۡتَ وَرَبُّكَ فَقَاتِلَاۤ اِنَّا هٰهُنَا
قٰعِدُوۡنَ ﴿24﴾
قَالَ رَبِّ اِنِّىۡ لَاۤ اَمۡلِكُ اِلَّا نَفۡسِىۡ وَاَخِىۡ فَافۡرُقۡ
بَيۡنَنَا وَبَيۡنَ الۡقَوۡمِ الۡفٰسِقِيۡنَ ﴿25﴾
قَالَ فَاِنَّهَا مُحَرَّمَةٌ عَلَيۡهِمۡ اَرۡبَعِيۡنَ سَنَةً ۚ
يَتِيۡهُوۡنَ فِى الۡاَرۡضِ ؕ فَلَا تَاۡسَ عَلَى الۡقَوۡمِ
الۡفٰسِقِيۡنَ ﴿26﴾ ع 4 7 8

(21) నా జాతి ప్రజలారా! అల్లాహ్ మీ కొరకు వ్రాసి ఉంచిన పవిత్ర భూమిలో ప్రవేశించండి. వెన్ను చూపకండి. లేకపోతే ఘోర పరాజయంతో తిరిగి వస్తారు." (22) వారు ఇలా సమాధానమిచ్చారు, "మూసా! అక్కడ మహాబలవంతులైన వారున్నారు. వారు అక్కడి నుండి వెళ్ళిపోనంతవరకు మేము అక్కడకు వెళ్ళము. ఒకవేళ వారు వెళ్ళిపోతే, మేము ప్రవేశించడానికి సిద్ధంగా ఉన్నాము." (23) ఆ భీతి గలవారిలో అల్లాహ్ అనుగ్రహం పొందిన ఇద్దరు వ్యక్తులు కూడా ఉన్నారు. వారు ఇలా అన్నారు, ''ద్వారం గుండా లోపలకు జొరబడి ఆ బలవంతులను ఎదుర్కోండి. ఒకసారి మీరు లోనికి ప్రవేశించారా మీదే పై చెయ్యి అవుతుంది. మీరు నిజంగానే ముస్లింలైతే అల్లాహ్‌పై భారం వెయ్యండి." (24) కాని వారు మళ్ళీ ఇలా అన్నారు, "మూసా! వారు అక్కడ ఉన్నంతవరకూ మేము అక్కడకు ఎన్నటికీ పోము. నీవు నీ ప్రభువూ ఉభయులూ పోయి పోరాడండి. మేము ఇక్కడే కూర్చుని ఉంటాము." దానికి మూసా ఇలా అన్నాడు, (25) ఓ నా ప్రభూ! నా అధీనంలో ఎవ్వరూ లేరు – నేను, నా సోదరుడు తప్ప. కనుక నువ్వు మమ్మల్ని ఈ అవిధేయుల నుండి వేరు చెయ్యి. (26) అల్లాహ్ ఇలా సమాధాన మిచ్చాడు : "సరే వారికి ఆ దేశం నలభై సంవత్సరాల వరకు నిషిద్ధం. వారు ధరణిలో నిలువనీడ లేకుండా సంచరిస్తారు. ఈ అవిధేయుల స్థితిపై ఎంతమాత్రం జాలి పడకండి."

11 – 26 ఆయత్‌ల వివరణ :

ఆయత్‌ల మధ్య సంబంధం : వెనుకటి వాక్యాల్లో అల్లాహ్‌తఆలా తన దయవల్ల ధర్మాధర్మాలకు సంబంధించిన ఆదేశాలు ఇచ్చి వాటిని అనుసరించమని ఆదేశించాడు. ఈ ఆయత్‌లలో యూదులను మరియు క్రైస్తవులను ప్రవక్త (స)ని ఖుర్‌ఆన్‌ని విశ్వసించమని, దానివల్ల ఉభయలోకాల్లో సాఫల్యం సిద్ధిస్తుందని బోధించడం జరిగింది.

11వ వాక్యం : దీని అవతరణ సందర్భం గురించి వ్యాఖ్యానకర్తలు రెండు సంఘటనలు పేర్కొంటున్నారు.

ఒకసారి ప్రవక్త (స) తిరుగు ప్రయాణంలో ఒక చెట్టు క్రింద విశ్రాంతి తీసుకున్నారు. కరవాలం చెట్టుకు వ్రేలాడుతోంది. ఒక పల్లెవాసి ఆ కరవాలాన్ని పట్టుకొని ప్రవక్త (స) వద్దకు వచ్చి ఇలా అన్నాడు : "ఓ ముహమ్మద్! నా నుండి నిన్ను ఎవరు రక్షిస్తారు?" వెంటనే ప్రవక్త (స) ఇలా అన్నారు, "అల్లాహ్". ఇది విన్న వెంటనే అతను కరవాలాన్ని వదలివేసాడు. కరవాలం క్రింద పడింది. మరికొందరు ఇలా అంటున్నారు : కఅబ్ బిన్ అష్‌రఫ్ మరియు అతని అనుచరులు ప్రవక్త (స)కు, ఆయన అనుచరులకు హాని తలపెట్టడానికి కుట్రపన్నారు. దాన్నుండి అల్లాహ్ వారిని రక్షించాడు. మరికొందరు ఇలా అంటున్నారు : "ఒక ముస్లిం ద్వారా ఇద్దరు వ్యక్తులు చంపబడ్డారు. ఈ సమస్యను పరిష్కరించడానికి ప్రవక్త (స) అక్కడి వెళ్ళారు. ఒక గోడ వద్ద కూర్చున్నారు. ప్రవక్త (స) పై బండరాయిని వెయ్యాలని వాళ్ళు కుట్రపన్నారు. ఈ విషయాన్ని దైవవాణి ద్వారా అల్లాహ్ తెలియజేసాడు. ఇందులో ప్రతి సంఘటన తరువాత ఈ వాక్యం అవతరించవచ్చు. ఎందుకంటే ఒకే ఆయత్ అవతరించడానికి ఎన్నో కారణాలు ఉండవచ్చు. (ఇబ్నెకసీర్)

12వ వాక్యం : ఇక్కడ అల్లాహ్‌తఆలా విశ్వాసుల నుండి ధర్మసంస్థాపన, సాక్ష్యం, న్యాయంపై తీసుకున్న గట్టి ప్రమాణాన్ని గురించి మరియు వారిపై అల్లాహ్ చేసిన అనుగ్రహాలను గురించి అన్నిటికంటే గొప్ప అనుగ్రహం సత్యంపై నడిచే భాగ్యం గురించి ప్రస్తావించడం జరిగింది. ఈ సందర్భంగా బనీ ఇస్రాయీల్‌తో తీసుకున్న ప్రయాణాన్ని గుర్తు చేయటం జరిగింది. అందులో వారు విఫలురయ్యారు. ఒకవిధంగా ఇది ముస్లింలకు ఒక హెచ్చరిక, అంటే బనీ ఇస్రాయీల్‌లా ప్రమాణాల్ని భంగం చేయకూడదని గుర్తు చేయబడింది. మూసా (అ) జబాబిరహ్ (అ) తో యుద్ధానికి తలపడ్డారు. అప్పుడు తన జాతిలోని 12 తెగలకు 12 మంది నాయకులను యుద్ధానికి సన్నద్ధం చేయాలని, ఇతర విషయాలలో వారికి సహాయపడాలని నియమించారు. (అహ్‌సనుల్ బయాన్)

13వ వాక్యం : ఈ ఆయత్‌లో కూడా యూదుల దుర్గుణాలను గురించి వివరించడం జరిగింది. మూసా కాలంలో వారి నుండి ప్రమాణం తీసుకోబడింది. వారు తౌరాత్‌పై అమలుచేయాలని కన్‌ఆన్‌లతో యుద్ధం చేసి వారిని బైతుల్ మఖ్దిస్ నుండి వెళ్ళగొట్టాలని వాగ్దానం తీసుకోబడింది. కాని వారు ఆ ప్రమాణాన్ని భంగం చేసారు. అందువల్ల అల్లాహ్ వారిని శపించాడు. వారి మనస్సులను కఠోరమైనవిగా చేసాడు. ఫలితంగా వారు దైవగ్రంథంలో మార్పులు చేర్పులు చేసివేసారు. ఈసా మరియు ముహమ్మద్‌ల దైవదౌత్యంపై గల వాక్యాలను మార్చివేసారు. అనేక ఆదేశాలను పెడచెవిన పెట్టారు. ఆ తరువాత అల్లాహ్‌తఆలా వీరిలో ఎల్లప్పుడు మోసగించే ఒక సంఘటం ఉంటుందని తెలియజేసాడు. వీరిలో కొంతమంది ఇస్లాం స్వీకరించారు. అబ్దుల్లా బిన్ సలామ్ మొదలైనవారు. అందుచేత ప్రస్తుతం వారిని క్షమించాలని వారి పట్ల సడలింపుల వైఖరిని అవలంబించాలని అల్లాహ్‌తఆలా హితవు చేసాడు.

14వ వాక్యం : క్రైస్తవుల పరిస్థితి కూడా యూదుల్లాగే ఉండేది. అల్లాహ్ వీరితో కూడా – అల్లాహ్‌ను, ఆయన ప్రవక్తలనూ విశ్వసిస్తామని, ఆయన ధర్మాన్ని ఆచరిస్తామని వాగ్దానం తీసుకున్నాడు. కాని వారు అల్లాహ్ ఆజ్ఞలను ధిక్కరించారు. దాని ఫలితంగా అల్లాహ్ వారిని ఇహలోకంలో పరస్పరం కలహాలకు గురిచేసాడు. వారు వివిధ వర్గాలుగా విడిపోయారు. వారి ఈ పరిస్థితి తీర్పుదినం వరకు ఉంటుంది. తీర్పుదినం నాడు అల్లాహ్ వారిని వారి పాపాల కారణంగా శిక్షిస్తాడు.

15, 16 వాక్యాలు : ఈ వాక్యాల్లో అల్లాహ్ యూదులపై మరియు క్రైస్తవులపై దయచూపుతూ వారిని ఇస్లాం స్వీకరించవలసిందిగా కోరాడు. వాళ్ళు దాచి ఉంచిన అనేక విషయాలు ప్రవక్త (స) దైవదౌత్యం, తౌరాత్‌లో రాళ్ళు రువ్వడం, ప్రవక్త (స) గురించి ఈసా (అ) శుభవార్త మొదలైనవి. ఇప్పుడు మా ప్రవక్త దైవవాణి ద్వారా పలుకుతున్నాడు. కొన్ని విషయాలను పేర్కొన్నాడు. మీ వద్దకు అల్లాహ్ వైపు నుండి కాంతి మరియు దైవగ్రంథం వచ్చాయి. వీటిద్వారా అల్లాహ్ తన ప్రీతిపాత్రులను నరక శిక్ష నుండి క్షేమం, సాఫల్యం వైపు మార్గదర్శకత్వం చేస్తాడు. మరియు అజ్ఞానాంధకారాల నుండి తీసి విశ్వాసం వెలుగు వైపునకు వచ్చే భాగ్యం ప్రసాదిస్తాడు. మరియు దైవధర్మం వైపు దారి చూపుతాడు.

17వ వాక్యం : ఇక్కడ కాఫిర్ అంటే క్రైస్తవులు. వీళ్ళు తమ ప్రభువు మరియు తండ్రి యొక్క అర్థాలు తెలుసుకోవడంలో పొరబడ్డారు. తండ్రి తన సంతానం కొరకు ఆహారం విద్య పెరుగుదల కొరకు బాధ్యుడు. ఇక్కడ ప్రభువు కొరకు తండ్రి మరియు దాసుల కొరకు కుమారులు అనే పదాలు ఉపయోగించడం జరిగింది. కాని తరువాత దీని వాస్తవ అర్థాన్ని తీసుకోవడం జరిగింది. ఇప్పుడు బైబిలు కూడా దాని అసలు భాషలో లేదు. ఇప్పుడు దాన్ని సరిచేసుకోవడం సాధ్యం కాదు. అందువల్ల ఖుర్ఆన్ని దాని వాక్యాల అనువాదం చేయాల్సిన ప్రాముఖ్యత కూడా తెలుస్తోంది. అల్లాహ్‌తఆలా ఖుర్ఆన్ అరబీ భాషలో రక్షించే బాధ్యత తీసుకున్నాడు. 1400 సం.లు గడిచినా దాని ప్రాముఖ్యత, ప్రత్యేకత అలాగే మిగిలి ఉంది. ఇది అల్లాహ్ మహిమ మాత్రమే.

క్రైస్తవులు ఈవిధంగా మార్గభ్రష్టులయ్యారు. కొందరు ఈసా (అ)లో లీనమయి ఉన్నారు అని, మరికొందరు ఈసా (అ) అల్లాహ్ కుమారుడని, మరికొందరు అల్లాహ్ ఒక్కడు కాదని, ముగ్గురని ఈ ముగ్గురు అమరులనీ భావిస్తున్నారు.

18వ వాక్యం : యూదులు మరియు క్రైస్తవులు "మేము అల్లాహ్ కుమారులం మరియు అతనికి ప్రీతిపాత్రులం. మేము ఏది చేసినా సాఫల్యం మా సొంతమౌతుంది" అనే ధీమా వల్ల మార్గభ్రష్టులయ్యారు.

ఇబ్నె అబ్బాస్ ఇలా ఉల్లేఖిస్తున్నారు. రసూలుల్లాహ్ (స) వద్దకు నోమాన్ బిన్ ఆసా, బిహ్‌రైన్ ఉమర్, నతాస్ బిన్ అదీ వచ్చి మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రవక్త (స) వారికి దైవసందేశాన్ని వినిపించారు. మరియు అతని శిక్ష నుండి భయపెట్టారు. అప్పుడు వాళ్లు ఇలా అన్నారు, "మీరు మమ్మల్ని భయపెడుతున్నారు. మీకు తెలుసా! మేము అల్లాహ్ కుమారులం మరియు అతని ప్రీతిపాత్రులం." ఇలా వాళ్ళు అనగానే ఈ వాక్యం అవతరించింది.

19వ వాక్యం : అనగా ఓ గ్రంథ ప్రజలారా! మేము మీ వద్దకు అంతిమ దైవప్రవక్తను అల్లాహ్ ప్రీతిపాత్రుడైన వాడ్ని ప్రవక్తగా పంపాము. ఇతడు అంతిమ దైవప్రవక్త. అంటే అందరికంటే చివరగా వచ్చాడు. అందువల్లనే ప్రవక్తల పరంపర చాలాకాలం తర్వాత అతన్ని పంపించడం జరిగింది. ముహమ్మద్ (స)కు – ఈసా (అ)కు మధ్య కాలం 600 సంవత్సరాలు అని కొందరు, 560 సం.లు అని మరికొందరు భావిస్తున్నారు. (సహీహ్ బుఖారీ – హ.నెం.3654). ఇందులో ఎలాంటి వ్యత్యాసం లేదు. ఎందుకంటే చంద్రమాసాలు సూర్యమాసాల్లో వ్యత్యాసం ఉంటుంది. ఖుర్ఆన్‌లో కహఫ్ వాళ్ళు తమ గుహల్లో 300 సం.లు ఉన్నారు. మీరు 9 సం.లు పొడిగించుకోండి. అంటే 300 సం.లు సూర్యమాసాలు, 309 సం.ల చంద్రమాసాలకు సమానం. ప్రవక్త సూర్యమాసం ప్రకారం 624 క్రీ.శ. వలసపోయారు. హిజ్రత్ చేసినపుడు ప్రవక్త (స) వయస్సు 52 సం.లు. మరియు ఆయన (స) జననం 571లో అయ్యింది. ఈసా, ఇస్రాయీల్ జాతికి చెందిన తరువాయి ప్రవక్త. ఆయన తరువాత అంతిమ ప్రవక్త ఆవిర్భావం జరిగింది. అబూ హురైరా ఉల్లేఖించిన ఒక హదీసు ప్రకారం ఇతర ప్రవక్తల కన్నా ఈసా (అ)కు దగ్గరి సంబంధం కలవారు. నేను మర్యమ్ కుమారునికి దగ్గరగా ఉన్నాను. నాకు – ఆయనకు మధ్య ఏ ప్రవక్తా లేదు అని అంతిమ ప్రవక్త (స) చెప్పారు. (సహీహ్ బుఖారీ – హ.నెం.3186) అల్లాహ్‌తఆలా చాలాకాలం తర్వాత అంధకారం వ్యాపించి ఉన్న తరుణంలో మహాప్రవక్త (స)ను ప్రభవింపజేసాడు. విగ్రహారాధన, అగ్ని ఆరాధన, శిలువ ఆరాధన ప్రబలి ఉండేవి. ఆ సమయంలో దైవదౌత్యం తప్పనిసరిఅయి ఉండేది. ప్రపంచమంతా అంధకారం వ్యాపించి ఉండేది. కొంతమంది మాత్రమే పూర్వప్రవక్తల మార్గాలను అవలంబిస్తుండేవారు. ఇలాంటి పరిస్థితుల్లో అంతిమ ప్రవక్తను అల్లాహ్ అవతరింపజేయడం మానవుల కొరకు ఎంతో పెద్ద అనుగ్రహం. అంతకన్నా పెద్ద అనుగ్రహం వేరొకటి లేదు. చివరికి అల్లాహ్ ముహమ్మద్ (స)కు దౌత్య బాధ్యత ప్రసాదించి మానవులకు రుజుమార్గాన్ని ప్రసాదించాడు. అంధకారం నుండి వెలుగులోకి తీసుకువచ్చాడు. వారికి రుజుమార్గం ప్రసాదించాడు. మార్పులు చేర్పులు చేసేవారలారా!

https://teluguislam.net/quran/

మా వద్దకు ఎలాంటి ప్రవక్త రాలేదని అబద్ధాలాడకండి. ముహమ్మద్ (స) శుభవార్తనిచ్చేవాడు భయపెట్టేవాడుగా విచ్చేసారు. మరియు అల్లాహ్‌తఆలా పుణ్యాత్ములకు ప్రతిఫలం ఇవ్వటంలోనూ, పాపాత్ములను శిక్షించటంలోనూ సమర్థవంతుడు. (ఇబ్నె కసీర్).

20వ వాక్యం : బనీ ఇస్రాయీల్‌లో అల్లాహ్‌తఆలా చాలామంది ప్రవక్తలను, రాజులను ప్రభవింపజేసాడు. సులైమాన్, తాలూత్ మొదలైనవారు. అందువల్ల రాజకీయాన్ని పూర్తిగా తప్పుపట్టడం సరికాదు. రాజు దైవభీతి గలవాడై న్యాయవంతుడై ఉండాలి.

21వ వాక్యం : అంటే మీ తాత యాఖూబ్‌తో అల్లాహ్ మీ సంతానంలో విశ్వాసుల పరంపరను ప్రసాదిస్తానని చేసిన వాగ్దానం గుర్తుచేయడం. (ఇబ్నెకసీర్). ఇబ్రాహీం (అ) లుబ్‌వాన్ కొండపై ఎక్కినప్పుడు అల్లాహ్ ఇలా ఆజ్ఞాపించాడు. “ఎక్కడి వరకు నీ దృష్టిపోతుందో ఆ ప్రదేశమంతా పవిత్రమైనది. మరియు నీ సంతానానికి వారసత్వం.” (కబీర్). మూసా (అ) ఈజిప్టు నుండి బయలుదేరి సినాలో విశ్రాంతి తీసుకునే సమయంలో వారిపై మన్ వ సల్వా అవతరించింది. (ఇబ్నెకసీర్). చారిత్రక సాక్ష్యాధారాల ప్రకారం క్రీ.పూ. 1440 పలస్తీన్‌పై దండయాత్ర జరిగింది. ఆ సమయంలో మూసా (అ) ప్రసంగించారు. జోర్డాన్ నది అవతల ప్రక్క దరాబ్ మైదానంలో ఈ ప్రసంగం చేసారు.

22వ వాక్యం : వారి విశ్వాసం బలహీన పడటం వల్ల ఆందోళనను వ్యక్తపరుస్తున్నారు. ఈ వార్త ఫారిస్ ప్రదేశంలో అందజేయబడింది. వ్యాఖ్యానకర్తల అనేక ఉల్లేఖనాల్లో ఉన్నవిధంగా చూస్తే ఇవన్నీ ఇస్రాయీలీ ఉల్లేఖనాలుగా ఉన్నాయి. వీటిని ఒక సామాన్య వ్యక్తి కూడా అంగీకరించడు. ప్రత్యేకంగా ఔజ్ బిన్ ఇత్‌ఖ్ గాథ. దీన్ని గురించి ఇబ్నె కసీర్ “వాస్తవం లేని కట్టుకథలు” అని అభిప్రాయపడ్డారు. ఒక హదీసులో ఆదమ్ (అ) పొడవు 60 గజాలు ఉండేది అని ఉంది. అప్పటి నుండి మానవుల పొడవు తగ్గుతూ ఉంది. (సహీహ్ బుఖారీ – హ.నెం 3079). మరి ఔజ్ బిన్ ఇత్‌ఖ్ పొడుగు 3333 ఎలా అవుతుంది? (ఇబ్నెకసీర్).

23వ వాక్యం : అల్లాహ్ ఆ ఇద్దరు వ్యక్తుల గురించి పేర్కొన్నాడు. హదీస్‌లో వారి గురించి ఎలాంటి వివరణ రాలేదు. తౌరాత్ ఉల్లేఖనం ద్వారా ఇబ్నె అబ్బాస్ మరియు ఇతర వ్యాఖ్యానకర్తలు వారి పేరు యూషాబిన్ నూన్ మరియు కాలబ్ బిన్ యాఫ్‌నా గా పేర్కొన్నారు. వీరు ముందు పేర్కొన్న 12 మందిలోని ఇద్దరు. (ఇబ్నె కసీర్).

24వ వాక్యం : కాని ఇంత జరిగినా బనీ ఇస్రాయీల్ పిరికితనం, అమర్యాద, అహంకారం, ప్రదర్శిస్తూ “నువ్వు నీ ప్రభువూ వెళ్ళి యుద్ధం చేయండి” అని అన్నారు. దీనికి భిన్నంగా బదర్ యుద్ధం సమయంలో రసూలుల్లాహ్ (స) సహాబాలతో సంప్రదించారు. వారు అల్పసంఖ్యలో, అల్పంగా వనరులు ఉన్నప్పటికీ యుద్ధంలో పాల్గొనడానికే నిర్ణయించుకున్నారు. ఇంకా ఇలా అన్నారు, “ఓ రసూలుల్లాహ్! మూసా జాతి వారు మూసాతో అన్నట్లు మేము మీతో అనము.” (సహీహ్ బుఖారీ – హ.నెం. 3658)

26వ వాక్యం : ఇబ్నె అబ్బాస్ ఉల్లేఖనం ప్రకారం వీరు 40 సంవత్సరాల వరకు దేశ దిమ్మరులుగా తిరుగుతూ ఉన్నారు. 40 సం.లు గడిచిన తరువాత అంటే హారూన్ (అ), మూసా (అ) గతించిన తరువాత అప్పుడు మూసా (అ) వయస్సు 120 సం. ఉండేది. ఇంకా 40 ఏండ్లకు పైన వయస్సుగల ప్రతి వ్యక్తీ మరణించాడు. 40 సం. గడిచిన తరువాత యుషా మూసా తర్వాత అతని ప్రతినిధిగా నియమించబడ్డారు. మిగతా వారిని తీసుకొని బయలుదేరారు. వారు బైతుల్ మఖ్దిస్‌ని జయించారు. (ఇబ్నె జరీర్). ఆ తరువాత గ్రంథ ప్రజలకు ఈ వృత్తాంతమంతా వినిపించి, ఒకవేళ మీరు ప్రవక్తను అనుసరించకుంటే ఈ అనుగ్రహాలు ఇంకొకరి సొంతం అవుతాయని హెచ్చరించారు. ఆ తరువాత హాబీల్ ఖాబీల్ సంఘటన కూడా వినిపించి ఇతరుల పట్ల అసూయ పడకూడదని అసూయ పడేవాడి ఏ కార్యం స్వీకరించబడదని బోధించారు. (అష్రఫుల్ హవాషీ)

وَاتْلُ عَلَيْهِمْ نَبَاَ ابْنَيْ اٰدَمَ بِالْحَقِّ ۘ اِذْ قَرَّبَا
قُرْبَانًا فَتُقُبِّلَ مِنْ اَحَدِهِمَا وَلَمْ يُتَقَبَّلْ مِنَ
الْاٰخَرِ ؕ قَالَ لَاَقْتُلَنَّكَ ؕ قَالَ اِنَّمَا يَتَقَبَّلُ اللّٰهُ
مِنَ الْمُتَّقِيْنَ ﴿27﴾
لَئِنْۢ بَسَطْتَّ اِلَيَّ يَدَكَ لِتَقْتُلَنِيْ مَاۤ اَنَا بِبَاسِطٍ
يَّدِيَ اِلَيْكَ لِاَقْتُلَكَ ۚ اِنِّيْۤ اَخَافُ اللّٰهَ رَبَّ
الْعٰلَمِيْنَ ﴿28﴾
اِنِّيْۤ اُرِيْدُ اَنْ تَبُوْٓاَ بِاِثْمِيْ وَاِثْمِكَ فَتَكُوْنَ مِنْ
اَصْحٰبِ النَّارِ ۚ وَذٰلِكَ جَزٰٓؤُا الظّٰلِمِيْنَ ﴿29﴾
فَطَوَّعَتْ لَهٗ نَفْسُهٗ قَتْلَ اَخِيْهِ فَقَتَلَهٗ فَاَصْبَحَ
مِنَ الْخٰسِرِيْنَ ﴿30﴾
فَبَعَثَ اللّٰهُ غُرَابًا يَّبْحَثُ فِي الْاَرْضِ لِيُرِيَهٗ
كَيْفَ يُوَارِيْ سَوْءَةَ اَخِيْهِ ؕ قَالَ يٰوَيْلَتٰۤى
اَعَجَزْتُ اَنْ اَكُوْنَ مِثْلَ هٰذَا الْغُرَابِ فَاُوَارِيَ
سَوْءَةَ اَخِيْ ۚ فَاَصْبَحَ مِنَ النّٰدِمِيْنَ ۚۛ ﴿31﴾
مِنْ اَجْلِ ذٰلِكَ ۚۛ كَتَبْنَا عَلٰى بَنِيْۤ اِسْرَآءِيْلَ اَنَّهٗ
مَنْ قَتَلَ نَفْسًاۢ بِغَيْرِ نَفْسٍ اَوْ فَسَادٍ فِي الْاَرْضِ
فَكَاَنَّمَا قَتَلَ النَّاسَ جَمِيْعًا ؕ وَمَنْ اَحْيَاهَا
فَكَاَنَّمَاۤ اَحْيَا النَّاسَ جَمِيْعًا ؕ وَلَقَدْ جَآءَتْهُمْ
رُسُلُنَا بِالْبَيِّنٰتِ ثُمَّ اِنَّ كَثِيْرًا مِّنْهُمْ بَعْدَ
ذٰلِكَ فِي الْاَرْضِ لَمُسْرِفُوْنَ ﴿32﴾

(27) వారికి ఆదము యొక్క ఇద్దరు కుమారుల వృత్తాంతము పొల్లుపోకుండా వినిపించు. వారిద్దరూ ఖుర్బానీ ఇచ్చినప్పుడు, ఒకరి ఖుర్బానీ స్వీకరించబడింది. ఇంకొకరిది స్వీకరించబడలేదు. రెండోవాడు ఇలా అన్నాడు : "నేను నిన్ను చంపేస్తాను." సమాధానంగా మొదటివాడు ఇలా అన్నాడు : "భయభక్తులు గలవారి మొక్కుబడులనే అల్లాహ్ స్వీకరిస్తాడు. (28) నీవు నన్ను చంపటానికి చెయ్యి ఎత్తినా, నేను నిన్ను చంపటానికి చెయ్యి ఎత్తను. సకల లోకాలకు ప్రభువైన అల్లాహ్‌కు నేను భయపడుతున్నాను. (29) నీవే నా పాపాన్నీ, నీ పాపాన్నీ రెంటినీ మూట కట్టుకోవాలని, నరకవాసివి కావాలని నేను కోరుకుంటున్నాను. దుర్మార్గుల దుర్మార్గానికి ఇదే తగిన ప్రతిఫలం." (30) చివరికి అతడి మనస్సు తన సోదరుని హత్యకు అతడ్ని సిద్ధం చేసింది. అతడు అతన్ని చంపి నష్టపోయేవారిలో చేరిపోయాడు. (31) అప్పుడు అల్లాహ్ ఒక కాకిని పంపాడు. అది నేలను త్రవ్వసాగింది, తన సోదరుని శవాన్ని ఎలా దాచాలో అతడికి తెలుపటానికి. అది చూసి అతడు రోదించాడు : "అయ్యో నా పాడుగాను! నాకు ఈ కాకిపాటి జ్ఞానం కూడా లేకపోయిందే. నా సోదరుని శవాన్ని దాచే ఉపాయం కనుక్కోలేకపోయానే!" తరువాత అతడు తాను చేసిన దానికి ఎంతో పశ్చాత్తాపపడ్డాడు. (32) ఈ కారణం గానే మేము ఇస్రాయీలు సంతతికి ఈ ఆజ్ఞను వ్రాసి ఇచ్చాము : "హత్యకు బదులుగా లేదా కల్లోలాన్ని వ్యాపింపజేసినందుకు తప్ప మరే కారణం వల్లనైనా ఒక వ్యక్తిని చంపినవాడు మానవులందరినీ చంపిన వాడౌతాడు. ఒక మానవుడి ప్రాణాన్ని కాపాడిన వాడు సమస్త మానవులందరినీ కాపాడినట్లే." కాని వారి పరిస్థితి ఎలా ఉంటుందంటే, మా ప్రవక్తలు ఒకరి తరువాత ఒకరు స్పష్టమైన ఉపదేశాలు తీసుకుని వారివద్దకు వచ్చినప్పటికీ, వారిలోని చాలామంది భూమిపై అత్యాచారాలు చేసేవారు.

(33) అల్లాహ్‌తో, ఆయన ప్రవక్తతో పోరాడేవారికి, ధరణిలో కల్లోలాన్ని సృష్టిస్తూ తిరిగేవారికీ శిక్ష ఏమిటంటే, వారిని చంపటం లేదా శిలువపైకి ఎక్కించటం లేదా చేతులను, కాళ్ళను వ్యతిరేక దిశలలో ఖండించటం లేదా దేశం నుండి బహిష్కరించటం. ఇవి వారికి భూలోకంలో జరిగే అగౌరవం, అవమానం. పరలోకంలో వారికి అంతకన్నా ఘోరమైన శిక్ష పడుతుంది. (34) మీరు వారిని స్వాధీన పరచుకోకముందు పశ్చాత్తాపపడే వారికి తప్ప - అల్లాహ్ క్షమించేవాడు, కరుణించేవాడు అనే విషయాన్ని మీరు తెలుసుకోవాలి. (35) ఓ విశ్వాసులారా! అల్లాహ్‌కు భయపడండి. ఆయన సాన్నిధ్యానికి చేరే మార్గాన్ని అన్వేషించండి. ఆయన మార్గంలో నిరంతర కృషి చెయ్యండి. మీకు సాఫల్య భాగ్యం లభించడానికి. (36) తిరస్కారవైఖరిని అవలంబించిన వారి అధీనంలో సమస్త భూసంపద, ఇంకా దానికి సమానంగా దానితోపాటు ఉండి, వారు ఒకవేళ ప్రళయదిన శిక్ష నుండి తప్పించుకోవడానికి ఆ మొత్తం సంపదను పరిహారంగా ఇవ్వగోరినా, అది స్వీకరించబడదు. వారికి వ్యధాభరితమైన శిక్ష పడితీరుతుంది. (37) నరకాగ్ని నుండి వారు బయటకు పారిపోవాలని కోరుకుంటారు. కాని వారు బయటికి రాలేరు. వారికి ఎల్లప్పుడూ శిక్ష విధించబడుతూవుంటుంది. (38) స్త్రీ పురుషుల్లో ఎవరు దొంగతనం చేసినా ఉభయుల చేతులూ నరికి వేయండి. ఇది వారి శ్రమకు ప్రతిఫలం. అల్లాహ్ తరఫు నుండి ఒక గుణపాఠం. అల్లాహ్ సర్వశక్తిమంతుడు, అత్యంత వివేక సంపన్నుడూను. (39) అత్యాచారం చేసిన తరువాత పశ్చాత్తాపపడి తనను తాను సంస్కరించుకునే వారివైపునకు అల్లాహ్ కారుణ్యం మరలుతుంది. అల్లాహ్ అధికంగా క్షమించేవాడు, కరుణించేవాడూను.

إِنَّمَا جَزَٰٓؤُا۟ ٱلَّذِينَ يُحَارِبُونَ ٱللَّهَ وَرَسُولَهُۥ
وَيَسْعَوْنَ فِى ٱلْأَرْضِ فَسَادًا أَن يُقَتَّلُوٓا۟ أَوْ
يُصَلَّبُوٓا۟ أَوْ تُقَطَّعَ أَيْدِيهِمْ وَأَرْجُلُهُم مِّنْ
خِلَٰفٍ أَوْ يُنفَوْا۟ مِنَ ٱلْأَرْضِ ۚ ذَٰلِكَ لَهُمْ
خِزْىٌ فِى ٱلدُّنْيَا ۖ وَلَهُمْ فِى ٱلْءَاخِرَةِ عَذَابٌ
عَظِيمٌ ﴿33﴾
إِلَّا ٱلَّذِينَ تَابُوا۟ مِن قَبْلِ أَن تَقْدِرُوا۟ عَلَيْهِمْ ۖ
فَٱعْلَمُوٓا۟ أَنَّ ٱللَّهَ غَفُورٌ رَّحِيمٌ ﴿34﴾ ع 5 8 9
يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوا۟ ٱتَّقُوا۟ ٱللَّهَ وَٱبْتَغُوٓا۟ إِلَيْهِ
ٱلْوَسِيلَةَ وَجَٰهِدُوا۟ فِى سَبِيلِهِۦ لَعَلَّكُمْ
تُفْلِحُونَ ﴿35﴾
إِنَّ ٱلَّذِينَ كَفَرُوا۟ لَوْ أَنَّ لَهُم مَّا فِى ٱلْأَرْضِ
جَمِيعًا وَمِثْلَهُۥ مَعَهُۥ لِيَفْتَدُوا۟ بِهِۦ مِنْ عَذَابِ
يَوْمِ ٱلْقِيَٰمَةِ مَا تُقُبِّلَ مِنْهُمْ ۖ وَلَهُمْ عَذَابٌ
أَلِيمٌ ﴿36﴾
يُرِيدُونَ أَن يَخْرُجُوا۟ مِنَ ٱلنَّارِ وَمَا هُم
بِخَٰرِجِينَ مِنْهَا ۖ وَلَهُمْ عَذَابٌ مُّقِيمٌ ﴿37﴾
وَٱلسَّارِقُ وَٱلسَّارِقَةُ فَٱقْطَعُوٓا۟ أَيْدِيَهُمَا جَزَآءًۢ
بِمَا كَسَبَا نَكَٰلًا مِّنَ ٱللَّهِ ۗ وَٱللَّهُ عَزِيزٌ
حَكِيمٌ ﴿38﴾
فَمَن تَابَ مِنۢ بَعْدِ ظُلْمِهِۦ وَأَصْلَحَ فَإِنَّ ٱللَّهَ
يَتُوبُ عَلَيْهِ ۗ إِنَّ ٱللَّهَ غَفُورٌ رَّحِيمٌ ﴿39﴾

| | |
|---|---|
| (40) అల్లాహ్ భూమ్యాకాశాల సామ్రాజ్యానికి ప్రభువనే విషయం మీకు తెలియదా? ఆయన తాను కోరిన వారిని శిక్షిస్తాడు. తాను కోరినవారిని క్షమిస్తాడు. ఆయన సర్వాధికారాలు కలవాడు. | اَلَمۡ تَعۡلَمۡ اَنَّ اللّٰهَ لَهٗ مُلۡكُ السَّمٰوٰتِ وَالۡاَرۡضِ‌ؕ يُعَذِّبُ مَنۡ يَّشَآءُ وَيَغۡفِرُ لِمَنۡ يَّشَآءُ‌ؕ وَاللّٰهُ عَلٰى كُلِّ شَىۡءٍ قَدِيۡرٌ ﴿40﴾ |

27 – 40 ఆయత్‌ల వివరణ :

ఆయత్‌ల మధ్య సంబంధం : వెనుకటి ఆయత్‌లలో అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త మూసా (అ) యూదులతో దుర్మార్గులైన అవిశ్వాసులతో పోరాడండని ఆదేశించడం దానికి వారు సుతరామూ తిరస్కరించి "ఓ మూసా! నువ్వు నీ ప్రభువు ఇద్దరూ కలసిపోరాడండని" అనటాన్ని పేర్కొనటం జరిగింది. ఈవిధంగా యూదులు అల్లాహ్ ఆజ్ఞ ఉల్లంఘనకు పాల్పడ్డారు. ఇలాగే ఆదమ్ కుమారుడు ఒకడు అల్లాహ్ ఆదేశాన్ని ధిక్కరించి తన సోదరుడ్ని హత్య చేసాడు. ఖాబీల్లో మాదిరిగానే యూదుల్లో కూడా గర్వం అహంకారం ఉండేవి.

ఆదమ్ ఇద్దరు కుమారుల పేర్లు హాబీల్ మరియు ఖాబీల్ ఉండేవి. ఈ ఖుర్బానీ ఎందుకు సమర్పించబడిందో దీన్ని గురించి ఎలాంటి ఉల్లేఖనాలు లేవు. అయితే ప్రారంభంలో ఆదమ్ హవ్వాల కలయిక వల్ల ఒక కొడుకు ఒక కూతురు పుట్టారు. రెండవసారి ఒక కొడుకు ఒక కూతురు పుట్టారు. మొదటిసారి పుట్టిన వారికి రెండవసారి పుట్టిన వారితో నికాహ్ చేసేవారు. హాబీల్‌తో పాటు పుట్టిన కుమార్తె అందవికారంగా ఉండేది. ఖాబీల్‌తో పాటు పుట్టిన కుమార్తె అందంగా ఉండేది. అప్పటి ఆచారం ప్రకారం హబీల్ నికాహ్ ఖాబీల్ చెల్లెలుతో అవ్వాలి. కాని దానికి ఖాబీల్ అంగీకరించలేదు. ఆదమ్ (అ) అతన్ని నచ్చజెప్పారు. కాని అతను ఏమాత్రం వినలేదు. చివరికి ఆదమ్ ఇద్దరికీ అల్లాహ్ సన్నిధిలో ఖుర్బానీ సమర్పించమని ఆదేశించారు. ఎవరి ఖుర్బానీ స్వీకరించబడితే వారికి అందంగా ఉన్న అమ్మాయితో వివాహం చేయడం జరుగుతుందని చెప్పారు. హాబీల్ ఖుర్బానీ స్వీకరించబడింది. అంటే ఆకాశం నుండి అగ్ని వచ్చింది. అది దాన్ని తినేసింది. ఇలా స్వీకరించబడింది. కొందరు వ్యాఖ్యాతలు ఎలాంటి కారణం లేకుండానే వారిద్దరూ తమ ఇష్టపూర్వకంగా సమర్పించారు. హాబీల్ ఖుర్బానీ స్వీకరించబడటంపై ఖాబీల్ అసూయవల్ల ఇలా చేసాడు.

29వ వాక్యం : నా పాపమంటే నేను నీపై అత్యాచారం చేసిన తరువాత నాకు చుట్టుకునే పాపం. ఒక హదీసులో ఈ విధంగా బోధించబడింది, "చంపినవాడు, చంపబడినవాడు ఇద్దరూ నరకంలోనికి వెళతారు." సహాబాలు, "చంపినవాడు నరకంలోనికి వెళ్ళడం సబబే కాని చంపబడినవాడు నరకంలోనికి ఎందుకు వెళతాడు?" అని ప్రశ్నించారు. అప్పుడు ప్రవక్త (స), "అతడు కూడా చంపే ప్రయత్నంలోనే ఉంటాడు" అని అన్నారు. (సహీహ్ బుఖారీ – హ.నెం. 30)

30వ వాక్యం : ఒక హదీసులో ఇలా బోధించబడింది : "హత్య ఎక్కడ జరిగినా దాని భారం ఆదమ్ మొదటి కుమారునిపై పడుతుంది. ఎందుకంటే అతనే మొట్టమొదటి అత్యాచారి. ఇబ్నె కసీర్ ఇలా వివరణ ఇస్తున్నారు, "ఖాబీల్‌కి హాబీల్‌ని చంపినందుకు ఇహలోకంలోనే శిక్షించడం జరిగింది." (సహీహ్ బుఖారీ – హ.నెం. 3088) ఒక హదీసులో రసూలుల్లాహ్ (స) ఇలా బోధించారు : "అత్యాచారానికి, సంబంధాలను త్రెంచుకున్నవారికి అల్లాహ్‌తఆలా భూలోకంలోనే శిక్షిస్తాడు, పరలోక శిక్ష అదనంగా అక్కడ అనుభవించవలసి ఉంటుంది." (సహీహ్ ఇబ్నెమాజ – హ.నెం. 4211) ఖాబీల్ కొరకు ఈ రెండు ఉన్నాయి.

31వ వాక్యం : ఖాబీల్ తన సోదరున్ని చంపిన కొంతకాలం తర్వాత శవం నుండి దుర్వాసన రాసాగింది. ఈ

శవాన్ని ఏం చేయాలి అని ఆందోళన చెందాడు. ఎందుకంటే ఇది ప్రపంచంలో మొదటి హత్య. ఇలాగే మొదటి చావు కూడా. అందువల్ల సమస్యగా ఏర్పడింది. అల్లాహ్‌తఆలా కాకిని పంపించాడు. అది ఇంకో కాకిని పొడిచి చంపింది. ఆ తరువాత తన ముక్కుతో గోతిని త్రవ్వింది. అందులో చనిపోయిన కాకిని పెట్టి ఖననం చేసింది. అది చూసి ఖననం చేయడం నేర్చుకున్నాడు.

32వ వాక్యం : ఇస్రాయీల్ సంతతితో పాటు, ముస్లింలకు కూడా ఈ ఆదేశం వర్తిస్తుంది. అబ్దుల్లాహ్ బిన్ మసూద్ ఇలా ఉల్లేఖిస్తున్నారు. ప్రవక్త (స) ఇలా బోధించారు : “ఎవరు అధర్మంగా చంపబడినా ఆ పాపం ఆదమ్ మొదటి కుమారునిపై వేయబడుతుంది. ఎందుకంటే అతనే ముందు ఈ మార్గాన్ని ప్రారంభించాడు. (బుఖారీ). అధర్మంగా హత్య చేయడం మానవత్వాన్ని హత్య చేయటం లాంటిది. ఇలాంటి అత్యాచారి సంఘానికి శాంతి భద్రతలకు శత్రువువంటివాడు. అతడ్ని చూసి ఇతరులు కూడా ఈ చెడు కార్యానికి పాల్పడుతారు. ఇదేవిధంగా ఎవరయినా కష్టాల్లో ఆదుకున్నా ప్రాణాలు రక్షించినా అది గొప్ప పుణ్యకార్యం.

35వ వాక్యం : ఇక్కడ వసీలా అంటే దైవసాన్నిధ్యం పొందటం. అంటే ఓ విశ్వాసులారా! దైవ సాన్నిధ్యాన్ని పొందే ప్రయత్నం చేయండి. ఇబ్నె అబ్బాస్, ముజాహిద్, అతా, సుఫ్‌యాన్ సౌరీ మొదలైన వారు ఈ విధంగానే వివరణ ఇచ్చారు. ఖతాదా ఇందులో అధికం చేస్తూ దైవారాధన, సత్కార్యాల ద్వారా దైవ సన్నిధిని పొందే ప్రయత్నం చేయండి. స్వర్గంలోని ఒక ఉన్నత స్థానం పేరు కూడా వసీలా అని ఉంది. ఇది ప్రవక్త (స) యొక్క ప్రత్యేక స్థానం మరియు ఇది అల్లాహ్ సింహాసనానికి అతి దగ్గరగా ఉంటుంది.

ఇమామ్ ముస్లిం అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ బిన్ ఆస్ ద్వారా ఉల్లేఖిస్తున్నారు. ప్రవక్త (స) ఇలా ఆదేశించారు. “అజాన్ వింటే ముఅజ్జిన్ ఎలా పలుకుతాడో అలాగే పలకాలి. తరువాత నాపై దురూద్ చదవండి. ఎందుకంటే ఒకసారి దురూద్ పఠిస్తే పదిసార్లు అల్లాహ్ అతనిపై దురూద్ పంపిస్తాడు. తరువాత నా కొరకు “వసీలా” అర్థించండి. ఇది స్వర్గంలో ఒక ఉన్నతమైన స్థానం. ఇది కేవలం అల్లాహ్ యొక్క ఒక్క దాసునికే లభిస్తుంది. అది నేనని భావిస్తున్నాను. ఎవరు నా గురించి అల్లాహ్‌ను ప్రార్థిస్తారో అతని కొరకు నా సిఫారసు తప్పకుండా లభిస్తుంది.”

అల్లాహ్ తన దాసులకు దైవభీతి గురించి ఆదేశించాడు. దైవభీతితో పాటు విధేయత దైవాజ్ఞాపాలన కూడా అంటే నిషిద్ధముల నుండి దూరంగా ఉండాలి. ఇబ్నె కసీర్ (ర), ఇబ్నె తైమియ “కితాబుల్ వసీలా”లో వసీలా గురించి చాలా గొప్పగా వివరణ ఇచ్చారు. ఈ పదం మూడు అర్థాలలో ఉపయోగించబడుతుంది.

1. విధులను నిర్వర్తించి, వాటిద్వారా దేవుని సామీప్యాన్ని పొందడం. దీన్ని గురించి సూరె ఇస్రా 57వ ఆయత్‌లో వివరించబడింది. ఇది లేకుండా ఒక ముస్లిం విశ్వాసం సంపూర్ణం కాదు.

2. రసూలుల్లాహ్ ద్వారా తమ గురించి దుఆ, సిఫారసు చేయించడం. సహాబాలు అనేక సందర్భాలలో ప్రవక్త (స) ద్వారా దుఆ, సిఫారసు చేయించారు. తీర్పుదినం నాడు ఆయన (స) తన ఉమ్మత్ కొరకు సిఫారసు చేయుదురు.

3. ప్రవక్త వ్యక్తిత్వం ద్వారా మధ్యవర్తిత్వం – అంటే ఆయన(స)పై ప్రమాణం చేయుట, ఆయన పేరు చెప్పి మధ్యవర్తిగా ఆయనపై ప్రమాణం చేయటం అని. దానికి ప్రవక్త ద్వారా కాని, ఆయన సహాబాల ద్వారా కాని, ఎలాంటి సాక్ష్యాధారాలు లేవు. జయీఫ్ హదీసుల ద్వారా కొందరు మూఢాచారాలను ప్రవేశపెట్టారని ఉంది. కాని ఇలాంటి వారి మాటలు, చేతలకు ఇస్లాంలో ఎలాంటి ప్రాముఖ్యతా లేదు. ఇమామ్ అబూ హనీఫా దీన్ని వ్యతిరేకించారు. ఇంకా సృష్టితాలను మధ్యవర్తులుగా చేసి అల్లాహ్‌ని అర్థించుట ఎంతమాత్రం ధర్మసమ్మతం కాదు అని అన్నారు. కొంతమంది బుఖారీలో ఉమర్ (రజి) ఉల్లేఖించిన హదీసును అర్థం చేసుకోవడంలో పొరబడ్డారు. ఒకసారి మదీనాలో అనావృష్టి వస్తే ఉమర్ (రజి) “ఓ అల్లాహ్, ఇంతకు ముందు అనావృష్టి వస్తే నీ ప్రవక్త ద్వారా అర్థిస్తే వర్షం పడేది.

ఇప్పుడు ప్రవక్త చిన్నాన్న ద్వారా అర్థిస్తున్నాము” అని అన్నారు. (సహీహ్ బుఖారీ – హ.నెం 954) ఈ హదీసులో ప్రవక్త (స) ద్వారా వసీలా అంటే అతని ద్వారా దుఆ చేయించటం అంతేకాని అతన్ని మధ్యవర్తిగా భావించడం కాదు. అందువల్లనే ప్రవక్త (స) గతించిన తరువాత ఆయన చిన్నాన్న ద్వారా దుఆ చేయించారు. దీనివల్ల తెలిసిందేమిటంటే ఉమర్ వద్ద వసీలా అంటే ఆయన ద్వారా దుఆ చేయించడం అని అర్థం.

36వ వాక్యం : అవిశ్వాసులు తిరస్కారులు భూలోక సంపదను సర్వము ఇదే అన్నట్లుగా భావిస్తారు. కాని తీర్పుదినం నాడు ముఖ్యమైనది పరలోక సాఫల్యం అనే విషయాన్ని తెలుసుకుంటారు. దానిపట్ల అశ్రద్ధ చూపి చాలా పెద్ద పొరపాటు చేసినందువల్ల సాఫల్యం పొందలేరు. దాన్నుండి తప్పించుకోవడానికి ఎంతో ప్రయత్నిస్తారు. కాని సాఫల్యం పొందలేరు. దాన్నుండి తప్పించుకోవడానికి అనేక ప్రయత్నాలు చేయుదురు. కాని వారికి ఏ మార్గం కానరాదు. వారి ఈ అసహాయత ఈవిధంగా వివరించబడింది – వారి వద్ద లెక్కలేనంత ధనం ఉన్నా దాన్ని వారు ఇచ్చి శిక్ష నుండి తప్పించుకోవాలనుకొన్నా సాధ్యం కాదు. వారి నుండి ఎలాంటి పరిహారం స్వీకరించబడదు. ఇదే ఒక హదీసులో ఇలా వివరించబడింది – తీర్పుదినం నాడు అవిశ్వాసులతో భూమి నిండా బంగారం లభిస్తే దాన్ని పరిహారంగా చెల్లిస్తావా? అని ప్రశ్నించగా తప్పకుండా అని సమాధానం ఇస్తాడు. అప్పుడు “ఇంతకన్నా ఎంతో స్వల్పమయినది నిన్ను కోరడం జరిగింది. కాని నువ్వు తిరస్కరించావు” అని అనబడుతుంది (బుఖారీ, ముస్లిమ్).

37వ వాక్యం : అంటే వాళ్ళు నరకం నుండి పారిపోవాలని విశ్వప్రయత్నాలు చేస్తారు. కాని అది అసాధ్యంగానే మిగిలిపోతుంది. 38వ వాక్యం : ఇస్లాం ఆదేశాల్లో స్త్రీ పురుషులకు ఎలాంటి వ్యత్యాసము లేదు. నేరస్తుడు స్త్రీ అయినా పురుషుడైనా ఇద్దరూ శిక్షార్హులే. దొంగతనం సాక్ష్యాధారాల ద్వారా రుజువైతే ఒక చేయి నరికి వేయబడుతుంది. అంటే కుడి చేయి ఇంకా ఇలాంటి ఇతర ఖుర్ఆన్‌లో ఆదేశించిన శాసనాలు వాటిని గురించి ఒక వ్యక్తితో కాక విశ్వాసుల ఒక సంఘానికి దాని అమలుకు ఆదేశించబడింది. ఈ సూరా, ముస్లిముల చేతిలో అధికారం వచ్చిన తర్వాత వారి న్యాయవ్యవస్థ ఏర్పడిన తరువాత అవతరించబడింది. ఈ నేరానికి శిక్ష సరైనది మరియు వివేకవంతమయినది. దొంగతనానికి చేతులు నరకడం ఒక కఠినమైన శిక్షే. కాని ఈ విధమైన నేరాలు గల వాళ్ళు గుణపాఠం నేర్చుకోవాలని వాళ్ళు నేరాలకు సాహసించకూడదని దొంగతనంతో పాటు ఇతర నేరాలు అనగా మానభంగాలకు, హత్యలకు పాల్పడటం జరుగుతుంది. అందువల్లనే ఇస్లాం ఇలాంటి కఠినమైన శిక్షల ద్వారా నేరాలను అరికట్టింది. ప్రస్తుత శాసనాలు దొంగతనాన్ని చిన్న నేరంగా భావించి దానికి స్వల్పమైన శిక్ష విధించాయి. చివరికి దొంగతనాలు అధికమై వాటితో పాటు ఇతర నేరాలు పెచ్చరిల్లి ప్రజా జీవన వ్యవస్థను అస్తవ్యస్తం చేసివేసాయి. నిపుణులు నేరాల గురించి మాట్లాడుతూ వాస్తవాలను కప్పిపుచ్చే ప్రయత్నాలు చేస్తున్నారు. వీరు దొంగపై జాలిపడతారు. కాని సమాజంపై ఏమాత్రం దయచూపరు. దొంగ సమాజాన్ని అస్తవ్యస్తం చేసే ప్రయత్నం చేస్తాడు. కాని వీరు దొంగ చేతులు నరికి వేయటాన్ని భరించరు. కాని దొంగవల్ల అనేక అమాయకులు నష్టపోవటాన్ని, చంపబడటాన్ని చూసి ఏమాత్రం జాలిపడరు. ఈనాడు ఇస్లామీయ చట్టాలు ఎక్కడ ఉన్నాయో అక్కడ ఇలాంటి సంఘటనలు జరుగుతూ ఉంటాయి. ఇస్లామీయ చట్టాలను విమర్శించే వారికి సమాధానంగా ఇవి చాలు. అల్లాహ్ ఆధిక్యం గలవాడు. అతని ఆదేశాలను అనుసరించాలి. అతని ఆదేశాలు ఆజ్ఞలు వివేకవంతమైనవి. దొంగతనానికి శిక్ష చాలా కఠినమైనదే కాని మానవత్వానికి వ్యతిరేకంగా మాత్రం లేదు. మానవత్వాన్ని ఉద్ధరించటానికే ఉంది.

39వ వాక్యం : ఎవరైనా పశ్చాత్తాపపడి తన్ను తాను సరిదిద్దుకుంటే అతను నరక శిక్ష నుండి రక్షించబడతాడు. గుర్తుంచుకోవలసిన విషయం ఏమిటంటే నేర పరిధిలోనికి వచ్చేసిన తరువాత పశ్చాత్తాపపడితే దానికి తగిన శిక్ష నుండి తప్పించుకోవడం సాధ్యం కాదు. 40వ వాక్యం : అంటే శిక్షించే క్షమించే అధికారం అంతా అల్లాహ్‌కే ఉంది. అతని వ్యవహారంలో తలదూర్చే శక్తి ఇతరులెవ్వరికీ లేదు.

يَٰٓأَيُّهَا ٱلرَّسُولُ لَا يَحۡزُنكَ ٱلَّذِينَ يُسَٰرِعُونَ فِي
ٱلۡكُفۡرِ مِنَ ٱلَّذِينَ قَالُوٓاْ ءَامَنَّا بِأَفۡوَٰهِهِمۡ وَلَمۡ
تُؤۡمِن قُلُوبُهُمۡۛ وَمِنَ ٱلَّذِينَ هَادُواْۛ سَمَّٰعُونَ
لِلۡكَذِبِ سَمَّٰعُونَ لِقَوۡمٍ ءَاخَرِينَ لَمۡ يَأۡتُوكَۖ
يُحَرِّفُونَ ٱلۡكَلِمَ مِنۢ بَعۡدِ مَوَاضِعِهِۦۖ يَقُولُونَ إِنۡ
أُوتِيتُمۡ هَٰذَا فَخُذُوهُ وَإِن لَّمۡ تُؤۡتَوۡهُ فَٱحۡذَرُواْۚ
وَمَن يُرِدِ ٱللَّهُ فِتۡنَتَهُۥ فَلَن تَمۡلِكَ لَهُۥ مِنَ ٱللَّهِ
شَيۡـًٔاۚ أُوْلَٰٓئِكَ ٱلَّذِينَ لَمۡ يُرِدِ ٱللَّهُ أَن يُطَهِّرَ
قُلُوبَهُمۡۚ لَهُمۡ فِي ٱلدُّنۡيَا خِزۡيٞۖ وَلَهُمۡ فِي
ٱلۡأٓخِرَةِ عَذَابٌ عَظِيمٞ ﴿41﴾

(41) ఓ ప్రవక్తా! అవిశ్వాస మార్గంలో పరుగులు తీసే వారిని చూచి నీవు దుఃఖపడకు. వారు "మేము విశ్వసించాము" అని తమ నోటితో పలికే వారు కావచ్చు. కాని వారి హృదయాలు మాత్రం విశ్వసించలేదు. లేదా వారు యూదులయినా కావచ్చు. వారి పరిస్థితి ఎలా ఉందంటే, వారు అబద్ధాలను కుతూహలంతో చెవియొగ్గి వింటారు. ఇంకా నీ వద్దకు ఎన్నడూ రాని ఇతర ప్రజల కొరకు గూఢచారులుగా వ్యవహరిస్తారు. అల్లాహ్ గ్రంథంలోని పదాల సందర్భం నిర్ణయమై ఉన్నప్పటికీ వాటి అసలు అర్థాన్ని తారుమారు చేస్తారు. ప్రజలతో ఇలా అంటారు : "మీకు ఈ విధమైన ఆజ్ఞ ఇస్తే స్వీకరించండి, లేకపోతే స్వీకరించకండి." అల్లాహ్‌యే పరీక్షకు గురిచెయ్యాలని నిశ్చయించిన వారిని అల్లాహ్ పట్టునుండి తప్పించటానికి నీవు ఏమీ చెయ్యలేవు. ఎవరి హృదయాలను అల్లాహ్ పరిశుద్ధ పరచదలచుకోలేదో, వారు వీరే. వీరు ఇహంలో పరాభవానికీ, పరంలో కఠిన శిక్షకూ గురి అవుతారు.

سَمَّٰعُونَ لِلۡكَذِبِ أَكَّٰلُونَ لِلسُّحۡتِۚ فَإِن
جَآءُوكَ فَٱحۡكُم بَيۡنَهُمۡ أَوۡ أَعۡرِضۡ عَنۡهُمۡۖ
وَإِن تُعۡرِضۡ عَنۡهُمۡ فَلَن يَضُرُّوكَ شَيۡـٔٗاۖ وَإِنۡ
حَكَمۡتَ فَٱحۡكُم بَيۡنَهُم بِٱلۡقِسۡطِۚ إِنَّ ٱللَّهَ
يُحِبُّ ٱلۡمُقۡسِطِينَ ﴿42﴾

(42) వీరు, అబద్ధాలు వినేవారు. నిషిద్ధమైన సొమ్ము తినేవారు. కనుక ఒకవేళ నీ వద్దకు వస్తే, నీకు ఇష్టమైతే వారిమధ్య తీర్పు చెప్పు. లేదా తిరస్కరించు. నీవు తిరస్కరిస్తే, వారు నీకు ఏమాత్రం హాని కలిగించలేరు. నీవు గనక తీర్పు చెబితే, కచ్చితంగా న్యాయం చెయ్యి. అల్లాహ్ న్యాయం చేసేవారిని ప్రేమిస్తాడు.

وَكَيۡفَ يُحَكِّمُونَكَ وَعِندَهُمُ ٱلتَّوۡرَىٰةُ فِيهَا
حُكۡمُ ٱللَّهِ ثُمَّ يَتَوَلَّوۡنَ مِنۢ بَعۡدِ ذَٰلِكَۚ وَمَآ
أُوْلَٰٓئِكَ بِٱلۡمُؤۡمِنِينَ ﴿43﴾ ع 6 9 10

(43) అల్లాహ్ ఆదేశం ఉన్న తౌరాతు గ్రంథం వారివద్ద ఉన్నప్పటికీ దానిపట్ల వైముఖ్యం ప్రదర్శిస్తూనే వారు నిన్ను ఎలా న్యాయనిర్ణేతగా చేసుకుంటారు? అసలు విషయం ఏమిటంటే, వారిలో విశ్వాసమే లేదు.

(44) మేము తౌరాతును అవతరింపజేశాము. అందులో మార్గదర్శకత్వమూ, జ్యోతీ ఉన్నాయి. ముస్లిములైన ప్రవక్తలంతా దాని ప్రకారమే యూదుల వ్యవహారాలను పరిష్కరించేవారు. ఇదేవిధంగా రబ్బానీయులు, ధర్మవేత్తలు కూడా. ఎందుకంటే, అల్లాహ్ గ్రంథాన్ని రక్షించే బాధ్యత వారిపై మోపబడింది. వారు దీనికి సాక్షులుగా ఉండేవారు. కనుక ఓ యూదులారా! మానవులకు భయపడకండి. నాకు భయపడండి. నా ఆయతులను కొద్దిపాటి మూల్యం కొరకు అమ్మటం మానండి. అల్లాహ్ అవతరింపజేసిన చట్టం ప్రకారం తీర్పు చెయ్యనివారే అవిశ్వాసులు. (45) తౌరాతు గ్రంథంలో యూదుల కొరకు మేము ఈ ఆజ్ఞను వ్రాశాము : ప్రాణానికి బదులు ప్రాణం, కన్నుకు బదులు కన్ను, ముక్కుకు బదులు ముక్కు, చెవికి బదులు చెవి, పన్నుకు బదులు పన్ను - ఇలా సమస్త గాయాల కొరకు సమానమైన ప్రతీకారం. కాని ఎవరైనా ప్రతీకారం తీర్చుకోకుండా క్షమిస్తే, అది అతనికి కప్ఫారా (పాపపరిహారం) అవుతుంది. అల్లాహ్ అవతరింపజేసిన ఆదేశం ప్రకారం తీర్పుచెయ్యని వారే దుర్మార్గులు. (46) ఈ ప్రవక్తల తరువాత మేము మర్యమ్ కుమారుడైన ఈసాను పంపాము. ఆయన తన కాలంలో ఉన్నటువంటి తౌరాతు గ్రంథంలోని విషయాన్ని ధ్రువీకరించేవాడు. మేము ఆయనకు ఇంజీలును ప్రసాదించాము. అందులో మార్గదర్శకత్వమూ, జ్యోతీ ఉండేవి. అది కూడా ఆ కాలంలో ఉన్న తౌరాతులోని దానిని ధ్రువీకరించేది. అల్లాహ్ యందు భయభక్తులు కలవారికి అది మార్గదర్శకత్వం మరియు హితోపదేశం కూడా.

(47) మేము ఇంజీలు గ్రంథ ప్రజలను ఆ గ్రంథంలోని అల్లాహ్ అవతరింపజేసిన శాసనం ప్రకారం తీర్పుచెయ్యాలని ఆజ్ఞాపించాము. అల్లాహ్ అవతరింపజేసిన శాసనం ప్రకారం తీర్పు చెయ్యనివారే హద్దులు దాటేవారు.

إِنَّآ أَنزَلْنَا ٱلتَّوْرَىٰةَ فِيهَا هُدًى وَنُورٌ ۚ يَحْكُمُ بِهَا
ٱلنَّبِيُّونَ ٱلَّذِينَ أَسْلَمُوا۟ لِلَّذِينَ هَادُوا۟
وَٱلرَّبَّـٰنِيُّونَ وَٱلْأَحْبَارُ بِمَا ٱسْتُحْفِظُوا۟ مِن
كِتَـٰبِ ٱللَّهِ وَكَانُوا۟ عَلَيْهِ شُهَدَآءَ ۚ فَلَا تَخْشَوُا۟
ٱلنَّاسَ وَٱخْشَوْنِ وَلَا تَشْتَرُوا۟ بِـَٔايَـٰتِى ثَمَنًا
قَلِيلًا ۚ وَمَن لَّمْ يَحْكُم بِمَآ أَنزَلَ ٱللَّهُ فَأُو۟لَـٰٓئِكَ
هُمُ ٱلْكَـٰفِرُونَ ﴿44﴾
وَكَتَبْنَا عَلَيْهِمْ فِيهَآ أَنَّ ٱلنَّفْسَ بِٱلنَّفْسِ
وَٱلْعَيْنَ بِٱلْعَيْنِ وَٱلْأَنفَ بِٱلْأَنفِ وَٱلْأُذُنَ
بِٱلْأُذُنِ وَٱلسِّنَّ بِٱلسِّنِّ وَٱلْجُرُوحَ قِصَاصٌ ۚ
فَمَن تَصَدَّقَ بِهِۦ فَهُوَ كَفَّارَةٌ لَّهُۥ ۚ وَمَن لَّمْ يَحْكُم
بِمَآ أَنزَلَ ٱللَّهُ فَأُو۟لَـٰٓئِكَ هُمُ ٱلظَّـٰلِمُونَ ﴿45﴾
وَقَفَّيْنَا عَلَىٰٓ ءَاثَـٰرِهِم بِعِيسَى ٱبْنِ مَرْيَمَ
مُصَدِّقًا لِّمَا بَيْنَ يَدَيْهِ مِنَ ٱلتَّوْرَىٰةِ ۖ وَءَاتَيْنَـٰهُ
ٱلْإِنجِيلَ فِيهِ هُدًى وَنُورٌ وَمُصَدِّقًا لِّمَا بَيْنَ
يَدَيْهِ مِنَ ٱلتَّوْرَىٰةِ وَهُدًى وَمَوْعِظَةً
لِّلْمُتَّقِينَ ﴿46﴾
وَلْيَحْكُمْ أَهْلُ ٱلْإِنجِيلِ بِمَآ أَنزَلَ ٱللَّهُ فِيهِ ۚ
وَمَن لَّمْ يَحْكُم بِمَآ أَنزَلَ ٱللَّهُ فَأُو۟لَـٰٓئِكَ هُمُ
ٱلْفَـٰسِقُونَ ﴿47﴾

وَاَنۡزَلۡنَاۤ اِلَيۡكَ الۡكِتٰبَ بِالۡحَـقِّ مُصَدِّقًا لِّمَا بَيۡنَ
يَدَيۡهِ مِنَ الۡكِتٰبِ وَمُهَيۡمِنًا عَلَيۡهِ فَاحۡكُمۡ
بَيۡنَهُمۡ بِمَاۤ اَنۡزَلَ اللّٰهُ وَلَا تَتَّبِعۡ اَهۡوَآءَهُمۡ عَمَّا
جَآءَكَ مِنَ الۡحَـقِّ‌ؕ لِكُلٍّ جَعَلۡنَا مِنۡكُمۡ شِرۡعَةً
وَّمِنۡهَاجًا‌ ؕ وَلَوۡ شَآءَ اللّٰهُ لَجَـعَلَـكُمۡ اُمَّةً وَّاحِدَةً
وَّلٰـكِنۡ لِّيَبۡلُوَكُمۡ فِىۡ مَاۤ اٰتٰٮكُمۡ‌ فَاسۡتَبِقُوا
الۡخَيۡرٰتِ‌ ؕ اِلَى اللّٰهِ مَرۡجِعُكُمۡ جَمِيۡعًا فَيُنَبِّئُكُمۡ
بِمَا كُنۡتُمۡ فِيۡهِ تَخۡتَلِفُوۡنَ ۙ‏ ﴿48﴾

وَاَنِ احۡكُمۡ بَيۡنَهُمۡ بِمَاۤ اَنۡزَلَ اللّٰهُ وَلَا تَتَّبِعۡ
اَهۡوَآءَهُمۡ وَاحۡذَرۡهُمۡ اَنۡ يَّفۡتِنُوۡكَ عَنۡۢ بَعۡضِ
مَاۤ اَنۡزَلَ اللّٰهُ اِلَيۡكَ‌ؕ فَاِنۡ تَوَلَّوۡا فَاعۡلَمۡ اَنَّمَا
يُرِيۡدُ اللّٰهُ اَنۡ يُّصِيۡبَهُمۡ بِبَعۡضِ ذُنُوۡبِهِمۡ‌ ؕ وَاِنَّ
كَثِيۡرًا مِّنَ النَّاسِ لَفٰسِقُوۡنَ‏ ﴿49﴾

اَفَحُكۡمَ الۡجَـاهِلِيَّةِ يَبۡغُوۡنَ‌ ؕ وَمَنۡ اَحۡسَنُ مِنَ اللّٰهِ
حُكۡمًا لِّقَوۡمٍ يُّوۡقِنُوۡنَ ۚ ﴿50﴾ ع 7 7 11

(48) ఓ ప్రవక్తా! మేము నీ వద్దకు పంపిన ఈ గ్రంథం సత్యాన్ని తీసుకొని వచ్చింది. తన కాలంలో ఉన్నటువంటి “అల్ కితాబ్”లోని భాగాలను అది ధ్రువీకరిస్తుంది, పరిరక్షిస్తుంది. కనుక నీవు అల్లాహ్ పంపిన చట్టం ప్రకారం ప్రజల వ్యవహారాలను పరిష్కరించు. నీ వద్దకు వచ్చిన సత్యానికి విముఖుడవై వారి వాంఛలను అనుసరించకు – మేము మీలోని ప్రతి ఒక్కరికీ ఒక షరీయత్తునూ, ఒక జీవిత విధానాన్నీ నిర్ణయించాము. మీ దేవుడు కోరుకున్నట్లయితే, మీ అందరినీ ఒకే ఒక సంఘంగా కూడా రూపొందించి ఉండేవాడు. కాని ఆయన మీకు ఇచ్చిన దాని విషయంలో మిమ్మల్ని పరీక్షించేందుకు ఈ విధంగా చేశాడు. కనుక సత్కార్యాలలో ఒకరినొకరు మించటానికి ప్రయత్నించండి. చివరకు అల్లాహ్ వద్దకే మీరంతా మరలవలసి ఉంది. అప్పుడు ఆయన మీరు విభేదాలు కలిగివున్న దాని అసలు యదార్థం ఏమిటో మీకు తెలుపుతాడు (49) కనుక ఓ ప్రవక్తా! నీవు అల్లాహ్ అవతరింపజేసిన శాసనం ప్రకారం ప్రజల వ్యవహారాలను పరిష్కరించు. వారి కోరికలను అనుసరించకు. మిమ్మల్ని వారు మోసంలో పడవేసి అల్లాహ్ మీ వద్దకు పంపిన ఉపదేశానికి రవ్వంత కూడా విముఖులను చెయ్యకుండా మీరు అప్రమత్తులై ఉండండి. వారు గనక దానికి విముఖులైతే, అల్లాహ్ వారు చేసిన కొన్ని పాపాలకు శాస్తిగా వారిని ఆపదలకు గురిచెయ్యాలన్న నిర్ణయానికే వచ్చాడు అని తెలుసుకోండి. వారిలోని చాలామంది అవిధేయులు అనేది వాస్తవం. (50) అజ్ఞాన కాలపు తీర్పు కావాలని కోరుకుంటున్నారా? కాని అల్లాహ్‌పై నమ్మకం కలవారి దృష్టిలో అల్లాహ్ కంటే మంచి తీర్పు చెయ్యగలవాడెవ్వడు?

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوا۟ لَا تَتَّخِذُوا۟ ٱلْيَهُودَ
وَٱلنَّصَٰرَىٰٓ أَوْلِيَآءَ ۘ بَعْضُهُمْ أَوْلِيَآءُ بَعْضٍ ۚ
وَمَن يَتَوَلَّهُم مِّنكُمْ فَإِنَّهُۥ مِنْهُمْ ۗ إِنَّ ٱللَّهَ لَا
يَهْدِى ٱلْقَوْمَ ٱلظَّٰلِمِينَ ﴿51﴾
فَتَرَى ٱلَّذِينَ فِى قُلُوبِهِم مَّرَضٌ يُسَٰرِعُونَ
فِيهِمْ يَقُولُونَ نَخْشَىٰٓ أَن تُصِيبَنَا دَآئِرَةٌ ۚ
فَعَسَى ٱللَّهُ أَن يَأْتِىَ بِٱلْفَتْحِ أَوْ أَمْرٍ مِّنْ عِندِهِۦ
فَيُصْبِحُوا۟ عَلَىٰ مَآ أَسَرُّوا۟ فِىٓ أَنفُسِهِمْ
نَٰدِمِينَ ۚ ﴿52﴾

(51) ఓ విశ్వాసులారా! యూదులనూ, క్రైస్తవులనూ మీ మిత్రులుగా చేసుకోకండి. వారు తమలో తామే ఒకరికొకరు మిత్రులు. మీలో ఎవరైనా వారిని తన మిత్రులుగా స్వీకరిస్తే అతడు కూడా వారిలో ఒకడుగా పరిగణింపబడతాడు. నిశ్చయంగా అల్లాహ్ దుర్మార్గులను తన రుజుమార్గానికి దూరం చేస్తాడు.
(52) మనసులలో కపట రోగం ఉన్నవారు వారితోనే ఎక్కువగా కార్యకలాపాలు సాగిస్తూ తిరగటం నీవు చూస్తావు. వారు, "మేము ఏదయినా ఆపదలో చిక్కుకుంటామేమో అనే భయం మాకు ఉంది" అని అంటారు. కాని అల్లాహ్ మీకు తిరుగులేని విజయాన్ని ప్రసాదించినప్పుడు లేదా తన తరఫు నుండి మరేదైనా విషయాన్ని బహిర్గతం చేసినప్పుడు, వారు తమ మనస్సులలో ఉంచిన కాపట్యానికి సిగ్గుపడతారు.

41 – 50 ఆయత్‌ల వివరణ :

ఆయత్‌ల మధ్య సంబంధం : వెనుకటి ఆయత్‌లలో ఆదమ్ కుమారుడు అసూయతో తన సోదరుణ్ని హతమార్చిన సంఘటన గురించి ఇదేవిధంగా మునాఫిఖులు, యూదులు ముస్లిముల పట్ల అసూయపడుతూ రసూలుల్లాహ్ మరియు ముస్లిములకు హాని కలగాలని, నాశనమవ్వాలని ప్రయత్నించేవారు, కుట్రపన్నే వారని వివరించబడింది. ఈ ఆయత్‌లలో అల్లాహ్‌తఆలా రసూలుల్లాహ్‌ను భయపడవద్దని, కలవరం చెందవద్దని ఆదేశిస్తూ అల్లాహ్‌తఆలా మీకు రక్షణ కల్పిస్తాడని వాళ్ళ కుట్రల నుండి మిమ్మల్ని రక్షిస్తాడని అభయం ప్రకటిస్తున్నాడు.

41వ వాక్యం : దైవధర్మ ప్రచారంలో నిమగ్నమయి ఉండేవారు. ప్రతి ప్రశ్నకూ సమాధానం ఇచ్చేవారు. ఇది చూసి యూదులు కపటాచారులు అనేక రకాలుగా కుట్రలు పన్నసాగారు. దీనిపట్ల ప్రవక్త (స) విచారిస్తూ ఉండేవారు. ఇక్కడ ప్రవక్త (స)కు ఓర్పు వహించమని, ధర్మసందేశ ప్రచారంలో నిమగ్నమయి ఉన్న మీకు విచారించవలసిన అవసరం ఎంతమాత్రం లేదని ఆదేశించబడింది. ముందు వాక్యాల్లో అవతరణ సందర్భం ఈ క్రింది హదీసుల ద్వారా విశదమవుతుంది. బరా బిన్ ఆజిబ్ (ర) ఇలా ఉల్లేఖిస్తున్నారు : ప్రవక్త (స) ముందుకు శిక్షించబడిన ఒక యూదుడు వచ్చాడు. అతన్ని ప్రవక్త (స) పిలిచి మీ గ్రంథంలో వ్యభిచారానికి ఈ శిక్షేకదా ఉంది? అని ప్రశ్నించారు. అతను అవునని సమాధానమిచ్చాడు. తరువాత వారి పండితులలో నుండి ఒకర్ని పిలిచి దేవుని సాక్షిగా వ్యభిచారానికి శిక్ష ఇదే కదా! అని ప్రశ్నించారు. 'లేదు' అని అతను సమాధానమిచ్చాడు. అసలు విషయం ఏమిటంటే తౌరాత్‌లో దీనికి రాళ్ళతో కొట్టి చంపాలనే ఉంది కాని మాలో పెద్దలు దీనికి పాల్పడితే అతన్ని విడిచిపెట్టడం జరుగుతుంది. బలహీనుల్ని శిక్షకు గురిచేస్తాం. ఆ తరువాత మేము అందరికీ ఒకే శిక్ష విధించాలని సంప్రదించి కొరడా దెబ్బలు కొట్టి అవమానపరచడంగా నిర్ణయించాము. ప్రవక్త (స) "ఓ అల్లాహ్! దేన్నయితే వారు నిరాకరించారో అందరికంటే

ముందు నేను నీ ఆదేశాన్ని పునరుద్ధరిస్తాను" అన్నారు. ఆ తరువాత అతనిపై రాళ్ళు రువ్వవలసిందిగా ఆదేశించారు. అతనిపై రాళ్ళు రువ్వడం జరిగింది. అప్పుడు ఈ వాక్యం అవతరించింది. (ముస్లిమ్)

44వ వాక్యం : ప్రవక్తలందరూ ఇస్లాం ధర్మాన్ని ఆచరించే వారని వివరించబడింది. ఆ ధర్మం వైపునకే ముహమ్మద్ (స) ఆహ్వానిస్తున్నారని వివరించబడింది. అంటే ప్రవక్తలందరి ధర్మం ఒక్కటే. ఇస్లాం ధర్మం ప్రధాన ఆదేశం, "ఒక్క దేవుణ్ణే ఆరాధించాలి, ఆయన ఆరాధనలో ఇతరులను సాటి కల్పించకూడదు." ప్రతి ప్రవక్తా అన్నిటికంటే ముందు దీన్ని గురించే ఆదేశించేవారు.

"మేము నీకు పూర్వం ఏ ప్రవక్తను పంపినా అతనికి వహీ ద్వారా 'నేను తప్ప దేవుడు లేడు. కనుక మీరు నాకే దాస్యం చేయండి' అనే విషయాన్నే తెలియజేశాము." (అంబియా - 25) ఖుర్ఆన్‌ని 'అద్దీన్' అని కూడా పిలువబడింది. (సూరె షూరా-13)

45వ వాక్యం : తౌరాత్‌లో ప్రాణానికి బదులు ప్రాణం, గాయానికి బదులు గాయం గురించి ఆదేశించబడింది. మరియు యూదుల ఒక తెగ మరొక తెగకు వ్యతిరేకంగా ప్రవర్తించడం ఇంకా తన తెగ హత్యకు బదులు ఇతరులకు రెండింతలు పరిహారం నిర్ణయించటం. ఇది ఎంతమాత్రం ధర్మసమ్మతం కాదు. వీరు దైవాదేశాలకు వ్యతిరేకంగా అత్యాచారానికి పాల్పడ్డారు. మానవుడు దైవాదేశాలను పాటించాలి. ఇదేవిధంగా జీవితంలో ధర్మంగా వ్యవహరించాలి. అతన్నుండే మార్గదర్శకం పొందాలి. ఒకవేళ దైవాదేశాలను వ్యతిరేకిస్తే దైవాగ్రహానికి గురవుతాడు. ఇలాంటి వాళ్ళ గురించి అల్లాహ్ ఈ మూడు పదాలనూ ఉపయోగించాడు. మరియు తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేసాడు. దీని తరువాత కూడా మానవుడు తన సొంత శాసనాలపై లేదా మనోవాంఛలపై అమలుచేస్తే వాటికి ప్రాధాన్యతనిస్తే ఇంతకన్నా దురదృష్టం ఉండదు. (అహ్సనుల్ బయాన్)

46వ వాక్యం : తౌరాత్ ఆదేశాల తరువాత ఇప్పుడు ఇంజీల్ ఆదేశాల గురించి ప్రస్తావించబడుతుంది. అల్లాహ్‌తఆలా మూసా తరువాత బనీ ఇస్రాయీల్ మార్గదర్శకత్వానికి చాలామంది ప్రవక్తలను పంపాడు. వీరందరి తర్వాత ఈసా (అ)ని పంపించాడు. ఇతనికి అల్లాహ్ ఇంజీల్ ప్రసాదించాడు. ఈయన తౌరాత్‌ను ధృవీకరించారు. దీని ఆదేశాలను ఇంజీల్ ఆదేశాల ద్వారా రద్దు చేసారు.

47వ వాక్యం : గ్రంథ ప్రజలకు ప్రవక్త (స) కన్నా ముందు ఆదేశించడం జరిగింది. ప్రవక్త (స) ప్రభవించిన తరువాత ఈ ఆదేశం రద్దయిపోయింది. ఇంకా మానవులందరినీ కేవలం ప్రవక్తనే విశ్వసించాలని, ఇంకా ఖుర్ఆన్‌ను చివరి మాటగా ఆదేశించబడింది. ఈ ఆయత్‌లో అల్లాహ్ ఆజ్ఞ ప్రకారం తీర్పు చేయనివారిని ఫాసిఖ్ అని పేర్కొనటం జరిగింది. అంటే ఇలాంటి వారు తమ ప్రభువు దైవాజ్ఞపాలన, సత్యమార్గాన్ని త్యజించి అపమార్గాన్ని అనుసరిస్తారు.

48వ వాక్యం : ఖుర్ఆన్ సత్యమైనది, సత్యాన్ని ధృవీకరించేది :

పైన మూసా (అ) పై అవతరించబడిన తౌరాత్‌ను గురించి వివరించటం జరిగింది. ఎందుకంటే అప్పుడు అది పవిత్రంగా ఉండేది. ఇంకా దాన్ని అనుసరించాలని దైవాజ్ఞ ఉండేది. ఆ తరువాత ఇంజీల్ గురించి వివరించబడింది. దాని గొప్పతనాన్ని గురించి పేర్కొనబడింది. ఇప్పుడు ఖుర్ఆన్ గురించి పేర్కొనబడింది. మేము నీపై యదార్థంగా ఖుర్ఆన్‌ని అవతరింపజేసాము. ఇది సత్యమైనది మరియు ఎలాంటి సంకోచం లేనటువంటిది. ఇంకా ఇది వెనుకటి గ్రంథాలను ధృవీకరిస్తుంది. వీటిలో ఖుర్ఆన్ గురించి, ప్రవక్త (స) గురించి శుభవార్తలు ఉన్నాయి. శుభవార్తల ప్రకారం అవతరించినందువల్ల దాని ధృవీకరణ మరింత అధికమయ్యింది. ప్రజలు నిష్పక్షపాతంగా ఆలోచిస్తే ఈ విషయాలన్నీ విశదమవుతాయి. దీనివల్ల దైవ భక్తుల్లో విశ్వాసం అధికం కాసాగింది. ప్రాచీన పండితులు వారి ముందు దీన్ని పఠించి వినిపిస్తే వెంటనే సాష్టాంగపడి ఇలా అంటారు. "మా ప్రభువు పరిశుద్ధుడు, నిశ్చయంగా మా

ప్రభువు వాగ్దానం నెరవేరితీరుతుంది. అంటే అంతకు పూర్వం వచ్చిన ప్రవక్తల ద్వారా ప్రవక్త (స) గురించి ఇచ్చిన శుభవార్తలను తప్పకుండా నెరవేర్చును.”

ఇతర గ్రంథాల విషయంలో ఖుర్ఆన్ నిజాయితి :

ఖుర్ఆన్ ఇతర గ్రంథాలను సత్యమని ధృవీకరిస్తుంది. మరియు ఇది ఇతర గ్రంథాల విషయాలన్నీ సంక్షిప్తంగా ఉన్న గ్రంథం. ఇది సమర్థించినవే సత్యమయినవి. దీనికి వ్యతిరేకమయినవి రద్దు చేయబడేవే. ఖుర్ఆన్ గ్రంథం అందరికొరకు సాక్షిగా ఉంది. ఇది పవిత్రమైన చివరి గ్రంథం మరియు ఇది చివరి ప్రవక్తపై అవతరించబడింది. అన్ని గ్రంథాల కంటే పవిత్రమైనది. భక్తిపూరితమైనది. ఇందులో ఇతర గ్రంథాల గొప్పతనాలు ఉన్నాయి. ఇందులో ఇతర గ్రంథాలలో లేని ప్రత్యేకతలు ఉన్నాయి. అందువల్లనే ఇది ఇతర గ్రంథాలపై సాక్షిగా పరిగణించబడుతుంది. దీని రక్షణా బాధ్యతలు అల్లాహ్ తీసుకున్నాడు. “ఈ జ్ఞాపికను మేము అవతరింపజేసాము. స్వయంగా మేమే దానిని కాపాడుకుంటాము.” (అల్ హిజ్ర్ – 9)

ప్రాపంచిక వ్యవహారాలను ఖుర్ఆన్ ద్వారా పరిష్కరించాలి :

ఇంకా ఇలా ఆజ్ఞాపించబడింది : “ఓ ముహమ్మద్ (స)! ప్రజల్లో ఎవరైనాసరే వారి సమస్యలను అల్లాహ్ అవతరింపజేసిన ఆదేశాల కనుగుణంగా ఇతర రద్దు చేయని గ్రంథాల ఆదేశాల కనుగుణంగా పరిష్కరించండి.” (ఇబ్నె జరీర్) ఇంకా వారి మనోవాంఛల్ని అనుసరించకుండా వారసత్వంగా కల్పించుకున్న శాసనాలను అనుసరించకూడదని ఆదేశించబడినది. ఇంకా “మేము ప్రతి ఒక్కరికీ ఒక ఆచరణ పద్ధతిని ఏర్పాటు చేసామని తెలియజేయబడింది. (ఇబ్నె అబ్బాస్ –రజి) అంటే మార్గం మరియు సాంప్రదాయం అంటే సులభమైన మార్గం అని అర్థం.

ప్రవక్తలందరి ధర్మం ఒక్కటే, షరీఅత్‌లు మాత్రం వేరు వేరు :

ఈ ఆయత్‌లో అల్లాహ్ వివిధ మతాలకు చెందిన జాతుల గురించి పేర్కొన్నాడు. తన ప్రవక్తలను పంపి వారికి వివిధ రకాలకు చెందిన సాంప్రదాయాలను ప్రసాదించాడు. అంటే వారి సాంప్రదాయాలు వేరు వేరుగా ఉండేవి. కాని దేవుని ఏకత్వం విషయంలో అందరూ ఒక్కటే, మేమందరము సోదరుల్లాంటి వాళ్ళం, మా ధర్మం ఒక్కటే అని ప్రవక్త (స) అన్నారు. ప్రతి ప్రవక్త దేవుని ఏకత్వం (తౌహీద్) ప్రసాదించి పంపబడ్డాడు. ఇంకా ప్రతి గ్రంథంలో ఏకత్వం (తౌహీద్) గురించి ఉంది.

చిట్టచివరగా వాటన్నిటి సారాంశాన్ని చివరి షరీఅత్‌గా ముహమ్మద్ (స)కు ప్రసాదించాడు. ప్రవక్త (స)ను అంతిమ దైవప్రవక్తగా నియమించాడు. మిమ్మల్ని తమ ఆదేశాల ద్వారా పరీక్షించటానికే అల్లాహ్‌తఆలా భిన్నమైన సాంప్రదాయాలు ప్రసాదించాడు. ఇంకా అల్లాహ్ సత్కార్యాలలో పరస్పరం మించిపోవాలని ఆదేశించాడు. సత్కార్యం అంటే అతని మార్గాన్ని అతను ప్రసాదించిన సాంప్రదాయాన్ని అనుసరించటం, ఇంకా అల్లాహ్ చివరి గ్రంథాన్ని అంటే ఖుర్ఆన్‌ని విశ్వసించటం. ఇంకా తీర్పుదినం నాడు అల్లాహ్ సన్నిధిలో హాజరవ్వాలని అక్కడ మీ భేదాభిప్రాయాలన్నీ తేటతెల్లమవుతాయని తెలిపాడు. సత్యవంతులకు ప్రతిఫలం ప్రసాదిస్తాడని, అసత్యవంతులకు, సత్య తిరస్కారులకు సాక్ష్యాధారాలు స్వీకరించిన వారిని కఠిన శిక్షకు గురిచేస్తాడని తెలిపాడు.

49వ వాక్యం : మరోసారి అల్లాహ్ ఆదేశాల కనుగుణంగా తీర్పు చెయ్యాలని నొక్కి చెప్పబడింది. ప్రజల మనోవాంఛల్ని అనుసరించవద్దని హెచ్చరించబడింది. శత్రువుల పట్ల అప్రమత్తంగా ఉండమని, వారి నుండి మోసానికి గురి కాకూడదని హెచ్చరించబడింది. అటు తర్వాత వారు అల్లాహ్‌ను, అతని ప్రవక్తను తిరస్కరిస్తే వారు శిక్షకు గురయ్యేవారని తెలుసుకోండి. వారి పాపాల ద్వారా అల్లాహ్‌తఆలా వారిని మార్గభ్రష్టులుగా చేస్తాడు. చాలామంది

https://teluguislam.net/quran/

وَيَقُوْلُ الَّذِيْنَ اٰمَنُوْٓا اَهٰٓؤُلَآءِ الَّذِيْنَ اَقْسَمُوْا
بِاللّٰهِ جَهْدَ اَيْمَانِهِمْ ۙ اِنَّهُمْ لَمَعَكُمْ ۭ حَبِطَتْ
اَعْمَالُهُمْ فَاَصْبَحُوْا خٰسِرِيْنَ ﴿53﴾
يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا مَنْ يَّرْتَدَّ مِنْكُمْ عَنْ دِيْنِهٖ
فَسَوْفَ يَاْتِي اللّٰهُ بِقَوْمٍ يُّحِبُّهُمْ وَيُحِبُّوْنَهٗٓ ۙ اَذِلَّةٍ
عَلَى الْمُؤْمِنِيْنَ اَعِزَّةٍ عَلَى الْكٰفِرِيْنَ ۡ يُجَاهِدُوْنَ
فِيْ سَبِيْلِ اللّٰهِ وَلَا يَخَافُوْنَ لَوْمَةَ لَآئِمٍ ۭ ذٰلِكَ
فَضْلُ اللّٰهِ يُؤْتِيْهِ مَنْ يَّشَآءُ ۭ وَاللّٰهُ وَاسِعٌ
عَلِيْمٌ ﴿54﴾
اِنَّمَا وَلِيُّكُمُ اللّٰهُ وَرَسُوْلُهٗ وَالَّذِيْنَ اٰمَنُوا الَّذِيْنَ
يُقِيْمُوْنَ الصَّلٰوةَ وَيُؤْتُوْنَ الزَّكٰوةَ وَهُمْ رٰكِعُوْنَ ﴿55﴾
وَمَنْ يَّتَوَلَّ اللّٰهَ وَرَسُوْلَهٗ وَالَّذِيْنَ اٰمَنُوْا فَاِنَّ
حِزْبَ اللّٰهِ هُمُ الْغٰلِبُوْنَ ﴿56﴾ ع 8 6 12
يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا لَا تَتَّخِذُوا الَّذِيْنَ اتَّخَذُوْا
دِيْنَكُمْ هُزُوًا وَّلَعِبًا مِّنَ الَّذِيْنَ اُوْتُوا الْكِتٰبَ
مِنْ قَبْلِكُمْ وَالْكُفَّارَ اَوْلِيَآءَ ۚ وَاتَّقُوا اللّٰهَ اِنْ
كُنْتُمْ مُّؤْمِنِيْنَ ﴿57﴾

(53) అప్పుడు విశ్వాసులు ఇలా అంటారు : "మేము మీతోనే ఉన్నాము అని అల్లాహ్‌పై ప్రమాణాలు చేస్తూ ఉండేవారు వీరేనా?" – వారు చేసిన పనులన్నీ వృధా అయ్యాయి. చివరకు వారికి అపజయం, ఆశాభంగమే మిగిలింది. (54) ఓ విశ్వాసులారా! మీలో ఎవరైనా తమ ధర్మం నుండి వెనుతిరిగితే ఎంతోమందిని అల్లాహ్ సృష్టిస్తాడు. అల్లాహ్ వారిని ప్రేమిస్తాడు. వారు అల్లాహ్‌ను ప్రేమిస్తారు. వారు విశ్వాసులపట్ల మృదువుగానూ, అవిశ్వాసులపట్ల కఠినంగానూ ప్రవర్తిస్తారు. అల్లాహ్ మార్గంలో అవిశ్రాంత కృషి చేస్తారు. నిందించే వారి నిందలకు వారు భయపడరు. ఇది అల్లాహ్ అనుగ్రహం. ఆయన దానిని తాను కోరిన వారికి ప్రసాదిస్తాడు. ఆయన అపారమైన సాధనసంపత్తిని కలిగివున్నాడు, సర్వమూ తెలిసినవాడు. (55) వాస్తవానికి మీ మిత్రులు కేవలం అల్లాహ్, అతని ప్రవక్త, నమాజును స్థాపించే జకాత్ ఇచ్చే, అల్లాహ్ కొరకు రుకూ చేసే విశ్వాసులు మాత్రమే. (56) అల్లాహ్‌నూ, విశ్వాసులనూ తమ మిత్రులుగా స్వీకరించేవారు, అల్లాహ్ పక్షమే ఆధిక్యం వహిస్తుందని తెలుసుకోవాలి. (57) ఓ విశ్వాసులారా! మీకు పూర్వపు గ్రంథ ప్రజలలో మీ ధర్మాన్ని పరిహాసంగా, ఒక వినోద వస్తువుగా పరిగణించిన వారినీ, ఇతర అవిశ్వాసులనూ మీ మిత్రులుగా, సహచరులుగా చేసుకోకండి. మీరు గనక విశ్వాసులే అయితే అల్లాహ్‌కు భయపడండి.

అల్లాహ్ ఆదేశాలను తిరస్కరిస్తున్నారు. అల్లాహ్‌ను, సత్యాన్ని ధిక్కరిస్తున్నారు. చాలామంది మీరు ఎంత ప్రయత్నించినా విశ్వసించేవారు కారు. ఒకవేళ మీరు అధిక సంఖ్యాకులను అనుసరిస్తే వారు మిమ్మల్ని మార్గభ్రష్టులుగా చేసివేస్తారు.

50వ వాక్యం : అల్లాహ్ ఆదేశం మార్చనలవి కానిది. అది సకల శుభాల సరోవరం. వీళ్ళు తమ మనోవాంఛల్ని, తమ ఊహలను ఎలాంటి ఆధారాలు లేకపోయినా అనుసరిస్తున్నారు. ధర్మపరాయణులు, న్యాయశీలురు అల్లాహ్ ఆదేశాలకన్నా ఎక్కువగా ప్రాధాన్యత మరే దానికీ ఇవ్వరు. అల్లాహ్‌తఆలా తన సృష్టితాలపై కన్నతల్లికన్నా అధికంగా దయగలవాడు. ఎందుకంటే అల్లాహ్‌తఆలా ప్రతి వస్తువు యొక్క సృష్టికర్త, ప్రతి విషయంపై శక్తి గలవాడు. మరియు ప్రతి విషయంలో న్యాయంగా ధర్మంగా వ్యవహరిస్తాడు. (ఇబ్నె కసీర్).

(58) మీరు నమాజు కొరకు పిలిస్తే, దానిని వారు పరిహసించి వినోదిస్తారు. కారణం వారికి బుద్ధి లేకపోవటమే. (59) వారితో ఇలా అను : "ఓ గ్రంథ ప్రజలారా! మీరు మాపై కినుక వహించటానికి కారణం మేము అల్లాహ్‌నూ మా వైపునకు అవతరించిన, మాకు పూర్వం కూడా అవతరించిన ధర్మోపదేశాన్ని విశ్వసించామనే విషయమూ ఇంకా మీలో చాలామంది అవిధేయులు ఉన్నారనే విషయమూ తప్ప ఇంకేముంటుంది?"

(60) ఇంకా ఇలా పలుకు : "అల్లాహ్ వద్ద ఎవరి ముగింపు అవిధేయుల ముగింపుకంటే హీనతరంగా ఉంటుందో వారిని గురించి తెలియజేయనా? వారు అల్లాహ్ శాపగ్రస్తులు. వారిపై ఆయన ఆగ్రహం విరుచుకుపడింది. వారు కోతులుగా, పందులుగా చెయ్యబడ్డారు. వారు తాగూత్ దాస్యం చేశారు. వారు ఎంతో అసహ్యకర స్థితిలో ఉన్నారు. వారు రుజుమార్గం తప్పి చాలా దూరం పోయారు."

(61) వారు మీ వద్దకు వచ్చినప్పుడు, "మేము విశ్వసించాము" అని అంటారు. కాని వాస్తవానికి వారు అవిశ్వాసాన్ని కొని తెచ్చుకున్నారు. అవిశ్వాసాన్నే మోసుకుని తిరిగిపోయారు. వారు తమ హృదయాలలో ఏమి దాచివుంచారో అల్లాహ్‌కు బాగా తెలుసు. (62) వారిలో చాలామంది పాప కార్యాలలో, హింసా దౌర్జన్యాలలో చురుకుగా పాల్గొనటాన్నీ, అధర్మ సొమ్మును తినటాన్నీ నీవు చూస్తావు. వారు చేసే ఈ పాప కార్యాలు మహా చెడ్డవి. (63) వారి పండితులూ, మత గురువులూ తప్పుడు మాటలు పలక్కుండా, అధర్మ సంపాదన తినకుండా వారిని ఎందుకు నిరోధించరు? నిశ్చయంగా వారు చేస్తున్నది మహా చెడ్డపని.

وَاِذَا نَادَيۡتُمۡ اِلَى الصَّلٰوةِ اتَّخَذُوۡهَا هُزُوًا
وَّلَعِبًا ؕ ذٰلِكَ بِاَنَّهُمۡ قَوۡمٌ لَّا يَعۡقِلُوۡنَ ﴿58﴾
قُلۡ يٰۤاَهۡلَ الۡكِتٰبِ هَلۡ تَنۡقِمُوۡنَ مِنَّاۤ اِلَّاۤ اَنۡ
اٰمَنَّا بِاللّٰهِ وَمَاۤ اُنۡزِلَ اِلَيۡنَا وَمَاۤ اُنۡزِلَ مِنۡ قَبۡلُ ۙ
وَاَنَّ اَكۡثَرَكُمۡ فٰسِقُوۡنَ ﴿59﴾

قُلۡ هَلۡ اُنَبِّئُكُمۡ بِشَرٍّ مِّنۡ ذٰلِكَ مَثُوۡبَةً عِنۡدَ
اللّٰهِ ؕ مَنۡ لَّعَنَهُ اللّٰهُ وَغَضِبَ عَلَيۡهِ وَجَعَلَ
مِنۡهُمُ الۡقِرَدَةَ وَالۡخَنَازِيۡرَ وَعَبَدَ الطَّاغُوۡتَ ؕ
اُولٰۤـئِكَ شَرٌّ مَّكَانًا وَّاَضَلُّ عَنۡ سَوَآءِ
السَّبِيۡلِ ﴿60﴾
وَاِذَا جَآءُوۡكُمۡ قَالُوۡۤا اٰمَنَّا وَقَدْ دَّخَلُوۡا بِالۡكُفۡرِ
وَهُمۡ قَدۡ خَرَجُوۡا بِهٖ ؕ وَاللّٰهُ اَعۡلَمُ بِمَا كَانُوۡا
يَكۡتُمُوۡنَ ﴿61﴾
وَتَرٰى كَثِيۡرًا مِّنۡهُمۡ يُسَارِعُوۡنَ فِى الۡاِثۡمِ
وَالۡعُدۡوَانِ وَاَكۡلِهِمُ السُّحۡتَ ؕ لَبِئۡسَ مَا كَانُوۡا
يَعۡمَلُوۡنَ ﴿62﴾
لَوۡلَا يَنۡهٰٮهُمُ الرَّبّٰنِيُّوۡنَ وَالۡاَحۡبَارُ عَنۡ قَوۡلِهِمُ
الۡاِثۡمَ وَاَكۡلِهِمُ السُّحۡتَ ؕ لَبِئۡسَ مَا كَانُوۡا
يَصۡنَعُوۡنَ ﴿63﴾

وَقَالَتِ الْيَهُودُ يَدُ اللَّهِ مَغْلُولَةٌ ۚ غُلَّتْ أَيْدِيهِمْ
وَلُعِنُوا بِمَا قَالُوا ۘ بَلْ يَدَاهُ مَبْسُوطَتَانِ يُنْفِقُ
كَيْفَ يَشَاءُ ۚ وَلَيَزِيدَنَّ كَثِيرًا مِنْهُمْ مَا أُنْزِلَ
إِلَيْكَ مِنْ رَبِّكَ طُغْيَانًا وَكُفْرًا ۚ وَأَلْقَيْنَا
بَيْنَهُمُ الْعَدَاوَةَ وَالْبَغْضَاءَ إِلَىٰ يَوْمِ الْقِيَامَةِ ۚ
كُلَّمَا أَوْقَدُوا نَارًا لِلْحَرْبِ أَطْفَأَهَا اللَّهُ ۚ
وَيَسْعَوْنَ فِي الْأَرْضِ فَسَادًا ۚ وَاللَّهُ لَا يُحِبُّ
الْمُفْسِدِينَ ﴿64﴾

وَلَوْ أَنَّ أَهْلَ الْكِتَابِ آمَنُوا وَاتَّقَوْا لَكَفَّرْنَا
عَنْهُمْ سَيِّئَاتِهِمْ وَلَأَدْخَلْنَاهُمْ جَنَّاتِ ﴿65﴾

وَلَوْ أَنَّهُمْ أَقَامُوا التَّوْرَاةَ وَالْإِنْجِيلَ وَمَا أُنْزِلَ
إِلَيْهِمْ مِنْ رَبِّهِمْ لَأَكَلُوا مِنْ فَوْقِهِمْ وَمِنْ
تَحْتِ أَرْجُلِهِمْ ۚ مِنْهُمْ أُمَّةٌ مُقْتَصِدَةٌ ۖ وَكَثِيرٌ
مِنْهُمْ سَاءَ مَا يَعْمَلُونَ ﴿66﴾ ع 8 / 7 / 17

(64) యూదులు ఇలా అంటారు : "అల్లాహ్ చేతులు బంధించబడివున్నాయి" అసలు బంధాలు వారి చేతులకే పడివున్నాయి. శాపం వారిపైనే పడింది – వారి వాగుడుకు ప్రతిఫలంగా. అల్లాహ్ చేతులు విశాలంగా ఉన్నాయి. తాను కోరిన ప్రకారం ఆయన ఖర్చు చేస్తాడు. వాస్తవం ఏమిటంటే, నీ ప్రభువు తరపు నుండి నీపై అవతరించిన గ్రంథం వారిలో చాలామంది తలబిరుసుతనమూ, అసత్యానుసరణకు పాల్పడటానికి కారణమయింది. మేము వారి మధ్య విరోధ విద్వేషాలు ప్రళయం వరకూ ఉండేలా చేశాము. వారు యుద్ధజ్వాలను ప్రజ్వలింప జేసినప్పుడల్లా, అల్లాహ్ దానిని ఆర్పుతాడు. వారు భూమిలో సంక్షోభాన్ని వ్యాపింపచెయ్యడానికి ప్రయత్నం చేస్తున్నారు. కాని అల్లాహ్ కల్లోలం సృష్టించేవారిని ఏమాత్రం ప్రేమించడు, (65) ఈ గ్రంథ ప్రజలు విశ్వసించి ఉంటే, అల్లాహ్‌పట్ల భయభక్తుల వైఖరిని అవలంబించి ఉంటే, మేము వారి పాపాలను వారినుండి పారద్రోలి ఉండేవారము. వారిని భోగభాగ్యాలతో నిండిన స్వర్గవనాలలో ప్రవేశింపజేసేవారము. (66) వారు తౌరాతునూ, ఇంజీలునూ, వారి ప్రభువు తరపు నుండి వారి వద్దకు పంపబడిన ఇతర గ్రంథాలనూ అనుసరించి ఉన్నట్లయితే ఎంతో బాగుండేది! ఆ విధంగా చేసివుంటే, వారికొరకు ఆహారం పైనుండి వర్షించి ఉండేది, క్రిందినుండి పొంగివుండేది. వారిలో కొందరు రుజువర్తనులు కూడా ఉన్నారు. అయితే అధికులు మాత్రం దుర్మార్గులు.

51 – 66 ఆయత్‌ల వివరణ :

ఆయత్‌ల మధ్య సంబంధం : వెనుకటి ఆయత్‌లలో యూదులు మరియు క్రైస్తవులు తౌరాత్ మరియు ఇంజీలు యొక్క బోధనలపై అమలుచేయడం మానివేసినందువల్ల వారు దుర్మార్గులని, అవిశ్వాసులని ఎవరైనాసరే అల్లాహ్ గ్రంథంపై అమలు చేయకుంటే వారు మార్గభ్రష్టులేనని వివరించబడింది. ఇప్పుడు ఈ వాక్యాల్లో ఇలాంటి వారితో స్నేహం చేయకూడదని బోధిస్తూ యూదుల పాపకార్యాలను పేర్కొనడం జరిగింది.

https://teluguislam.net/quran/

51వ వాక్యం : ఇబ్నె జరీర్, ఇబ్నె అబీ హాతిమ్ మరియు బైహఖీ మొదలైన వారు ఈ వాక్య అవతరణ సందర్భం గురించి ఇలా ఉల్లేఖిస్తున్నారు : "కొందరు యూదులకు ఉబాదా బిన్ సామిత్ అన్సారీ మరియు అబ్దుల్లాహ్ బిన్ అబీ సలూల్‌లతో మైత్రి ఉండేది. బద్ర్ మైదానంలో ప్రవక్త (స) మరియు ముస్లిములకు విజయం వరిస్తే యూదులు ఆగ్రహించారు. మరియు తమ అవినీతిని ప్రదర్శించారు. ఉబాదా బిన్ సామిత్ (ర) వారి ఈ పరిస్థితి చూసి తమ మిత్రులతో వేరయిపోయారు. అల్లాహ్ మరియు అతని ప్రవక్త (స) మరియు ముస్లిముల స్నేహాన్ని ప్రేమను స్వీకరించారు.

కాని అబ్దుల్లాహ్ బిన్ ఉబయ్ నిరాకరించాడు. ఈ సందర్భంగా ఈ ఆయత్ అవతరించింది. అల్లాహ్ ముస్లిములందరినీ యూదుల మరియు క్రైస్తవుల స్నేహం నుండి వారించాడు. వీరు ఇస్లాం మరియు ముస్లిముల శత్రువులు. దీని తరువాత ఎవరైనా వారితో స్నేహం చేస్తే వాళ్ళవారుగా పరిగణించబడతారు.

52వ వాక్యం : ఎవరి మనసులో కపటత్వం ఉంటుందో వారే యూదులతో, క్రైస్తవులతో స్నేహం చేస్తారు అని ప్రవక్తకు చెప్పబడింది. కొందరు వారిలో కలిసి పోవాలని కోరుతున్నారు. వాళ్లపై విజయం తర్వాత వాళ్ళపై శిస్తు విధించడం మంచిది. అప్పుడు ఆ కపటాచారులు చింతిస్తారు. అప్పుడు వాళ్ళ మనస్సులో ఉన్నది బయటపడుతుంది. అప్పుడు ముస్లింలందరూ వాళ్ళ సంగతంతా తెలుసుకుంటారు. కపటాచారులు మేము ముస్లిములతో ఉన్నాం అని ప్రమాణాలు చేసేవారు. ఆ తరువాత కపటాచారుల సత్కార్యాలన్నీ వృధా చేయబడ్డాయని అల్లాహ్ తెలియజేసాడు. వాళ్ళ ఇహలోకం పరలోకం రెండూ వృధా అయ్యాయి. మూడవ సూరా 28, 118 ఆయత్‌లలో ముస్లిమేతరులతో స్నేహం గురించి తెలియజేయబడింది. ఈ అంశాన్ని గురించి ఇంకా తెలుసుకోవడానికి ఈ రెండు ఆయత్‌ల వివరణ చదువుకుంటే మంచిది.

54వ వాక్యం : ప్రవక్త (స) మరణానంతరం కొన్ని అరబ్ తెగలు మార్గభ్రష్టులౌతారని అల్లాహ్‌కు తెలుసు. అందువల్లే ఈ ఆయత్‌ని అవతరింపజేసాడు అని ఖతాదా వివరణ ఇస్తున్నారు. ప్రవక్త (స) మరణానంతరం మక్కా, మదీనా, బహ్రైన్ తప్ప ఇతర అన్ని ప్రాంతాల నుండి ధర్మభ్రష్టతకు సంబంధించిన వార్తలు రాసాగాయి. "మేం నమాజ్ పాటిస్తాము కాని, జకాత్ చెల్లించం" అని అన్నారు. అప్పుడు అబూబకర్ (ర) ఇస్లాం నుండి దూరం అయిన వారితో పోరాడారు. అందువల్లే హజ్రత్ అలీ (ర), హసన్ (ర), జిహాక్ (రహ్మ) తదితరులు, "వారు అల్లాహ్‌ను ప్రేమిస్తారు మరియు అల్లాహ్ వారిని ప్రేమిస్తాడు అనే ఈ ఆయత్ అబూబకర్ మరియు అతని అనుచరులకు వర్తిస్తుందని" వ్యాఖ్యానించారు. (ఇబ్నెకసీర్)

55వ వాక్యం : పై వాక్యంలో తిరస్కారులతో స్నేహం నిషేధించబడింది. ఇప్పుడు ఈ వాక్యంలో యూదులతో స్నేహం చేయరాదని విశ్వాసులను మాత్రమే స్నేహితులుగా సహాయకులుగా చేసుకోవాలని ఆదేశించబడింది. (ఇబ్నె కసీర్)

ఈ వాక్యం విశ్వాసులనుద్దేశించి అవతరించబడింది. మరియు ఉబాదా బిన్ సామిత్ ఇంకా వారి మిత్రుల నుద్దేశించి అవతరించబడింది. వీరు ముహమ్మద్ (స) వద్దకు వెళ్ళి యూదుల స్నేహాన్ని త్యజించారు. విశ్వాసులతో స్నేహం చేసారు. ఇమామ్ అబూ జాఫర్‌ని "వలియ్యుకుమ్" అనగా అలీ కదా! అని ప్రశ్నించబడింది. దానికి ఆయన అలీ కూడా విశ్వాసుల్లోనివారే కదా? అని సమాధానమిచ్చారు. ఇంకా "ఇఖామతుస్సలాహ్" గురించి ఇది మునాఫిఖుల నుద్దేశించి ఉందని అన్నారు. (కబీర్)

55, 56వ వాక్యాలు : షియా తెగవారు ఈ రెండు వాక్యాలను అలీ నుద్దేశించినవని అంటారు. కాని ఈ వాక్యం ఉబాదా బిన్ సామిత్ మరియు అతని మిత్రుల నుద్దేశించి అవతరించబడింది. అలీ కూడా వారిలోని వారే.

ఈ ఆయత్ కేవలం అలీని ఉద్దేశించి అవతరించింది కాదు, వలీ అంటే స్నేహితుడు మరియు సహాయకుడు అని అర్థం. ఇమామ్ రాజీ 8 సాక్ష్యాధారాల ఆధారంగా మొదటి వివరణ మాత్రమే సరైనదని చెప్పారు. (కబీర్)

58వ వాక్యం : ఈ వాక్యంలో తిరస్కారులు, అవిశ్వాసులు ఇస్లాంకు వ్యతిరేకంగా అపహాస్యం చేయటాన్ని గురించి వివరించబడింది. నమాజ్ కొరకు అజాన్ పిలుపు విని అలాగే కేకలు వేసి అపహాస్యం చేసేవారు. దీన్ని గురించి అహ్మద్ ముహమ్మద్ జరీర్ అవిశ్వాసుల సంఘటనలు పేర్కొన్నారు. ఎవరైతే అజాన్‌ని ఎగతాళి చేసారో అల్లాహ్ పట్టులో ఇరుక్కున్నారు. ఎందుకంటే ఇవి షైతాన్ గుణాలు.

59వ వాక్యం : ఖుర్ఆన్ వెనుకటి దైవగ్రంథాలన్నింటినీ ధృవీకరిస్తున్నప్పటికీ, అందరి ధర్మమైన ఇస్లాం వైపునకే ఆహ్వానిస్తున్నప్పటికీ దాన్ని మీరు ఎందుకు తిరస్కరిస్తున్నారు. ఇంతకీ ఖుర్ఆన్‌ని అనుసరించేవారి తప్పేమిటి? వాళ్ళ పొరపాటు కేవలం అల్లాహ్‌ను విశ్వసించటం, ఖుర్ఆన్‌తో పాటు మీ గ్రంథాలను కూడా దైవగ్రంథాలని విశ్వసించటం, ఇంకా మిమ్మల్ని తమ గ్రంథాలను అనుసరించమని అనడం – కేవలం ఇదేనా?

60వ వాక్యం : అల్లాహ్ శపించిన మరియు అతని ఆగ్రహానికి గురయిన వారే మహా పాపాత్ములు, కోతులుగా, పందులుగా మార్చబడిన వారే మార్గభ్రష్టులు. ఇది మా నడవడిక కాదు. వాళ్ళు మీ తాత ముత్తాతలే అనే విషయం మీకు బాగా తెలుసు.

61వ వాక్యం : మీ కపట మనస్తత్వమే మిమ్మల్ని రుజుమార్గం నుండి దూరం చేస్తుంది. వారు ప్రవక్తల సభల్లో వచ్చినపుడు తమ నోటితో 'మేము విశ్వసించాం' అని అంటారు. కాని వాస్తవం ఏమిటంటే వాళ్ళ మనస్సుల్లో తిరస్కార వైఖరి ఉంది. ప్రవక్త సభల నుండి తిరిగి వెళ్ళినప్పుడు కూడా తిరస్కార భావంతోనే వెళ్ళేవారు. అయితే వాళ్లు అల్లాహ్ నుండి మాత్రం తమ తిరస్కార భావాన్ని దాచలేరు.

62, 63వ వాక్యాలు : ఇందులో పండితులను, మేధావులను, ధర్మవేత్తలను నిందించడం జరిగింది. సామాన్య ప్రజలు పాపకార్యాల్లో, అధర్మ సంపాదనలో, అత్యాచారాల్లో ఉన్నా వీళ్ళు వారించేవారు కాదు. ఇలాంటి పరిస్థితుల్లో మీరు మౌనం వహించటం చాలా పెద్ద నేరం. దీనివల్ల మంచిని బోధించటం, చెడును నిర్మూలించటం అనే దానికి ఎంత ప్రాముఖ్యత ఉందో మరియు దాన్ని విడిచిపెట్టడం ఎంత పెద్ద నేరమో తెలుస్తుంది. హదీసుల్లో దీని ప్రాధాన్యత ఎక్కువగా వివరించబడింది. (అహ్సనుల్ బయాన్)

64వ వాక్యం : వాళ్ళపై ఆపదలు వచ్చినా, అనావృష్టి వచ్చినా నేటి ముస్లిముల్లా తిరస్కార భావంతో ప్రగల్భాలు పలికేవారు. ఇబ్నె అబ్బాస్ (రజి) ఇలా ఉల్లేఖిస్తున్నారు, ఒక యూదుడు "అల్లాహ్ పిసినారి" అని అన్నాడు. అప్పుడు ఈ ఆయత్ అవతరించింది. (ఇబ్నె జరీర్). అంటే "వాళ్ళ చేతులు కాల వాళ్ళు నాశనమవుగాక" ఇది వారి గురించి శాపం లాంటిది. (ఇబ్నె కసీర్). అంటే అల్లాహ్ అమితంగా ప్రసాదించేవాడు, విశాలహృదయుడు, భూమ్యాకాశాల ఖజానాలన్నీ ఆయన చేతుల్లోనే ఉన్నాయి. ఆయన తన ఇష్టం వచ్చినట్లు ఖర్చు చేస్తాడు. అబూహురైరా ఇలా ఉల్లేఖిస్తున్నారు. ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు – "అల్లాహ్ చేతులు నిండి ఉన్నాయి. అతను ఎంత ఖర్చు చేసినా తరగదు." (సహీహ్ బుఖారీ, ముస్లిమ్ – హ.నెం.6862)

ఖుర్ఆన్ మరియు హదీసుల్లో అల్లాహ్‌కు చేతులు ఉన్నాయి అని ఉంది. దీనిని అల్లాహ్ శక్తిగానో, మరోవిధంగానో వర్ణించి చెప్పటం తొలికాలపు సజ్జనుల విధానానికి వ్యతిరేకం. అహ్లె హదీసులు ఈ రకమయిన సూక్తులను, ప్రవక్త (స) ప్రవచనాలను యథాతథంగా విశ్వసిస్తారు. వాటికి భాష్యాలు చెప్పరు. దాని స్థితి గురించి అల్లాహ్‌పై వదలివేస్తారు. వాళ్ళు వాటిని సృష్టితాల ద్వారా పోల్చరు, అల్లాహ్‌తఆలాకు ఏదీ సాటిలేదు. ఇదేవిధంగా ఆయన గుణాలు కూడా. (వహీదీ)

يَٰٓأَيُّهَا ٱلرَّسُولُ بَلِّغْ مَآ أُنزِلَ إِلَيْكَ مِن رَّبِّكَ ۖ
وَإِن لَّمْ تَفْعَلْ فَمَا بَلَّغْتَ رِسَالَتَهُۥ ۚ وَٱللَّهُ
يَعْصِمُكَ مِنَ ٱلنَّاسِ ۗ إِنَّ ٱللَّهَ لَا يَهْدِى ٱلْقَوْمَ
ٱلْكَٰفِرِينَ ﴿67﴾
قُلْ يَٰٓأَهْلَ ٱلْكِتَٰبِ لَسْتُمْ عَلَىٰ شَىْءٍ حَتَّىٰ
تُقِيمُوا۟ ٱلتَّوْرَىٰةَ وَٱلْإِنجِيلَ وَمَآ أُنزِلَ إِلَيْكُم
مِّن رَّبِّكُمْ ۗ وَلَيَزِيدَنَّ كَثِيرًا مِّنْهُم مَّآ أُنزِلَ
إِلَيْكَ مِن رَّبِّكَ طُغْيَٰنًا وَكُفْرًا ۖ فَلَا تَأْسَ عَلَى
ٱلْقَوْمِ ٱلْكَٰفِرِينَ ﴿68﴾
إِنَّ ٱلَّذِينَ ءَامَنُوا۟ وَٱلَّذِينَ هَادُوا۟ وَٱلصَّٰبِـُٔونَ
وَٱلنَّصَٰرَىٰ مَنْ ءَامَنَ بِٱللَّهِ وَٱلْيَوْمِ ٱلْءَاخِرِ وَعَمِلَ
صَٰلِحًا فَلَا خَوْفٌ عَلَيْهِمْ وَلَا هُمْ يَحْزَنُونَ ﴿69﴾

(67) ఓ ప్రవక్తా! నీ ప్రభువు తరఫు నుండి నీపై అవతరించిన దానిని ప్రజలకు అందజెయ్యి. నీవు ఒకవేళ ఆ విధంగా చెయ్యకపోతే, ప్రవక్తగా నీవు నీ ధర్మాన్ని నిర్వహించనట్లే. ప్రజల బారినుండి అల్లాహ్ నిన్ను రక్షిస్తాడు. తిరస్కారులకు విజయం పొందే మార్గాన్ని ఎన్నటికీ చూపడు.
(68) ఓ ప్రవక్తా! ఇలా పలుకు : "గ్రంథ ప్రజలారా! మీరు తౌరాతునూ, ఇంజీలునూ, మీ ప్రభువు తరఫు నుండి మీ వైపునకు అవతరింపచెయ్యబడిన ఇతర గ్రంథాలనూ ప్రతిష్ఠించనంత వరకు, మీరు అసలు ఏ పునాదిపైనా లేనట్లే. నీపై అవతరింపచెయ్యబడిన ఈ ఫర్మానా వారిలోని అధికుల తలబిరుసుతనాన్నీ, తిరస్కారభావాన్నీ మరింత అధికం చేస్తుంది. తిరస్కరించేవారి గురించి నీవు విచారించకు.

(69) ముస్లిములైనా, యూదులైనా, సాబియీలైనా, క్రైస్తవులైనా, ఎవరైనాసరే – వారు గనక అల్లాహ్‌ను, తీర్పుదినాన్ని విశ్వసించి, సత్కార్యాలు చేస్తే నిస్సందేహంగా వారికి భయంకాని, చింతగాని కలిగే ఆస్కారం లేదు.

వాస్తవం ఏమిటంటే వీళ్ళు సాక్ష్యాధారాలు బహిర్గతం అయినా కేవలం అసూయ వల్ల ఆగ్రహం వల్ల ధనాకాంక్ష వల్లే ముహమ్మద్ (స) దైవదౌత్యాన్ని తిరస్కరిస్తున్నారు. అందువల్లే ఖుర్ఆన్ అవతరిస్తున్న కొద్దీ వీరి తిరస్కార వైఖరి అధికం కాసాగింది. ఖుర్ఆన్ వాళ్ళ మనస్సుల్లో ఉన్న కాపట్యాన్ని (అంటే వాళ్ళు తమ తిరస్కార వైఖరిలో అధిగమిస్తారని) బహిరంగపరిచింది.

అల్లాహ్‌తఆలా తరఫున వాళ్ళపై రెండవ శాపం ఏమిటంటే వాళ్ళు విభేదాలకు, తగాదాలకు, శత్రుత్వానికి గురయ్యారు. అందువల్లే ముస్లిములకు వ్యతిరేకంగా వారు ఎన్ని పన్నాగాలు పన్నినా వారి ప్రయత్నం ఫలించలేదు. అందువల్ల యూదులు ముస్లిములకు వ్యతిరేకంగా పన్నిన పన్నాగాలు, కుట్రలకు యుద్ధాల చరిత్రే సాక్ష్యం.

66వ వాక్యం : అంటే వాటిపై అమలు చేస్తారు. వాటిలో మార్పులు చేర్పులు చేయరు. ఇబ్ను అబ్బాస్ (రజి) ఇలా ఉల్లేఖిస్తున్నారు : 'వమా ఉంజిల' అంటే ఖుర్ఆనె మజీద్ అని అర్థం. (ఇబ్నె కసీర్). వనరుల సమృద్ధి అని అర్థం. అంటే పైనుండి వర్షం మరియు క్రింది నుండి ఫలాలు పప్పుధాన్యాలు పండటం. వారికి ఉపాధి సంపాదించడంలో ఎటువంటి ఆటంకం ఏర్పడదు (ఇబ్నె కసీర్). అంటే హెచ్చుతగ్గులు లేకుండా మధ్యస్థ మార్గాన్ని అవలంబించిన వారు అంటే ఇస్లాం స్వీకరించిన గ్రంథ ప్రజలు అని అర్థం. ఉదా ॥ అబ్దుల్లా బిన్ సలామ్ మరియు ఆయన సహచరులు (కబీర్). మిగతావారు విశ్వసించలేదు. (అహ్సనుల్ బయాన్).

لَقَدْ أَخَذْنَا مِيثَاقَ بَنِي إِسْرَاءِيلَ وَأَرْسَلْنَا إِلَيْهِمْ رُسُلًا ۖ كُلَّمَا جَاءَهُمْ رَسُولٌ بِمَا لَا تَهْوَىٰ أَنفُسُهُمْ فَرِيقًا كَذَّبُوا وَفَرِيقًا يَقْتُلُونَ ﴿70﴾

(70) మేము ఇస్రాయీలు సంతానం నుండి గట్టి ప్రమాణాన్ని తీసుకున్నాము. ఎంతోమంది ప్రవక్తలను వారివద్దకు పంపాము, కాని వారి మనోవాంఛలకు వ్యతిరేకమైన విషయాన్ని ఏ ప్రవక్త అయినా తెచ్చినప్పుడల్లా, కొందరిని అసత్యవాదులని తిరస్కరించారు. మరికొందరిని హత్యచేశారు.

وَحَسِبُوا أَلَّا تَكُونَ فِتْنَةٌ فَعَمُوا وَصَمُّوا ثُمَّ تَابَ اللَّهُ عَلَيْهِمْ ثُمَّ عَمُوا وَصَمُّوا كَثِيرٌ مِّنْهُمْ ۚ وَاللَّهُ بَصِيرٌ بِمَا يَعْمَلُونَ ﴿71﴾

(71) అలా చెయ్యటం వల్ల ఏ ఉపద్రవమూ సంభవించదని వారు భావించారు. కనుక వారు గ్రుడ్డివారు, చెవిటివారు అయ్యారు. ఆ తరువాత అల్లాహ్ వారిని క్షమించాడు. అయినప్పటికీ వారిలో చాలామంది మరింత గ్రుడ్డివారుగా, చెవిటివారుగా అవుతూ పోయారు. అల్లాహ్ వారి ఈ చేష్టలన్నింటినీ చూస్తూనే ఉన్నాడు.

لَقَدْ كَفَرَ الَّذِينَ قَالُوا إِنَّ اللَّهَ هُوَ الْمَسِيحُ ابْنُ مَرْيَمَ ۖ وَقَالَ الْمَسِيحُ يَا بَنِي إِسْرَاءِيلَ اعْبُدُوا اللَّهَ رَبِّي وَرَبَّكُمْ ۖ إِنَّهُ مَن يُشْرِكْ بِاللَّهِ فَقَدْ حَرَّمَ اللَّهُ عَلَيْهِ الْجَنَّةَ وَمَأْوَاهُ النَّارُ ۖ وَمَا لِلظَّالِمِينَ مِنْ أَنصَارٍ ﴿72﴾

(72) మర్యమ్ కుమారుడైన మసీహ్‌యే అల్లాహ్ అని అన్నవారు నిశ్చయంగా అవిశ్వాసానికి పాల్పడినట్లే. వాస్తవానికి మసీహ్ ఇలా అన్నాడు : "ఇస్రాయీలు వంశీయులారా! అల్లాహ్‌కు దాస్యం చెయ్యండి. ఆయన నాకూ ప్రభువే మీకూ ప్రభువే. ఇతరులను అల్లాహ్‌కు భాగస్వాములుగా చేసేవారికి అల్లాహ్ స్వర్గాన్ని నిషిద్ధం చేశాడు. వారి నివాసం నరకం. అటువంటి దుర్మార్గులకు సహాయం చేసేవాడెవడూ లేడు.

لَقَدْ كَفَرَ الَّذِينَ قَالُوا إِنَّ اللَّهَ ثَالِثُ ثَلَاثَةٍ ۘ وَمَا مِنْ إِلَٰهٍ إِلَّا إِلَٰهٌ وَاحِدٌ ۚ وَإِن لَّمْ يَنتَهُوا عَمَّا يَقُولُونَ لَيَمَسَّنَّ الَّذِينَ كَفَرُوا مِنْهُمْ عَذَابٌ أَلِيمٌ ﴿73﴾

(73) "అల్లాహ్ ముగ్గురిలో ఒకడు" అని అన్నవారు నిశ్చయంగా అవిశ్వాసానికి పాల్పడినవారు. వాస్తవంగా దేవుడు ఒక్కడే. మరొక దేవుడు లేడు. తమ ఈ మాటలను వారు గనుక మానుకోకపోతే, వారిలో అవిశ్వాసానికి పాల్పడిన వారికి వ్యథా భరితమైన శిక్షపడుతుంది.

اَفَلَا يَتُوْبُوْنَ اِلَى اللّٰهِ وَيَسْتَغْفِرُوْنَهٗ ؕ وَاللّٰهُ
غَفُوْرٌ رَّحِيْمٌ ﴿74﴾
مَا الْمَسِيْحُ ابْنُ مَرْيَمَ اِلَّا رَسُوْلٌ ۚ قَدْ خَلَتْ
مِنْ قَبْلِهِ الرُّسُلُ ؕ وَاُمُّهٗ صِدِّيْقَةٌ ؕ كَانَا يَاْكُلٰنِ
الطَّعَامَ ؕ اُنْظُرْ كَيْفَ نُبَيِّنُ لَهُمُ الْاٰيٰتِ ثُمَّ
انْظُرْ اَنّٰى يُؤْفَكُوْنَ ﴿75﴾
قُلْ اَتَعْبُدُوْنَ مِنْ دُوْنِ اللّٰهِ مَا لَا يَمْلِكُ لَكُمْ
ضَرًّا وَّلَا نَفْعًا ؕ وَاللّٰهُ هُوَ السَّمِيْعُ الْعَلِيْمُ ﴿76﴾
قُلْ يٰۤاَهْلَ الْكِتٰبِ لَا تَغْلُوْا فِيْ دِيْنِكُمْ غَيْرَ
الْحَقِّ وَلَا تَتَّبِعُوْۤا اَهْوَآءَ قَوْمٍ قَدْ ضَلُّوْا مِنْ قَبْلُ
وَاَضَلُّوْا كَثِيْرًا وَّضَلُّوْا عَنْ سَوَآءِ السَّبِيْلِ ﴿77﴾ 10 ع 11 14
لُعِنَ الَّذِيْنَ كَفَرُوْا مِنْۢ بَنِيْۤ اِسْرَآءِيْلَ عَلٰى
لِسَانِ دَاوٗدَ وَعِيْسَى ابْنِ مَرْيَمَ ؕ ذٰلِكَ بِمَا
عَصَوْا وَّكَانُوْا يَعْتَدُوْنَ ﴿78﴾
كَانُوْا لَا يَتَنَاهَوْنَ عَنْ مُّنْكَرٍ فَعَلُوْهُ ؕ لَبِئْسَ
مَا كَانُوْا يَفْعَلُوْنَ ﴿79﴾
تَرٰى كَثِيْرًا مِّنْهُمْ يَتَوَلَّوْنَ الَّذِيْنَ كَفَرُوْا ؕ
لَبِئْسَ مَا قَدَّمَتْ لَهُمْ اَنْفُسُهُمْ اَنْ سَخِطَ اللّٰهُ
عَلَيْهِمْ وَفِي الْعَذَابِ هُمْ خٰلِدُوْنَ ﴿80﴾

(74) ఇంతకూ వారు అల్లాహ్ వైపునకు మరలరా? క్షమించు అని ఆయనను వేడుకోరా? అల్లాహ్ అమితంగా మన్నించేవాడు, కరుణించేవాడూను. (75) మర్యమ్ పుత్రుడైన మసీహ్ ఒక ప్రవక్త తప్ప మరేమీ కాదు. ఆయనకు పూర్వం కూడా ఎంతోమంది ప్రవక్తలు గతించారు. ఆయన తల్లి సద్గుణ సంపన్నురాలు. వారిద్దరూ ఆహారం తినేవారు. మేము వారి కొరకు యదార్థానికి సంబంధించిన సూచనలను ఎలా విశదీకరిస్తున్నామో చూడండి! అయినా వారు సన్మార్గం తప్పి ఎటుపోతున్నారో! (76) వారితో ఇలా పలుకు : “ఇదేమిటి, మీరు అల్లాహ్‌ను వదలి, మీకు నష్టంగాని, లాభంగాని కలిగించే అధికారం లేని దానిని పూజిస్తున్నారు? అందరిదీ వినేవాడూ అంతా తెలిసినవాడూ అల్లాహ్ మాత్రమే.” (77) ఇలా పలుకు : ఓ గ్రంథప్రజలారా! మీ ధర్మం విషయంలో అన్యాయంగా హద్దులు మీరి ప్రవర్తించకండి. మీకు పూర్వం, స్వయంగా తామూ మార్గభ్రష్టులై, ఇంకా చాలామందిని మార్గభ్రష్టులుగా చేసి, రుజుమార్గం తప్పినవారి మనోవాంఛలను అనుసరించకండి. (78) ఇస్రాయీల్ వంశం వారిలో అవిశ్వాస మార్గం అవలంబించిన వారిని దావూద్ మరియు మర్యమ్ కుమారుడైన మసీహ్ నోట శపించటం జరిగింది. ఎందుకంటే వారు అవిధేయులయ్యారు. అత్యాచారాలు చేయసాగారు. (79) దుష్కార్యాలు చెయ్యకుండా వారు పరస్పరం నిరోధించటం మానివేశారు. వారు అవలంబించిన మార్గం చాలా చెడ్డది. (80) ఈనాడు నీవు వారిలో చాలా ఎక్కువమందిని అవిశ్వాసులను బలపరచే వారుగా, వారితో స్నేహం చేసేవారుగా చూస్తావు. నిశ్చయంగా వారి మనస్సులు వారి కొరకు తయారు చేసిపెట్టిన ముగింపు బహు చెడ్డది. ఈ కారణంగా వారు అల్లాహ్ ఆగ్రహానికి గురయ్యారు. వారు కఠినమైన శాశ్వత శిక్షకు గురిఅవుతారు.

وَلَوْ كَانُوْا يُؤْمِنُوْنَ بِاللّٰهِ وَالنَّبِيِّ وَمَآ اُنْزِلَ اِلَيْهِ
مَا اتَّخَذُوْهُمْ اَوْلِيَآءَ وَلٰكِنَّ كَثِيْرًا مِّنْهُمْ
فٰسِقُوْنَ ﴿81﴾
لَتَجِدَنَّ اَشَدَّ النَّاسِ عَدَاوَةً لِّلَّذِيْنَ اٰمَنُوا
الْيَهُوْدَ وَالَّذِيْنَ اَشْرَكُوْا ۚ وَلَتَجِدَنَّ اَقْرَبَهُمْ
مَّوَدَّةً لِّلَّذِيْنَ اٰمَنُوا الَّذِيْنَ قَالُوْٓا اِنَّا نَصٰرٰى ۗ
ذٰلِكَ بِاَنَّ مِنْهُمْ قِسِّيْسِيْنَ وَرُهْبَانًا وَّاَنَّهُمْ لَا
يَسْتَكْبِرُوْنَ ﴿82﴾

(81) వారు నిజంగానే అల్లాహ్‌నూ, ప్రవక్తనూ, ప్రవక్తపై అవతరించినదానినీ విశ్వసించేవారే అయితే అవిశ్వాసులను ఎన్నటికీ మిత్రులుగా చేసుకొని ఉండేవారు కాదు. కాని వారిలో చాలామంది అల్లాహ్ పట్ల విధేయతకు దూరమైపోయారు. (82) విశ్వాసుల పట్ల శత్రుత్వం విషయంలో, యూదులను, విగ్రహారాధకులను అందరికంటే అధికంగా ప్రచండులుగా చూస్తావు. విశ్వాసులపట్ల మైత్రి విషయంలో "మేము క్రైస్తవులం" అని అన్నవారిని అత్యంత సన్నిహితులుగా చూస్తావు. దీనికి కారణం ఏమిటంటే వారిలో దైవభక్తిగల విద్వాంసులూ, ప్రపంచాన్ని విడనాడిన సన్యాసులూ ఉన్నారు. ఇంకా వారిలో అహంభావం లేదు.

66 – 82 ఆయత్‌ల వివరణ :వెనుకటి ఆయత్‌లలో యూదులు, క్రైస్తవులు తౌరాత్ మరియు ఇంజీలు బోధనలను అనుసరించటం మానివేసారని తెలియజేయబడింది. దీనికి సాక్ష్యం ఏమిటంటే తౌరాత్ మరియు ఇంజీలులో ముహమ్మద్ (స) గూర్చి ఉన్నప్పటికీ, ఆయన దైవప్రవక్త అయినప్పటికీ ఆయన్ని విశ్వసించమని ఆజ్ఞాపించబడినప్పటికీ యూదులు, క్రైస్తవులు ముహమ్మద్ (స)ని తిరస్కరించారు. ఇంకా యూదులు ముహమ్మద్ (స)ని హత్య చేయడానికి విశ్వప్రయత్నాలు చేసారు. కాని అల్లాహ్ ఆయన్ని రక్షించాడు.

ఈ వాక్యాల్లో అల్లాహ్ ముహమ్మద్ (స)ని ఖుర్‌ఆన్ ద్వారా సందేశ ప్రచారం చేయమని ఆదేశిస్తూ శత్రువుల నుండి మిమ్మల్ని మేము కాపాడతామని అభయం ఇస్తూ నా సహాయం ద్వారా మీరు సాఫల్యం పొందుతారని బోధిస్తున్నాడు.

67వ వాక్యం : ఈ ఆయతుల్లో ప్రవక్త (స)ని "నిర్భయంగా ఎలాంటి హెచ్చుతగ్గులు లేకుండా ప్రజల మధ్య సందేశ ప్రచారం చేయండి" అని అల్లాహ్ ఆజ్ఞాపించాడు. ప్రవక్త (స) అదేవిధంగా చేసారు. ఆయిషహ్ (రజి) ఇలా ఉల్లేఖిస్తున్నారు : "ప్రవక్త (స) తన బాధ్యతను సరిగ్గా నిర్వర్తించలేదని ఎవరైనా అనుమానిస్తే అతను అబద్ధం పలికినట్లే." (బుఖారీ – కితాబుల్ ఇల్మ్)

హ్రజత్ అలీ (ర)తో "మీ దగ్గర ఏదైనా పుస్తకం ఉందా" అని ప్రశ్నించబడింది. అప్పుడు ఆయన ఇలా బదులిచ్చారు : "కేవలం అల్లాహ్ గ్రంథం ఉంది లేదా ఒక ముస్లింకు ప్రసాదించబడిన దైవగ్రంథజ్ఞానం." ఇంకా హజ్జతుల్ విదా సందర్భంగా ప్రవక్త (స) లక్షా నలభైవేల సహచరుల సమూహాన్ని ఉద్దేశించి ఇలా ప్రసంగించారు. "మీరు నా గురించి ఏమంటారు?" వారు ఇలా సమాధానమిచ్చారు, "మీరు మీ బాధ్యతను పూర్తిగా నిర్వర్తించారని మేము సాక్ష్యం ఇస్తున్నాం." అప్పుడు ప్రవక్త (స) ఆకాశం వైపు చేతివ్రేళ్ళతో సైగ చేస్తూ, "ఓ అల్లాహ్! నేను నీ సందేశాన్ని అందజేసాను. నువ్వే దీనికి సాక్షి" అని మూడుసార్లు అన్నారు.

69వ వాక్యం : ఇక్కడ (ఆమనూ) అంటే కపటులు లేదా బలహీనమైన విశ్వాసం గలవారు. ఖుర్‌ఆన్ అవతరణ కాలంలో ఈ తెగలే ఉండేవి.

పరలోక సాఫల్యం కోసం ఏదో ఒక వర్గం లేదా మతంతో సంబంధం ఉంచటం ఎలాంటి లాభం చేకూర్చదు. దీనికి విశ్వాసం ప్రధానమైనది. ప్రవక్త (స) ప్రభవించిన తరువాత అతన్ని విశ్వసించకుండా అతని సాంప్రదాయంపై అమలు చేయకుండా ఎలాంటి సాఫల్యం లభించదు.

76వ వాక్యం : ఈసా (అ)కు అల్లాహ్‌తఆలా అపూర్వమైన మహిమలు ప్రసాదించాడు. ఈ మహిమలు ఆయన దైవప్రవక్త అని తెలుసుకోవటానికి మరియు ఆయన్ని విశ్వసించటానికి. కాని పరిస్థితి దీనికి వ్యతిరేకంగా జరిగింది. క్రైస్తవులు ఈసా (అ) మహిమలు చూసి ఆయన్ని దైవ కుమారుడని మరియు దైవం అతనిలో లీనమై ఉన్నాడు అని భావించసాగారు. యూదులు ఈసా (అ)ని మాంత్రికుడని తిరస్కరించారు. ఈసా (అ) అల్లాహ్ తరఫు నుండి ప్రజల మార్గదర్శకత్వానికి పంపబడ్డారు. కాని ఒక వర్గం స్వీకరించింది. ఒక వర్గం తిరస్కరించింది.

ఇతరుల అగత్యం లేనివాడు మరియు ఇతరులకు లాభనష్టాలు కలిగించే శక్తిగలవాడే ఆరాధ్యుడు కాగలడు. ఆహారం మనిషిని అగత్యపరుడు అని నిరూపిస్తుంది. ఆహారం అవసరం ఉన్న వాడికి ప్రతి వస్తువు అవసరం ఉంటుంది. ఇలాంటి వ్యక్తి ఆరాధ్యుడు ఎలా కాగలడు? లాభనష్టాలకు విశ్వంలోని మార్పులు తప్పనిసరి. ఏ వ్యక్తిలోనూ ఇలాంటి శక్తి లేదు. అందువల్ల ఏ మానవుడు ఆరాధ్యుడు కాలేడు.

77వ వాక్యం : యూదులను మరియు క్రైస్తవులను ఒకేసారి ఉద్దేశించబడింది. క్రైస్తవులు ఈసా (అ) విషయంలో హద్దులు మీరి ప్రవర్తించారు. అల్లాహ్ పంపించిన ఒక ప్రవక్తను మరియు అల్లాహ్ మహిమల చిహ్నాన్ని ఆరాధ్యుడుగా భావించారు. రెండోవైపు యూదులు ఆయన్ని తిరస్కరించి ఆయన పట్ల అవమానంగా ప్రవర్తించారు. ఆయనపై, ఆయన తల్లిపై అభాండాలు వేసారు. చివరికి ఆయన హత్యకు కుట్రలు పన్నారు. క్రైస్తవ వర్గాల ప్రకారం యూదులు ఆయన్ని ఉరివేసి చంపారు. మరియు ఆయన పక్కటెముకలను ముక్కలు ముక్కలు చేసారు. (ఇబ్నెకసీర్). వాస్తవమేమిటంటే మతంలో ఈ పరిస్థితి హద్దు మీరడం వల్లే వచ్చింది. అందువల్లనే ముహమ్మద్ (స) ముస్లిములకు "నా విషయంలో హద్దులు మీరకండి. ఇంకా నన్ను నా స్థానం నుండి దేవుని స్థానానికి ఎత్తకండి" అని అనేకసార్లు హెచ్చరించారు.

**బనీ ఇస్రాయీల్ దుష్పరిణామం :**

ఈ ఆయత్‌లో బనీ ఇస్రాయీల్ చెడు పర్యవసానాన్ని పేర్కొనబడింది. వారు అల్లాహ్ హద్దులను మీరడం వల్ల వారిని అల్లాహ్ శపించాడు. మొదట దావూద్ (అ) ద్వారా (దీని ఫలితంగా) వారి ముఖాలు మార్చబడ్డాయి. పందులుగా మార్చబడ్డారు. ఆ తరువాత ఈసా (అ) నోట శాపానికి గురయ్యారు. దాని ప్రభావం వల్ల కోతులుగా మారిపోయారు. వాస్తవం ఏమిటంటే వారిపై శాపం మూసా (అ) కాలం నుండి మొదలైంది. అంతిమ ప్రవక్త (స)తో ముగిసింది. ఈవిధంగా వరుసగా నలుగురు ప్రవక్తల నోట వారిపై శాపం పడింది. వీళ్ళు ప్రవక్తలను వ్యతిరేకించారు లేదా హద్దులు మీరి దైవత్వంతో పోల్చారు. చివరి రెండు ఆయత్‌లలో తిరస్కారులతో స్నేహ సంబంధాల నుండి వారించబడింది. మరియు వాటి పర్యవసానం నుండి హెచ్చరించబడింది. ఎందుకంటే ఈ దుర్గుణాలన్నీ బనీ ఇస్రాయీల్‌లో ఉండేవి. వీటివల్లే వారు రుజుమార్గానికి దూరమయ్యారు.

82వ వాక్యం : యూదులు మరియు విగ్రహారాధకులు ఇతరుల కన్నా అధికంగా ముస్లింల పట్ల శత్రుభావం కలిగి ఉన్నారని ప్రవక్త (స)కు అల్లాహ్‌తఆలా తెలియజేశాడు :

ముస్లిములు ఈసా (అ) ని, మరియు ముహమ్మద్ (స)నీ ఇద్దరినీ విశ్వసించారు. ఈ కారణంగా యూదులు ముస్లిముల పట్ల శత్రుభావం కలిగి ఉన్నారు. ఇంకా సత్యతిరస్కారం, దైవ సందేశం మరియు సందేశహరుల పట్ల శత్రుత్వం ఇవన్నీ వారికి వారసత్వంగా సంక్రమించాయి. చాలామంది ప్రవక్తలను హత్య చేసారు. చాలాసార్లు ప్రవక్త

(స)ని కూడా చంపటానికి ప్రయత్నించారు. కాని ప్రతిసారీ వారి కుట్రను అల్లాహ్‌తఆలా భగ్నం చేశాడు. ఇంకా తన ప్రవక్తను రక్షించాడు.

ఇస్లాం వచ్చిన తర్వాత యూదుల సామ్రాజ్య వాదం నామరూపాల్లేకుండా పోవడం కూడా శత్రుత్వానికి ఒక కారణమైంది. ముస్లిములు దేవుని ఏకత్వాన్ని స్వీకరించారు. ప్రవక్తల దైవదౌత్యాన్ని విశ్వసించారు. వీరు మాత్రం తిరస్కార వైఖరి, బహుదైవారాధన వంటి అంధకారంలో తచ్చాడుతూ ఉండిపోయారు. అయితే ఈసా (అ)ని అనుసరించేవారు. తమ్ము తాము క్రైస్తవులని అనేవారు, మరియు ఇంజీలుపై అమలు చేసేవారు. మొత్తం మీద తమ మనసుల్లో ఇస్లాం మరియు ముస్లిముల పట్ల కాస్త మెతక వైఖరి అవలంబిస్తారు. ఎందుకంటే వారి మనసులో సున్నితవైఖరి ఉంటుంది. యూదులతో పోల్చి చూస్తే వీరిలో అసూయ, శత్రుత్వం తక్కువగా ఉంటుంది.

క్రైస్తవులు దైవగ్రంథాన్ని వింటే వారి కళ్ళంట నీళ్ళు కారుతాయి. ఎందుకంటే అందులో ప్రవక్త (స) గురించి శుభవార్తలు ఉన్నాయి. మరియు వాళ్ళు ఇలా దుఆ చేస్తూ ఉంటారు, "అది సత్యమైనదని ధృవీకరించేవారిలో మరియు దాన్ని విశ్వసించేవారిలో మమ్మల్నీ చేర్చు."

ఈ ఆయత్‌లలో క్రైస్తవులు సున్నిత మనస్కులని పేర్కొనబడింది. అంటే వారు ముస్లిముల పట్ల శత్రుభావం కలిగి ఉండరని కాదు. కాని యూదులు క్రైస్తవుల కన్నా అధికంగా శత్రుభావం కలిగి ఉన్నారు. ప్రాచీన కాలంలో ముస్లిముల మరియు క్రైస్తవుల మధ్య యుద్ధాలు జరగడానికి కారణం శత్రుత్వం మరియు యూదుల కుట్రలు. ఒక్కోసారి సున్నిత మనస్కులైనా కూడా వ్యక్తిగత మరియు సామూహిక సమస్యల వల్ల బంధువుల్లో, తెగల్లో, జాతుల్లో యుద్ధాలు జరిగేవి.

ఈ సూరాలోని 82, 83, 84, 85 ఆయత్‌లు నజాషీ అతని అనుచరుల విశ్వాసం మరియు గుణాలను వివరించటానికే అవతరించబడ్డాయి. ఇబ్నె అబీ హాతిమ్, సయీద్ బిన్ ముసయ్యిబ్, అబూబకర్ బిన్ అబ్దుర్రహ్మాన్, ఉర్వ బిన్ జుబైర్ ఇలా ఉల్లేఖిస్తున్నారు : "ప్రవక్త (స) అమ్‌ర్ బిన్ ఉమయ్యహ్‌కు ఒక ఉత్తరం ఇచ్చి నజాషీ వద్దకు పంపించారు. నజాషీ ఉత్తరం చదివి జాఫర్ బిన్ అబీ తాలిబ్‌ని పిలిపించాడు. ఇంకా తన ధర్మవేత్తలను పిలిపించాడు. జాఫర్ (రజి) మర్యమ్ సూరా పఠించారు. నజాషీ అతని అనుచరులు అందరూ ఇస్లాం స్వీకరించారు. వారి కళ్ళ నుండి కన్నీళ్ళు రాలసాగాయి. వారి ఈ పరిస్థితిని వివరించడానికే మదీనా కాలంలో ఈ ఆయత్‌లు అవతరించాయి.

ముహమ్మద్ బిన్ ఇస్‌హాఖ్ ఉమ్ముల్ మూమినూన్ సలమా (రజి) ద్వారా సేకరించారు. ఇందులో ముస్లిములు అబిసీనియా వలసపోవటాన్ని గురించి పేర్కొన్నారు. ఖురైష్ తిరస్కారులు అబ్దుల్లాహ్ బిన్ ఉబయ్ రబీయ మరియు అమ్‌ర్ బిన్ అల్ ఆస్‌కు చాలా కానుకలు ఇచ్చి అబిసీనియాకు పంపించారు. వారు అక్కడకు వెళ్ళి నజాషీ ధార్మికవేత్తలకు ముస్లిములకు వ్యతిరేకంగా చాడీలు చెప్పారు. దీనివల్ల ఎలాగైనా ముస్లిములను ఖురైష్ తిరస్కారులకు అప్పగించబడతారని వారు ఊహించారు. కాని జాఫర్ బిన్ అబీ తాలిబ్ ఇస్లాం గురించి వివరించిన తరువాత, ప్రవక్త (స) గుణగణాలను గూర్చి, ఇంకా ఈసా (అ) గురించి ఇస్లాం నమ్మకాల గురించి ప్రస్తావించిన తరువాత నజాషీ చాలా ప్రభావితుడయ్యాడు. వెంటనే ఇస్లాం స్వీకరించాడు.

హాఫిజ్ ఇబ్నె ఖయ్యూమ్ (రజి) "జాదుల్ మఆద్" లో ఇలా వ్రాశారు : "హబ్‌షా వైపు ముస్లిములు హిజ్రీ 5వ సం.లో వలసపోయారు. బుఖారీ, ముస్లింలో ఇలా ఉంది." నజాషీ మరణవార్త విని ప్రవక్త (స) తన అనుచరులతో "హబ్‌షాలో మీ సోదరుడు మరణించాడు. అతని నమాజె జనాజ చదవండి" అని బహిరంగ ప్రదేశంలో అనుచరులతో పాటు నమాజె జనాజా చదివారు." (సహీహ్ బుఖారీ – హ.నెం.3588)

وَاِذَا سَمِعُوْا مَآ اُنْزِلَ اِلَى الرَّسُوْلِ تَرٰٓى اَعْيُنَهُمْ
تَفِيْضُ مِنَ الدَّمْعِ مِمَّا عَرَفُوْا مِنَ الْحَقِّ ۚ
يَقُوْلُوْنَ رَبَّنَآ اٰمَنَّا فَاكْتُبْنَا مَعَ الشّٰهِدِيْنَ ﴿83﴾
وَمَا لَنَا لَا نُؤْمِنُ بِاللّٰهِ وَمَا جَآءَنَا مِنَ الْحَقِّ ۙ
وَنَطْمَعُ اَنْ يُّدْخِلَنَا رَبُّنَا مَعَ الْقَوْمِ
الصّٰلِحِيْنَ ﴿84﴾
فَاَثَابَهُمُ اللّٰهُ بِمَا قَالُوْا جَنّٰتٍ تَجْرِيْ مِنْ تَحْتِهَا
الْاَنْهٰرُ خٰلِدِيْنَ فِيْهَا ؕ وَذٰلِكَ جَزَآءُ
الْمُحْسِنِيْنَ ﴿85﴾
وَالَّذِيْنَ كَفَرُوْا وَكَذَّبُوْا بِاٰيٰتِنَآ اُولٰٓئِكَ اَصْحٰبُ
الْجَحِيْمِ ﴿86﴾ ع 11 9 1
يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا لَا تُحَرِّمُوْا طَيِّبٰتِ مَآ اَحَلَّ
اللّٰهُ لَكُمْ وَلَا تَعْتَدُوْا ؕ اِنَّ اللّٰهَ لَا يُحِبُّ
الْمُعْتَدِيْنَ ﴿87﴾
وَكُلُوْا مِمَّا رَزَقَكُمُ اللّٰهُ حَلٰلًا طَيِّبًا ۪ وَّاتَّقُوا اللّٰهَ
الَّذِيْٓ اَنْتُمْ بِهٖ مُؤْمِنُوْنَ ﴿88﴾

(83) ప్రవక్తపై అవతరించిన ఈ గ్రంథాన్ని వారు విన్నప్పుడు, సత్యాన్ని గ్రహించిన కారణంగా వారి కళ్ళు కన్నీళ్ళతో చెమ్మగిల్లటం నీవు చూస్తావు. వారు ఇలా అంటారు : "ప్రభూ! మేము విశ్వసించాము. మా పేర్లను సాక్ష్యం ఇచ్చేవారిలో వ్రాయి."

(84) ఇంకా వారు : "మా ప్రభువు మమ్మల్ని సజ్జనులలో చేర్చాలనే ఆకాంక్ష మాకు ఉన్నప్పుడు మేము అల్లాహ్‌ను ఎందుకు విశ్వసించకూడదు? మా వద్దకు వచ్చిన సత్యాన్ని ఎందుకు స్వీకరించ కూడదు?" అని అంటారు. (85) వారు ఇలా పలికిన కారణంగా అల్లాహ్ వారికి క్రింద కాలువలు ప్రవహించే ఉద్యానవనాలను ప్రసాదిస్తాడు. వారు అక్కడ కలకాలం ఉంటారు. మంచి ప్రవర్తన కలవారికి లభించే ప్రతిఫలం ఇదే. (86) అయితే మా ఆయత్‌లను తిరస్కరించేవారూ, వాటిని అసత్యాలుగా చిత్రించి నిరాకరించేవారూ నరకానికి అర్హులు. (87) ఓ విశ్వాసులారా! అల్లాహ్ మీ కొరకు సమ్మతించిన పరిశుద్ధ వస్తువులను నిషిద్ధం చేసుకోకండి. హద్దులను అతిక్రమించకండి. అతిక్రమించేవారంటే, అల్లాహ్‌కు ఎంతమాత్రం ఇష్టం లేదు. (88) అల్లాహ్ మీకు ప్రసాదించిన ఆహారంలో ధర్మసమ్మతమూ, పరిశుద్ధమూ అయిన వాటిని తినండి, త్రాగండి. మీరు విశ్వసిస్తున్న అల్లాహ్‌కు భయపడండి.

మాయిద సూరా 83 – 96 ఆయత్‌ల వివరణ :

ఆయత్‌ల సంబంధం : వెనుకటి ఆయత్‌లలో తిరస్కారులు, యూదులు ముస్లింల బద్ధ శత్రువులని, అయితే ఇద్దరిలో యూదులు అధికం అని వివరించబడింది. ఈ వాక్యాల్లో ప్రమాణ భంగానికి పరిహారం, జూదం, మద్యపానాల యొక్క నిషేధం గురించి ప్రస్తావించబడింది.

వివరణ : ముస్లింలు మక్కా కాలంలో రెండుసార్లు వలసపోయిన హబ్‌షాలో నజాషీ పరిపాలన ఉండేది. ఇది క్రైస్తవుల దేశంగా పరిగణించబడేది.

لَا يُؤَاخِذُكُمُ اللّٰهُ بِاللَّغْوِ فِيْٓ اَيْمَانِكُمْ وَلٰكِنْ
يُّؤَاخِذُكُمْ بِمَا عَقَّدْتُّمُ الْاَيْمَانَ ۚ فَكَفَّارَتُهٗٓ
اِطْعَامُ عَشَرَةِ مَسٰكِيْنَ مِنْ اَوْسَطِ مَا
تُطْعِمُوْنَ اَهْلِيْكُمْ اَوْ كِسْوَتُهُمْ اَوْ تَحْرِيْرُ
رَقَبَةٍ ۗ فَمَنْ لَّمْ يَجِدْ فَصِيَامُ ثَلٰثَةِ اَيَّامٍ ۗ ذٰلِكَ
كَفَّارَةُ اَيْمَانِكُمْ اِذَا حَلَفْتُمْ ۗ وَاحْفَظُوْٓا
اَيْمَانَكُمْ ۗ كَذٰلِكَ يُبَيِّنُ اللّٰهُ لَكُمْ اٰيٰتِهٖ
لَعَلَّكُمْ تَشْكُرُوْنَ ﴿89﴾
يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْٓا اِنَّمَا الْخَمْرُ وَالْمَيْسِرُ
وَالْاَنْصَابُ وَالْاَزْلَامُ رِجْسٌ مِّنْ عَمَلِ
الشَّيْطٰنِ فَاجْتَنِبُوْهُ لَعَلَّكُمْ تُفْلِحُوْنَ ﴿90﴾
اِنَّمَا يُرِيْدُ الشَّيْطٰنُ اَنْ يُّوْقِعَ بَيْنَكُمُ الْعَدَاوَةَ
وَالْبَغْضَآءَ فِى الْخَمْرِ وَالْمَيْسِرِ وَيَصُدَّكُمْ عَنْ
ذِكْرِ اللّٰهِ وَعَنِ الصَّلٰوةِ ۚ فَهَلْ اَنْتُمْ
مُّنْتَهُوْنَ ﴿91﴾
وَاَطِيْعُوا اللّٰهَ وَاَطِيْعُوا الرَّسُوْلَ وَاحْذَرُوْا ۚ
فَاِنْ تَوَلَّيْتُمْ فَاعْلَمُوْٓا اَنَّمَا عَلٰى رَسُوْلِنَا الْبَلٰغُ
الْمُبِيْنُ ﴿92﴾

(89) మీరు చేసే వ్యర్థ ప్రమాణాలను గురించి
అల్లాహ్ మిమ్మల్ని పట్టుకోడు. కాని మీరు
ఉద్దేశపూర్వకంగా చేసే ప్రమాణాలను గురించి
ఆయన మిమ్మల్ని తప్పకుండా ప్రశ్నిస్తాడు. ఇటువంటి
ప్రమాణభంగానికి పరిహారం ఏమిటంటే మీరు మీ
భార్యాపిల్లలకు తినిపించే భోజనం పదిమంది
పేదలకు పెట్టటం లేదా వారికి బట్టలు ఇవ్వటం
లేదా ఒక బానిసను స్వతంత్రునిగా చెయ్యటం.
ఇలాంటి స్తోమతలేనివారు మూడు రోజుల పాటు
ఉపవాసం ఉండాలి. ఇది మీరు ప్రమాణం చేసి
భంగపరిచినందుకు పరిహారం. మీరు మీ
ప్రమాణాలను కాపాడుకోండి. మీరు కృతజ్ఞతలు
తెలిపేందుకు. అల్లాహ్ ఈ విధంగా తన ఆజ్ఞలను
మీ కొరకు విశదపరుస్తున్నాడు. (90) ఓ
విశ్వాసులారా! సారాయి, జూదం, విగ్రహాలు,
పాచికల జోస్యం ఇలాంటివన్నీ అసహ్యకరమైన
షైతాను పనులు. వాటికి దూరంగా ఉండండి. మీకు
సాఫల్య భాగ్యం కలిగే అవకాశం ఉంది. (91)
షైతాను సారాయి, జూదాల ద్వారా మీ మధ్య విరోధ
విద్వేషాలను సృష్టించాలనీ, మిమ్మల్ని అల్లాహ్ ధ్యానం
నుండీ, నమాజు నుండీ వారించాలని కోరుతున్నాడు.
కనుక ఇకనయినా మీరు వీటిని మానుకుంటారా?
(92) అల్లాహ్‌కూ, ఆయన ప్రవక్తకూ, విధేయులు
కండి. వాటికి దూరంగా ఉండండి. ఒకవేళ మీరు
విధేయత చూపకపోతే, బాగా తెలుసుకోండి. మా
ప్రవక్త యొక్క బాధ్యత కేవలం ఆజ్ఞలను స్పష్టంగా
బోధించటమే.

ఈ వాక్యాలు హబ్షాలో ఉండే క్రైస్తవుల గురించే అవతరించబడ్డాయి. హదీసుల ఆధారంగా ఇలా ఉంది – ప్రవక్త (స) అమ్ర్ బిన్ ఉమయ్యహ్ జమ్రీ (రజి)కి ఒక ఉత్తరం ఇచ్చి నజాషీ వద్దకు పంపించారు. ఆయన వెళ్ళి దాన్ని అతనికి వినిపించారు. నజాషీ ఆ ఉత్తరాన్ని విని హబ్షాలో ఉన్న ముహాజిర్లను జాఫర్ బిన్ అబీ తాలిబ్‌ని, పండితులను, సన్యాసులను అందరినీ ఒకచోట చేర్చి జాఫర్ బిన్ అబీ తాలిబ్‌ని ఖుర్ఆన్ పఠించమని ఆదేశించాడు. జాఫర్ బిన్ అబీ తాలిబ్ సూరె మర్యమ్‌ని పఠించారు. ఇందులో ఈసా (అ) జననం గురించి, అతను దేవుని

لَيْسَ عَلَى الَّذِيْنَ اٰمَنُوْا وَعَمِلُوا الصّٰلِحٰتِ
جُنَاحٌ فِيْمَا طَعِمُوْٓا اِذَا مَا اتَّقَوْا وَّاٰمَنُوْا وَعَمِلُوا
الصّٰلِحٰتِ ثُمَّ اتَّقَوْا وَّاٰمَنُوْا ثُمَّ اتَّقَوْا
وَّاَحْسَنُوْا ۭ وَاللّٰهُ يُحِبُّ الْمُحْسِنِيْنَ ﴿93﴾ ع 12 7 2

يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا لَيَبْلُوَنَّكُمُ اللّٰهُ بِشَيْءٍ مِّنَ
الصَّيْدِ تَنَالُهٗٓ اَيْدِيْكُمْ وَرِمَاحُكُمْ لِيَعْلَمَ
اللّٰهُ مَنْ يَّخَافُهٗ بِالْغَيْبِ ۚ فَمَنِ اعْتَدٰى بَعْدَ ذٰلِكَ
فَلَهٗ عَذَابٌ اَلِيْمٌ ﴿94﴾

يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا لَا تَقْتُلُوا الصَّيْدَ وَاَنْتُمْ
حُرُمٌ ۭ وَمَنْ قَتَلَهٗ مِنْكُمْ مُّتَعَمِّدًا فَجَزَاۗءٌ مِّثْلُ
مَا قَتَلَ مِنَ النَّعَمِ يَحْكُمُ بِهٖ ذَوَا عَدْلٍ مِّنْكُمْ
هَدْيًۢا بٰلِغَ الْكَعْبَةِ اَوْ كَفَّارَةٌ طَعَامُ مَسٰكِيْنَ اَوْ
عَدْلُ ذٰلِكَ صِيَامًا لِّيَذُوْقَ وَبَالَ اَمْرِهٖ ۭ عَفَا
اللّٰهُ عَمَّا سَلَفَ ۭ وَمَنْ عَادَ فَيَنْتَقِمُ اللّٰهُ مِنْهُ ۭ
وَاللّٰهُ عَزِيْزٌ ذُو انْتِقَامٍ ﴿95﴾

(93) విశ్వసించి మంచి పనులు చేసేవారిని వారు పూర్వం తిన్నదానిని గురించి, త్రాగినదానిని గురించి ప్రశ్నించటం జరగదు. ఇక ముందు వారు నిషేధించబడిన వస్తువులకు దూరంగా ఉండాలి. స్థిరమైన విశ్వాసం కలిగి ఉండాలి. సత్కార్యాలు చెయ్యాలి. మానుకోమని ఆదేశించబడిన వాటన్నింటి నుండి దూరంగా ఉండాలి. అల్లాహ్ ఆజ్ఞను అంగీకరిస్తూ, భయభక్తులు కలిగి సద్వర్తనతో మెలగాలి. అల్లాహ్ పుణ్యాత్ములను ప్రేమిస్తాడు. (94) ఓ విశ్వాసులారా! మీ చేతులకూ, మీ ఈటెల (బల్లెము) దెబ్బకూ గురయ్యే వేట జంతువు ద్వారా అల్లాహ్ మిమ్మల్ని కఠిన పరీక్షకు గురిచేస్తాడు, తనను చూడకుండానే ఎవరు తనకు భయపడతారో చూద్దామని. ఈ హెచ్చరిక తరువాత కూడా అల్లాహ్ హద్దులను అతిక్రమించేవారికి వ్యధాభరితమైన శిక్ష పడుతుంది. (95) ఓ విశ్వాసులారా! 'ఇహ్రామ్' స్థితిలో వేటాడకండి. ఒకవేళ మీలో ఎవరైనా బుద్ధిపూర్వకంగా అలా చేస్తే, అతడు తాను చంపిన జంతువుతో సరితూగే ఒక పశువును దక్షిణ (మొక్కుబడి)గా సమర్పించుకోవాలి. దానిని మీలో న్యాయవంతులైన ఇద్దరు వ్యక్తులు నిర్ణయించాలి. ఈ దక్షిణను కాబతుల్లాహ్‌కు చేర్చాలి. లేదా పరిహారంగా కొంతమంది పేదలకు భోజనం పెట్టాలి. లేదా దానికి సమానంగా ఉపవాసాలు ఉండాలి. చేసిన దానియొక్క ఫలితాన్ని అతడు చవిచూడాలి. పూర్వం జరిగిన దానిని అల్లాహ్ క్షమించాడు. ఇకముందు ఎవరైనా మళ్ళీ అలాచేస్తే, అల్లాహ్ వారికి ప్రతీకారం చేస్తాడు. అల్లాహ్ అత్యంత శక్తిసంపన్నుడు. ప్రతీకారం తీర్చుకోగలవాడు.

దాసులని, ప్రవక్త అని మొదలైన విషయాలు ఉన్నాయి. అందరూ వాటిని విని చాలా ప్రభావితులయ్యారు. అందరి కళ్ల నుండి కన్నీళ్ళు కారసాగాయి. ఆ వెంటనే ఇస్లాం స్వీకరించారు. మరికొందరు ఇలా ఉల్లేఖిస్తున్నారు. "నజాషీ

https://teluguislam.net/quran/

أُحِلَّ لَكُمْ صَيْدُ الْبَحْرِ وَطَعَامُهُ مَتَاعًا لَّكُمْ وَلِلسَّيَّارَةِ ۖ وَحُرِّمَ عَلَيْكُمْ صَيْدُ الْبَرِّ مَا دُمْتُمْ حُرُمًا ۗ وَاتَّقُوا اللَّهَ الَّذِي إِلَيْهِ تُحْشَرُونَ ﴿96﴾

(96) సముద్ర జంతువులని వేటాడటం, వాటిని తినటం మీ కొరకు ధర్మసమ్మతం చెయ్యబడ్డాయి. మీరు బస చేసేచోట కూడా వాటిని తినవచ్చు. ఇంకా వాటిని ప్రయాణీకుల బృందం కొరకు భోజన సామగ్రిగా కూడా ఉపయోగించవచ్చును. అయితే మీరు 'ఇహ్రాము' స్థితిలో ఉన్నంతవరకూ, నేలపై వేటాడటం మీకు నిషేధించబడింది. కనుక అల్లాహ్ అవిధేయతకు దూరంగా ఉండండి. ఆయన సమక్షంలో మీరంతా ప్రోగుచెయ్యబడి హాజరు పరచబడతారు.

جَعَلَ اللَّهُ الْكَعْبَةَ الْبَيْتَ الْحَرَامَ قِيَامًا لِّلنَّاسِ وَالشَّهْرَ الْحَرَامَ وَالْهَدْيَ وَالْقَلَائِدَ ۚ ذَٰلِكَ لِتَعْلَمُوا أَنَّ اللَّهَ يَعْلَمُ مَا فِي السَّمَاوَاتِ وَمَا فِي الْأَرْضِ وَأَنَّ اللَّهَ بِكُلِّ شَيْءٍ عَلِيمٌ ﴿97﴾

(97) పవిత్ర గృహమైన కాబాను అల్లాహ్ మానవజాతి సామూహిక సాధనంగా చేశాడు. మరియు పవిత్ర నెలను, ఖుర్బానీ జంతువులను మరియు మెడలో పట్టాలు గల పశువులనూ కూడా. ఆకాశాలలో భూమిలో ఉన్న పరిస్థితులన్నీ అల్లాహ్‌కు తెలుసనీ, ఆయన సర్వజ్ఞాని అనీ మీకు తెలియటానికి.

اعْلَمُوا أَنَّ اللَّهَ شَدِيدُ الْعِقَابِ وَأَنَّ اللَّهَ غَفُورٌ رَّحِيمٌ ﴿98﴾

(98) అయితే తెలుసుకోండి! అల్లాహ్ శిక్షించటంలో కూడా కఠినుడు. దానితో పాటు ఆయన అధికంగా మన్నించేవాడు, కరుణించేవాడూను.

తమ పండితులను ప్రవక్త (స) వద్దకు పంపించాడు. ప్రవక్త (స) వారికి ఖుర్ఆన్ పఠించి వినిపించారు. వారి కళ్ళంట నీళ్ళు కారసాగాయి. ఇంకా వారు ఇస్లాం స్వీకరించారు. (ఫత్‌హుల్ ఖదీర్). దీనివల్ల తెలిసిందేమిటంటే అప్పుడు వారికి తమ వర్గం యొక్క ప్రాముఖ్యత ఏమాత్రం తెలియదు. తమను తాము, "మసీహ్" వర్గంగా భావించసాగారు. దానిపై వారు గర్వపడేవారు. ఈ వర్గంలో ఖుర్ఆన్ ప్రకారం పండితులు సన్యాసులు ఉండేవారు.

82వ ఆయత్‌లో రెండు పదాలు ఉపయోగించబడ్డాయి. "ఖసీస్" అంటే రాత్రి పూట ఏ వస్తువునైనా కోరుట, "ఖస్సీసీన్" అంటే క్రైస్తవ పండితులు అని అర్థం. వీరు రాత్రి సమయంలో ప్రార్థన చేస్తారు. "రాహిబ్" అంటే భయం అని అర్థం. దానికి తోడు జాగ్రత్త, ఆందోళన ఉంటుంది. రాహిబ్ అంటే సంసార జీవితాన్ని పూర్తిగా వదలి, ప్రార్థనలో మునిగిపోయే వారు. అయితే ఇలాంటి వారు క్రైస్తవుల్లో చాలామంది ఉండేవారు. వీరు అమితానందంతో ఇస్లాం స్వీకరించారు. దీన్ని గురించి ఎప్పటి నుండో వేచి ఉన్నట్లుగా అమిత శ్రద్ధాభక్తులతో ప్రవర్తించారు. ఎందుకంటే బైబిల్‌లో చివరి ప్రవక్త (స) గురించి ఎన్నో శుభవార్తలు ఉన్నాయి. సూచనలు కూడా ఉన్నాయి. అతని రాక గురించి ఎన్నో శుభవార్తలు ఉన్నాయి. ఆయన (స) రాకతో పూర్వపు ప్రవక్తల గ్రంథాల ధ్రువీకరణలు రుజువయ్యాయి. అందువల్ల ఖుర్ఆన్ విన్న వెంటనే సంతోషంతో వారి కళ్ళంట నీళ్ళు రాసాగాయి.

https://teluguislam.net/quran/

مَا عَلَى الرَّسُوْلِ اِلَّا الْبَلٰغُ ؕ وَاللّٰهُ يَعْلَمُ مَا
تُبْدُوْنَ وَمَا تَكْتُمُوْنَ ﴿99﴾
قُلْ لَّا يَسْتَوِى الْخَبِيْثُ وَالطَّيِّبُ وَلَوْ اَعْجَبَكَ
كَثْرَةُ الْخَبِيْثِ ۚ فَاتَّقُوا اللّٰهَ يٰۤاُولِى الْاَلْبَابِ
لَعَلَّكُمْ تُفْلِحُوْنَ ﴿100﴾ 13 ع 7 3
يٰۤاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا لَا تَسْـَٔلُوْا عَنْ اَشْيَآءَ اِنْ
تُبْدَ لَكُمْ تَسُؤْكُمْ ۚ وَاِنْ تَسْـَٔلُوْا عَنْهَا حِيْنَ
يُنَزَّلُ الْقُرْاٰنُ تُبْدَ لَكُمْ ؕ عَفَا اللّٰهُ عَنْهَا ؕ وَاللّٰهُ
غَفُوْرٌ حَلِيْمٌ ﴿101﴾
قَدْ سَاَلَهَا قَوْمٌ مِّنْ قَبْلِكُمْ ثُمَّ اَصْبَحُوْا بِهَا
كٰفِرِيْنَ ﴿102﴾
مَا جَعَلَ اللّٰهُ مِنْۢ بَحِيْرَةٍ وَّلَا سَآئِبَةٍ وَّلَا وَصِيْلَةٍ
وَّلَا حَامٍ ۙ وَّلٰكِنَّ الَّذِيْنَ كَفَرُوْا يَفْتَرُوْنَ عَلَى
اللّٰهِ الْكَذِبَ ؕ وَاَكْثَرُهُمْ لَا يَعْقِلُوْنَ ﴿103﴾
وَاِذَا قِيْلَ لَهُمْ تَعَالَوْا اِلٰى مَاۤ اَنْزَلَ اللّٰهُ وَاِلَى
الرَّسُوْلِ قَالُوْا حَسْبُنَا مَا وَجَدْنَا عَلَيْهِ اٰبَآءَنَا ؕ
اَوَلَوْ كَانَ اٰبَآؤُهُمْ لَا يَعْلَمُوْنَ شَيْـًٔا وَّلَا
يَهْتَدُوْنَ ﴿104﴾
يٰۤاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا عَلَيْكُمْ اَنْفُسَكُمْ ۚ لَا
يَضُرُّكُمْ مَّنْ ضَلَّ اِذَا اهْتَدَيْتُمْ ؕ اِلَى اللّٰهِ
مَرْجِعُكُمْ جَمِيْعًا فَيُنَبِّئُكُمْ بِمَا كُنْتُمْ
تَعْمَلُوْنَ ﴿105﴾

(99) ప్రవక్త బాధ్యత కేవలం సందేశాన్ని అందజేయటం మాత్రమే. ఆపై మీ బాహ్యాంతర పరిస్థితులన్నీ అల్లాహ్‌కు బాగా తెలుసు. (100) ఓ ప్రవక్తా! వారితో ఇలా పలుకు : పరిశుభ్రము, అపరిశుభ్రము ఎలాంటి పరిస్థితులలోనూ సమానం కావు, అపరిశుభ్రం యొక్క హెచ్చు నిన్ను ఎంతగా ప్రభావితం చేసినప్పటికీ. ఓ వివేకవంతులారా! అల్లాహ్ పట్ల విధేయత చూపండి. మీరు సాఫల్యం పొందే అవకాశం ఉంది. (101) ఓ విశ్వాసులారా! వివరిస్తే మీకే బాధ కలిగించే విషయాలను గురించి ప్రశ్నించకండి. ఒకవేళ మీరు వాటిని ఖురాను అవతరించే సమయంలో ప్రశ్నిస్తే, అవి మీకు విశదపరచబడతాయి. ఇప్పటివరకు మీరు చేసినదానిని అల్లాహ్ క్షమించాడు. అల్లాహ్ క్షమించేవాడు, సహనం వహించేవాడూను. (102) మీకు పూర్వం ఒక వర్గంవారు ఇలాంటి ప్రశ్నలనే అడిగారు. వారు ఆ ప్రశ్నల వల్లే తిరస్కారానికి గురిఅయ్యారు. (103) అల్లాహ్ 'బహీరా'నుగాని, 'సాయిబా'ను గాని, 'వశీలా'నుగాని, 'హామ్'నుగాని ఎంతమాత్రం నిర్ణయించలేదు. కాని ఈ అవిశ్వాసులు అల్లాహ్‌పై అపనిందను మోపుతున్నారు. వారిలో చాలామంది బుద్ధిహీనులే. (104) వారితో, "అల్లాహ్ అవతరింపజేసిన శాసనం వైపునకు రండి, ప్రవక్త వైపునకు రండి" అని అన్నప్పుడు, వారు "మా కొరకు మా తాతముత్తాతలు అవలంబిస్తూ ఉండగా మేము చూసిన విధానమే చాలు" అని సమాధానం ఇచ్చేవారు. అంటే వారి తాత ముత్తాతలకు ఏమీ తెలియనప్పటికీ, రుజుమార్గ జ్ఞానమే వారికి లేకపోయినప్పటికీ వారు వారినే అనుసరిస్తారా? (105) ఓ విశ్వాసులారా! మిమ్మల్ని గురించి మీరు ఆలోచించుకోండి. మీరు గనక సన్మార్గంలో ఉంటే, మార్గభ్రష్టులు మీకు ఎంతమాత్రం హాని కలిగించ లేరు. మీరందరూ అల్లాహ్ వైపునకే మరలిపోవలసి ఉంది. అప్పుడు ఆయన మీరు ఏమి చేస్తూ ఉండేవారో మీకు తెలియజేస్తాడు.

(106) ఓ విశ్వాసులారా! మీలో ఎవరికైనా మరణ సమయం ఆసన్నమై అతడు వీలునామా వ్రాయిస్తున్నప్పుడు, దాని సాక్ష్యానికి అనుసరించ వలసిన పద్ధతి ఏమిటంటే, మీలో న్యాయపరులైన ఇద్దరు వ్యక్తులు సాక్షులుగా చెయ్యబడాలి లేదా ఒకవేళ మీరు ప్రయాణ స్థితిలో ఉండి అక్కడ మీకు మృత్యువు సంభవిస్తే అప్పుడు ముస్లిమేతరుల నుండే ఇద్దరు సాక్షులను తీసుకోవాలి. తరువాత ఏదైనా అనుమానం కలిగితే, నమాజు చేసిన పిదప ఆ ఇద్దరు సాక్షులనూ ఆపాలి. వారిద్దరూ అల్లాహ్‌పై ప్రమాణం చేసి ఇలా చెప్పాలి : “మేము స్వార్థం కొరకు సాక్ష్యాన్ని అమ్మేవాళ్ళం కాదు – అతడు మాకు దగ్గర బంధువైనాసరే మేము అల్లాహ్ సాక్ష్యాన్ని దాచేవారం కాము. అలా చేస్తే మేము పాపాత్ములలో లెక్కింపబడతాము.”

(107) కాని ఆ ఉభయులు తమను తాము పాపానికి గురిచేసుకున్నట్లు తెలిస్తే అప్పుడు వారి స్థానంలో సాక్ష్యమివ్వటానికి వారికన్నా మెరుగైన ఇద్దరు వ్యక్తులు హక్కు విషయంలో అన్యాయం జరిగిన వారి తరపున ముందుకు రావాలి. వారు అల్లాహ్‌పై ప్రమాణం చేసి ఇలా చెప్పాలి : “మా సాక్ష్యం వారి సాక్ష్యం కన్నా సత్యమైనది. మేము మా సాక్ష్యంలో ఏ విధమైన అక్రమానికి పాల్పడలేదు. అలా చేస్తే అన్యాయపరులలో చేరిపోతాము.” (108) ఈ పద్ధతివల్ల ప్రజలు సత్యమైన సాక్ష్యం ఇస్తారనీ, లేదా వారి ప్రమాణాలను, తరువాత తీసుకోబడే ఇతరుల ప్రమాణాలు ఖండిస్తాయనే భీతి అయినా వారికి కలుగుతుందనీ ఎక్కువగా ఆశించవచ్చు. అల్లాహ్‌కు భయపడండి, ఆలకించండి, విధేయతకు దూరంగా ఉండేవారిని అల్లాహ్ తన మార్గదర్శకత్వానికి దూరం చేస్తాడు.

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ شَهَٰدَةُ بَيۡنِكُمۡ إِذَا حَضَرَ
أَحَدَكُمُ ٱلۡمَوۡتُ حِينَ ٱلۡوَصِيَّةِ ٱثۡنَانِ ذَوَا عَدۡلٖ
مِّنكُمۡ أَوۡ ءَاخَرَانِ مِنۡ غَيۡرِكُمۡ إِنۡ أَنتُمۡ ضَرَبۡتُمۡ
فِي ٱلۡأَرۡضِ فَأَصَٰبَتۡكُم مُّصِيبَةُ ٱلۡمَوۡتِۚ
تَحۡبِسُونَهُمَا مِنۢ بَعۡدِ ٱلصَّلَوٰةِ فَيُقۡسِمَانِ بِٱللَّهِ إِنِ
ٱرۡتَبۡتُمۡ لَا نَشۡتَرِي بِهِۦ ثَمَنٗا وَلَوۡ كَانَ ذَا قُرۡبَىٰ
وَلَا نَكۡتُمُ شَهَٰدَةَ ٱللَّهِ إِنَّآ إِذٗا لَّمِنَ
ٱلۡأٓثِمِينَ ﴿106﴾

فَإِنۡ عُثِرَ عَلَىٰٓ أَنَّهُمَا ٱسۡتَحَقَّآ إِثۡمٗا فَـَٔاخَرَانِ
يَقُومَانِ مَقَامَهُمَا مِنَ ٱلَّذِينَ ٱسۡتَحَقَّ عَلَيۡهِمُ
ٱلۡأَوۡلَيَٰنِ فَيُقۡسِمَانِ بِٱللَّهِ لَشَهَٰدَتُنَآ أَحَقُّ مِن
شَهَٰدَتِهِمَا وَمَا ٱعۡتَدَيۡنَآ إِنَّآ إِذٗا لَّمِنَ
ٱلظَّٰلِمِينَ ﴿107﴾

ذَٰلِكَ أَدۡنَىٰٓ أَن يَأۡتُواْ بِٱلشَّهَٰدَةِ عَلَىٰ وَجۡهِهَآ أَوۡ
يَخَافُوٓاْ أَن تُرَدَّ أَيۡمَٰنُۢ بَعۡدَ أَيۡمَٰنِهِمۡۗ وَٱتَّقُواْ
ٱللَّهَ وَٱسۡمَعُواْۗ وَٱللَّهُ لَا يَهۡدِي ٱلۡقَوۡمَ
ٱلۡفَٰسِقِينَ ﴿108﴾ 14 ع 8 4

| | |
|---|---|
| (109) అల్లాహ్, ప్రవక్తలందరినీ సమావేశపరచి, “మీకు ఏమని సమాధానం ఇవ్వబడింది?” అని ప్రశ్నించే రోజున “మాకు ఏమీ తెలియదు. రహస్యంగా ఉన్న యదార్థాలన్నీ మీకే తెలుసు” అని వారు సమాధానం ఇస్తారు. | يَوْمَ يَجْمَعُ اللّٰهُ الرُّسُلَ فَيَقُوْلُ مَاذَآ اُجِبْتُمْ ؕ قَالُوْا لَا عِلْمَ لَنَا ؕ اِنَّكَ اَنْتَ عَلَّامُ الْغُيُوْبِ ﴿109﴾ |

97 – 108 ఆయత్‌ల వివరణ :

ఆయత్‌ల సంబంధం : వెనుకటి ఆయత్‌లలో హాజీ జంతువులను గాని, పక్షులనుగాని వేటాడకూడదని ఆదేశించబడింది. ఎందుకంటే కాబతుల్లాహ్ ప్రపంచానికి రక్షణ కేంద్రంలాంటిది. ఇక్కడ మొక్కలకు చెట్లకు కూడా రక్షణ ఉంది. ఇక్కడ ఎవరూ ఏ చెట్టూ నరకరాదు. ఇక్కడ మానవులకూ రక్షణ ఉంది. ఎవరూ ఎవరికీ హాని కలిగించరాదు. ఈ వాక్యాల్లో కాబతుల్లాహ్ మంచికి, రక్షణకు, కరుణకు, ప్రార్థనకు కేంద్రమని అందువల్ల దాన్ని గౌరవించాలని వినయవిధేయతలతో మెలగాలని ఆదేశించబడింది.

వ్యాఖ్యానం : వెనుకటి రుకూల్లో క్రైస్తవులు ఇస్లాంకు దగ్గర కావడం గురించి ప్రస్తావిస్తూ వారి సన్యాసులను పొగడటం జరిగింది. అయితే ఇస్లాం ఎంత మాత్రం సన్యాసత్వాన్ని అనుమతించదు. అందువల్ల ముస్లిములకు సన్యాసత్వానికి దూరంగా ఉండాలని ఇతర జాతుల తప్పులకు, పొరపాట్లకు ముస్లిములు పాల్పడకూడదని ఆదేశించబడింది. ఎందుకంటే వారు దైవం ప్రసాదించిన వాటిని విడువనంత వరకు దైవప్రసన్నత లభించదు. అందువల్లనే అల్లాహ్ ప్రసాదించిన పరిశుభ్రమైన వాటిని నిషిద్ధం చేసుకోకూడదని ఆదేశించబడింది. ఉదా : దాంపత్య సంబంధం, అన్న పానీయాలు ఇంకా ఆరాధనలో కూడా హద్దు మీరి ప్రవర్తించటం కూడా జరుగుతుంది. అయితే ఇస్లాం అతిగా ప్రవర్తించటాన్ని అనుమతించదు. అందువల్లే ప్రవక్త (స) “స్త్రీలను, ఆహారాన్ని, సువాసనను, నిద్రను నిషేధించుకున్న జాతుల గతి ఏమవుతుందో” అని అంటూ “నా జాతి సన్యాసత్వం జిహాద్” అని ప్రవచించారు.

87, 88 ఆయత్‌ల వివరణ : ఈ ఆయత్‌లలో రెండు విషయాలు పేర్కొనబడ్డాయి. మీ ఇష్టం వచ్చిన దాన్ని హరామ్ అనీ, హలాల్ అనీ అనకండి. దేన్నయితే అల్లాహ్ హలాల్ లేదా హరామ్ చేసాడో అదే హలాల్ లేదా హరామ్ అవుతుంది. మీ ఇష్టం వచ్చిన దాన్ని హలాల్ లేదా హరామ్ అనుకుంటే దైవాజ్ఞాపాలనకు బదులు దైవాజ్ఞ ఉల్లంఘనకు పాల్పడతారు. రెండవ విషయం ఏమిటంటే క్రైస్తవ సన్యాసుల్లా, హిందూ జోగిల్లా, బౌద్ధమత భిక్షువుల్లా మరియు సూఫీల సన్యాసత్వంలా భవబంధాలను, ప్రాపంచిక సుఖాలను త్యజించకండి. ధార్మిక ఆలోచనలు గల ప్రజలు ఎప్పుడు ఇటువైపు మొగ్గు చూపేవారు. ఎందుకంటే వారు మనస్సు, శరీరాల హక్కుల నిర్వర్తనము దైవప్రీతి పొందడంలో అడ్డంకిగా భావిస్తారు. ఇంకా వారు తమ్ము తాము కష్టాల పాలుచేయటం, తన్ను తాను ప్రాపంచిక సుఖాల నుండి దూరంగా ఉంచటం మరియు సమాజం నుండి సంబంధాలు తెంపుకోవటాన్ని సత్కార్యంగా భావిస్తారు. ఇవి తప్ప దైవప్రీతి లభించదు అని భావిస్తారు. సహాబాల్లో కూడా ఇలాంటి ఆలోచనలు గల వారుండేవారు.

అయితే ఒకసారి ప్రవక్త (స)కు సహాబాల్లో కొందరు పగలు ప్రతి రోజూ ఉపవాసం ఉంటామని, రాత్రి విశ్రాంతి తీసుకోకుండా, నిద్రపోకుండా ప్రార్థన చేస్తామని, మాంసాహారం తీసుకోమని, స్త్రీలతో ఎటువంటి సంబంధాలు ఉంచమని శపథం చేసారని తెలిసింది. ఈ విషయంపై ప్రవక్త (స) ప్రసంగించారు. ఇంకా ఇలా అన్నారు – నాకు ఇలాంటి వాటిని గురించి ఆదేశించబడలేదు. మీ శరీరానికీ మీపై హక్కులు ఉన్నాయి. ఉపవాసం కూడా ఉంచండి. ఆహారం కూడా భుజించండి. రాత్రిపూట ప్రార్థన కూడా చేయండి. విశ్రాంతి కూడా తీసుకోండి. నన్ను చూడండి,

https://teluguislam.net/quran/

నేను కూడా నిద్రపోతాను, ప్రార్థన కూడా చేస్తాను, ఉపవాసాలు కూడా ఉంటాను, విరమిస్తాను కూడా, మాంసం కూడా తింటాను. ఎవరు నా పద్ధతిని ఇష్టపడరో వారు ముస్లింకారు. ఇంకా ఇలా అన్నారు, వీరికి అసలు ఏమయింది? వీరు స్త్రీలను, ఆహారాన్ని, సువాసనను, నిద్రను, ప్రాపంచిక సుఖాలను ఎందుకు తమపై నిషిద్ధం చేసుకున్నారు? నేను మీకు సన్యాసులవ్వండని, పాదరీలు అవ్వండని ఎప్పుడూ బోధించలేదు. నా జీవన విధానంలో స్త్రీలకు, మాంసానికి దూరంగా ఉండటం అనేది లేదు. ఇంకా ఒంటరిగా ఉండటం కూడా లేదు.

మనస్సును అదుపులో ఉంచటానికి మా వద్ద ఉపవాసం ఉంది. సన్యాసత్వం యొక్క లాభాలన్నీ జిహాద్‌లో ఉన్నాయి. అల్లాహ్ దాస్యం చేయండి. ఆయనకు ఎవరినీ సాటి కల్పించకండి, హజ్ ఉమ్‌రహ్ చేయండి. జకాత్ ఇవ్వండి, రమజాన్ ఉపవాసాలు ఉండండి, మీకంటే ముందు వచ్చిన జాతులు దీనివల్లే నాశనం అయ్యాయి. వారు తమ్ము తాము కష్టాలపాలు చేసుకున్నారు. అల్లాహ్ కూడా వారిని కష్టాలపాలు చేసాడు. ఇలాంటి వారు మీకు కుటీరాలు, సమాధుల వద్ద కనబడతారు. ఒకసారి ఒక సహాబీ చాలా రోజుల నుండి తన భార్య వద్దకు వెళ్ళలేదని రాత్రి పగలు ప్రార్థనలో నిమగ్నమయి ఉన్నారని ప్రవక్త (స)కు తెలిసింది. ఆయన్ని వెంటనే పిలిపించి వెంటనే తన భార్య వద్దకు వెళ్లమని ఆదేశించారు. అతను నేను ఉపవాసం ఉన్నానని అన్నారు. ప్రవక్త (స) ఉపవాసం విరమించి వెళ్ళమని అన్నారు. ఉమర్ (ర) కాలంలో ఒక స్త్రీ వచ్చి తన భర్త పగలంతా రోజా ఉంటారని, రాత్రి ప్రార్థనలో ఉంటారని, నాతో ఎటువంటి సంబంధం ఉంచరని ఫిర్యాదు చేసింది. ఆ తర్వాత అతనికి మందలించి మూడు రాత్రులు ప్రార్థన చేయమని, నాలుగోరాత్రి ఎలాగైనా భార్య హక్కు చెల్లించమని ఆదేశించారు. ఇప్పుడు అల్లాహ్ ప్రమాణం గురించి ఆదేశిస్తున్నాడు.

98వ ఆయత్ : ప్రమాణం చేయటంలో కొన్ని పద్ధతులు ఉన్నాయి. 1. లగూ 2. గమూస్ 3. మాఖదహ్

(1) లగూ : అంటే ఏ ఉద్దశ్యం లేకుండా నోటితో పలకడం ప్రమాణం చేయటం. దీనిపై ఎలాంటి కట్టుబాటు (పరిహారం) లేదు. (2) గమూస్ : అంటే ఇతరులను మోసగించటానికి అబద్ధపు ప్రమాణం చేయటం. ఇది మహా పెద్ద పాపం. దీనికి ఎలాంటి పరిహారం లేదు. కాని దైవసాన్నిధ్యంలో క్షమాపణ కోరటం తప్పనిసరి. (3) మాఖదహ్ : అంటే వ్యక్తి తాను చెప్పే విషయంలో దృఢత్వాన్ని పెంచేందుకు ఉద్దేశించి ప్రమాణం చేస్తాడు. ఇలాంటి ప్రమాణం ఎవరైనా భంగం చేస్తే దానికి పరిహారం చెల్లించాల్సి ఉంటుంది. ఇది అనేక రకాలు : 1. పదిమంది నిరుపేదలకు అన్నం పెట్టాలి. 2. లేదా వారికి బట్టలివ్వాలి. 3. లేదా ఒక బానిస (స్త్రీ / పురుషుడు)ను విడిపించాలి. ఈ మూడింటిలో దేనికీ శక్తి లేకపోతే మూడు రోజులు ఉపవాసం ఉండాలి. (అహ్సనుల్ బయాన్) 90 వ ఆయత్‌లో పేర్కొన్న నాలుగు విషయాలు కఠినంగా నిషేధించబడ్డాయి. 1. మద్యపానం 2. జూదం 3. మందిరాలు 4. అమ్ముల ద్వారా అదృష్టాన్ని చూడటం, ఇవన్నీ పాపకార్యాలు, ఈ ఆయత్‌లో మద్యపానం మరియు జూదాన్ని కఠినంగా నిషేధిస్తూ అల్లాహ్‌తఆలా అనేక విధాలుగా బోధించాడు.

"ఇన్నమా" పదం వాక్యం ప్రారంభంలో వాడబడింది. విగ్రహారాధనతో పాటుగా ఈ రెంటినీ పేర్కొన్నారు. రెంటినీ "రిజ్స్" అంటే చెండాలంగా నిర్ధారించడం జరిగింది. రెండు విషయాలనూ పాపకార్యాలుగా పేర్కొనటం జరిగింది. వాటి నుండి దూరంగా ఉండమని ఆదేశించబడింది. చివరగా వాటికి పాల్పడిన తరువాత వచ్చేగంభీర ఫలితాలను కూడా పేర్కొనటం జరిగింది.

సూరె బఖర (219)వాక్యం యొక్క వ్యాఖ్యానంలో మద్యపానం క్రమక్రమంగా నిషేధించబడింది. సూరెమాయిదా యొక్క ఈ ఆయత్ అవతరించిన తరువాత పూర్తిగా నిషేధించబడింది. సూరె బఖరాలో మద్యపానం, జూదాల నష్టాల గురించి వివరించబడింది. మరి ఈ ఆయత్‌లో మద్యపానం, జూదాలతో పాటు విగ్రహారాధన, అమ్ముల ద్వారా

అదృష్టం చూడటాన్ని కూడా నిషేధించడం జరిగింది. ఈ ఆయత్‌లో మద్యపానం మరియు జూదం యొక్క ధార్మిక, ప్రాపంచిక నష్టాలను కూడా వివరించడం జరిగింది. ఈ రెండూ ముస్లిముల మధ్య శతృత్వాన్ని కలహాల్ని జనింపచేస్తాయని మరియు నమాజుల నుండి, దైవస్మరణ నుండి దూరం చేస్తాయని చెప్పబడింది. చివరగా అల్లాహ్ ఇలా ఆదేశించాడు. "ఇప్పటికైనా మానుకుంటారా లేక ఇంకేదైనా ఆజ్ఞ కోసం ఎదురుచూస్తారా?" ఇలా కఠినంగా వారించాడు. ఈ ఆయత్‌ని విని ఉమర్ మరియు ఇతర సహాబాలు ఇలా అన్నారు, "ఓ అల్లాహ్! మేము మానుకున్నాం." (ముస్నద్ అహ్మద్) అంటే మేము మద్యపానం, జూదాల దరిదాపులకు కూడా వెళ్ళం. ఇమామ్ రాజి ఇలా అంటున్నారు, "ఈ ఆయత్ ద్వారా మత్తు ఉన్న ప్రతి వస్తువు నిషిద్ధం అని తెలుస్తుంది. ఎందువల్లనంటే అల్లాహ్ వివరించిన ఈ రెంటి నిషిద్ధానికి ముఖ్య కారణం ధార్మిక, ప్రాపంచిక నష్టాలు ఈ రెంటిలో ఉన్నాయి. ఈ నష్టాలు మత్తు వల్ల కలుగుతాయి." దీనివల్ల తేలిన విషయం ఏమిటంటే ప్రతి మత్తు పదార్థం నిషిద్ధం. ఇదేవిధంగా ఇబ్నె ఉమర్ ఇలా ఉల్లేఖిస్తున్నారు : "ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు, "ప్రతి మత్తు పదార్థం మద్యంతో సమానం మరియు ప్రతి మత్తు పదార్థం నిషేధించబడింది." (ముస్లిమ్) (త్రైసీరుర్రహ్మాన్). మద్యపానాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రవక్త (స) పదిమందిని శపించారు. 1. త్రాగేవారిని. 2. త్రాపించేవారిని 3. అమ్మేవారిని 4. కొనేవారిని 5. తయారుచేసేవారిని 6. తయారు చేయించేవారిని 7. దాన్ని ఎత్తేవారిని 8. ఎత్తించేవారిని 9. దాని సొమ్మునుతినేవారిని. ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు : "అల్లాహ్ తీర్పుదినం నాడు ముగ్గురి వైపు చూడడు. 1. తల్లిదండ్రుల పట్ల అవిధేయత గల సంతానం, 2. ఎల్లప్పుడూ మద్యం సేవించేవాడు, 3. ఏదైనా ఉపకారం చేసి చాటుకునేవాడు. వీరు స్వర్గంలో ప్రవేశించరు. (ఫజ్‌లుల్‌కబీర్). మద్యం సేవించేవారికి నలభై కొరడా దెబ్బలు కొట్టాలని ఆదేశించబడింది. అబూబకర్ (రజి) కాలంలో దీనిపై అమలు జరిగేది. ఉమర్ (రజి) కాలంలో మొదట ఇదే ఉండేది. కాని ప్రజలు దీన్నుండి దూరం కాలేదు. అందువల్ల ఉమర్ (రజి) సహాబాలతో సంప్రదించి ఈ దరువును 80 కొరడాలకు పెంచారు. షరీఅత్ ఆధారంగా ఇస్లామీ ప్రభుత్వానికి ఈ హక్కు ఉంది. ప్రభుత్వం తన శక్తి ద్వారా దీన్ని నిర్మూలించాలి. ఒకసారి ఉమర్ (రజి) మద్యం తయారుచేసే దుకాణాన్ని కాల్చివేయమని ఆదేశించారు.

100వ ఆయత్ : ఈ ఆయత్‌లో రెండు పదాలు వచ్చాయి. 1. ఖబీస్, 2. తయ్యిబ్. మంచి వస్తువును తయ్యిబ్ అంటారు. చెడ్డ వస్తువును ఖబీస్ అంటారు. కొందరు వ్యాఖ్యాతలు అపరిశుభ్రమైన నిషేధించబడిన దానిని ఖబీస్‌గా భావిస్తారు. తయ్యిబ్‌అంటే ధర్మసమ్మతమైనది పరిశుభ్రమైనది. అందరూ వీటిని గురించి ఒకేవిధంగా భావించరు. తయ్యిబ్, ఖబీస్‌లను పదార్థాలపై, వ్యక్తులపై కూడా ప్రయోగిస్తారు. ఈ ఆయత్‌లో రెండు విధాలుగా వ్యాఖ్యానించారు.

అంటే అల్లాహ్‌తఆలా వద్ద మంచి – చెడు, సత్కార్యం – పాపకార్యం రెండూ సమానం కావు. అల్లాహ్ పరిశుద్ధుడు అతను మంచినే ప్రేమిస్తాడు. చెడును ఎంతమాత్రం ప్రేమించడు మరియు పరిశుభ్రతనే అల్లాహ్ స్వీకరిస్తాడు. అపరిశుభ్రం నరకం పాలవుతుంది. సాఫల్యం కేవలం దైవభీతి గలవారికే లభిస్తుంది. దైవాజ్ఞాపాలన చేస్తూ తమ్ము తాము పరిశుభ్రంగా ఉంచుతారు. కొందరు చెడు యొక్క ఆధిక్యతను మంచిగా భావించి దాన్ని అనుసరిస్తారు. చెడును నివారించలేక దాన్ని నివారించలేమని తమ్ము తాము బలహీనులుగా భావిస్తారు. దీనివల్ల సమాజమంతా నష్టానికి గురవుతుంది. సమాజం పాపకార్యాల నిలయంగా మారిపోతుంది. దీనివల్ల మంచి చెడుల అర్థాలే మారిపోతాయి. ఈ ఆయత్‌వల్ల తెలిసేదేమిటంటే చెడు యొక్క ఆధిక్యతకు లోనయ్యేవారు చాలా చెడ్డవారని, అవివేకులని తేలిపోయింది. కాని దీని ఆధిక్యతకు లోనవకుండా తమ్ముతాము రక్షించుకొని రుజుమార్గంపై నడిచేవారే వివేకవంతులు. అందువల్ల విశ్వాసులు ఇలాంటి విషయాలకు దూరంగా ఉండాలి. మంచిని అనుసరించాలి – అది అల్పంగా ఉన్నాసరే. చెడును త్యజించాలి – అది అధికంగా ఉన్నాసరే. సూరె మాయిదాలో షరీఅత్ గురించి ప్రాధాన్యత ఇవ్వబడింది. దాన్ని గురించి వివరించబడింది.

101వ ఆయత్‌లో అల్లాహ్ తన దాసులను అల్లాహ్ మరియు అతని ప్రవక్త (స) పట్ల ధార్మిక వినయ విధేయతలను గూర్చి ఆదేశించాడు. ఇంకా వ్యర్థ ప్రశ్నల నుండి వారించాడు. అనవసరమైన విషయాల వెంట పడటాన్ని గురించి నివారించాడు. ఎందుకంటే వ్యర్థమైన ప్రశ్నలు వేస్తే ఒక్కోసారి బాధ కలిగించే మాటలు వినవలసి వస్తుంది. ఈ ఆయత్ ఇలాంటి ప్రశ్నల నుండి నివారిస్తుంది.

అనస్ బిన్ మాలిక్ (రజి) ఇలా ఉల్లేఖిస్తున్నారు – ఒకసారి ప్రవక్త (స) ప్రసంగించారు : అలాంటి ప్రసంగం నేనెప్పుడూ వినలేదు. ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు : "నాకు తెలిసిన విషయాలు మీకు తెలిస్తే నవ్వటం తగ్గుతుంది. ఏడ్వటం పెరుగుతుంది" ఇది విని సహాబా ముఖం చాటేసుకొని ఏడ్వసాగారు.

ఒక వ్యక్తి నా తండ్రి ఎవరని ప్రశ్నించాడు. ఫలానా వ్యక్తని సమాధానమిచ్చారు. అప్పుడు ఈ ఆయత్ అవతరించింది. (ఖత్తాన్). అనస్ బిన్ మాలిక్ ఇలా ఉల్లేఖిస్తున్నారు, ప్రజలు ప్రవక్త (స) ను అధికంగా ప్రశ్నించేవారు. ఒకసారి ప్రవక్త (స) విచ్చేసారు. మెంబర్‌పై ఎక్కి ఇలా ఉపదేశించారు : "ఈనాడు ఏ ప్రశ్నవేసినా దానికి తప్పకుండా సమాధానం ఇస్తాను." ఇది విని సహాబా దీనివల్ల అల్లాహ్ శిక్ష ఎక్కడ అవతరిస్తుందో అని భయపడ్డారు. నేను ఎటుచూసినా ప్రజలు గుడ్డ అడ్డం పెట్టుకొని ఏడుస్తూ కనబడ్డారు. ఒక వ్యక్తి నిలబడి "దైవప్రవక్తా! నా తండ్రి ఎవర"ని ప్రశ్నించాడు. "హుజాఫా" అని సమాధానం ఇచ్చారు. తరువాత ఉమర్ (రజి) నిలబడి మేము అల్లాహ్‌ను ప్రభువుగా, ముహమ్మద్ (స)ను ప్రవక్తగా స్వీకరిస్తున్నాము. పరీక్షల నుండి అల్లాహ్ శరణు వేడుకుంటున్నాము. మరల ప్రవక్త (స) ఇలా అన్నారు, "ఈనాటి మంచి మరియు చెడు నేనెప్పుడూ చూడలేదు. నా ముందు స్వర్గం–నరకం తేబడ్డాయి. నేను ఆ రెంటినీ ఆ గోడకన్నా దగ్గరగా చూసాను." అప్పుడు ఈ ఆయత్ అవతరించింది. (ఇబ్నె జరీర్). ఇబ్నె అబ్బాస్ ఇలా ఉల్లేఖిస్తున్నారు : "కొందరు ఎగతాళిగా ప్రవక్త (స)తో ప్రశ్నించేవారు. ఒకరు నా తప్పిపోయిన ఒంటె ఎక్కడుంది" అని ప్రశ్నించారు. అల్లాహ్‌తఆలా వీరి గురించే ఈ ఆయత్ అవతరింపజేసాడు.

రెండవ కారణం ఏమిటంటే – అల్లాహ్ ఇలా ఆదేశించాడు : "మీ పూర్వీకులు హరామ్ వస్తువుల గురించి ప్రశ్నించే వారు. వారికి సమాధానం లభించిన తరువాత కొందరు విశ్వసించేవారు. మరికొందరు తిరస్కరించేవారు. అంటే వారి ముందు విషయం వచ్చిన తరువాత కూడ వారు దాన్నుండి లాభం పొందలేదు. ఎందుకంటే వారు అనవసరమైన వ్యర్థ ప్రశ్నలు వేసేవారు.ముస్లిములను ఇలాంటి ప్రశ్నల నుండి వారించబడింది. క్రైస్తవులు ఆహారం గురించి ప్రశ్నించారు. మరల దాన్ని తిరస్కరించారు. అల్లాహ్ గుచ్చి గుచ్చి ప్రశ్నించవద్దని వారించాడు. గుచ్చి గుచ్చి ప్రశ్నించిన తరువాత ఖుర్ఆన్‌లో ఏదైనా కఠినమైన సమాధానం అవతరిస్తే మీకు చాలా కష్టం కలుగుతుంది. వహీ (దైవవాణి) వచ్చే వరకు వేచి ఉండండి. మీ మనస్సుల్లో ఉన్న ప్రశ్నలకు సరియైన సమాధానం అవతరిస్తుంది. (తఫ్సీర్ ఇబ్నె కసీర్).

ఆయత్ (103) లో అరబ్ ప్రజలు తమ విగ్రహాలను బలి ఇచ్చే జంతువుల రకాలు ఇవి. వీటిని గురించి వివిధ రకాలుగా వ్యాఖ్యానించడం జరిగింది. సహీహ్ బుఖారీలో దీని వివరాలు వచ్చాయి – "బహీరా" అంటే దాని పాలు పితకడం మానివేసారు. వీటిని విగ్రహాల కొరకు ప్రత్యేకించారు. ఎవరు కూడా దాని పొదుగులకు చేయి తగిలించేవారు కాదు. "సాయిబహ్" అంటే దాన్ని విగ్రహాల కొరకు విడిచిపెట్టేవారు. దాన్ని స్వారీ కొరకు లేదా సామాన్లు మోయడానికి ఉపయోగించేవారు కారు. "వసీలహ్" అంటే మొదటి సారి మరియు రెండవసారి కూడా ఆడ ఒంటెలనే ఈనిన ఒంటె. దీన్ని కూడా విగ్రహాల కొరకు విడిచిపెట్టేవారు. "హామ్" అంటే అధిక సంతానం గల మగ ఒంటె, దీన్ని కూడా ఎలాంటి సేవలకూ ఉపయోగించకుండా విగ్రహాలకు ప్రత్యేకించేవారు. హదీసులోఅందరికంటే ముందు విగ్రహాల కొరకు జంతువులను ప్రత్యేకించిన వ్యక్తి అమ్ర్ బిన్ ఖజాయీ అని ఉల్లేఖించబడింది. ప్రవక్త (స) తాను అతన్ని నరకంలో కాళ్ళు ఈడుస్తూ ఉండగా చూసానని ఉపదేశించారు. (సహీహ్ బుఖారీ, సూరె మాయిదహ్

| | |
|---|---|
| (110) ఇంకా ఆ సమయాన్ని గురించి ఊహించుకోండి, "మర్యమ్ కుమారుడైన ఈసా! జ్ఞాపకం తెచ్చుకో, నేను నీకూ, నీ తల్లికి అనుగ్రహించిన ప్రసాదాన్ని; నేను పరిశుద్ధాత్మ ద్వారా నీకు సహాయం చేశాను. నీవు ఊయలలో సైతం ప్రజలతో మాట్లాడేవాడివి, ఎదిగిన తరువాత కూడా. నేను నీకు గ్రంథాన్నీ, వివేకాన్నీ, తౌరాతునూ ఇంజీలునూ నేర్పాను. నీవు నా ఆదేశంతో పక్షి ఆకారం గల మట్టిబొమ్మను తయారుచేసి, దానిలో ఊదేవాడివి. అది నా ఆజ్ఞతో పక్షి అయ్యేది. నీవు పుట్టు గ్రుడ్డినీ, కుష్టురోగినీ నా ఆజ్ఞతో బాగుచేసే వాడివి. నీవు మృతులను నా ఆజ్ఞతో వెలికి తీసేవాడివి. నీవు స్పష్టమైన సూచనలతో ఇస్రాయీలు సంతతి వారి వద్దకు వచ్చినప్పుడు, వారిలోని సత్యతిరస్కారులు "ఈ సూచనలు మాయ తప్ప మరేమీ కాదు" అని అన్నారు. | إِذْ قَالَ ٱللَّهُ يَـٰعِيسَى ٱبْنَ مَرْيَمَ ٱذْكُرْ نِعْمَتِى عَلَيْكَ وَعَلَىٰ وَٰلِدَتِكَ إِذْ أَيَّدتُّكَ بِرُوحِ ٱلْقُدُسِ تُكَلِّمُ ٱلنَّاسَ فِى ٱلْمَهْدِ وَكَهْلًا ۖ وَإِذْ عَلَّمْتُكَ ٱلْكِتَـٰبَ وَٱلْحِكْمَةَ وَٱلتَّوْرَىٰةَ وَٱلْإِنجِيلَ ۖ وَإِذْ تَخْلُقُ مِنَ ٱلطِّينِ كَهَيْـَٔةِ ٱلطَّيْرِ بِإِذْنِى فَتَنفُخُ فِيهَا فَتَكُونُ طَيْرًۢا بِإِذْنِى ۖ وَتُبْرِئُ ٱلْأَكْمَهَ وَٱلْأَبْرَصَ بِإِذْنِى ۖ وَإِذْ تُخْرِجُ ٱلْمَوْتَىٰ بِإِذْنِى ۖ وَإِذْ كَفَفْتُ بَنِىٓ إِسْرَٰٓءِيلَ عَنكَ إِذْ جِئْتَهُم بِٱلْبَيِّنَـٰتِ فَقَالَ ٱلَّذِينَ كَفَرُوا۟ مِنْهُمْ إِنْ هَـٰذَآ إِلَّا سِحْرٌ مُّبِينٌ ﴿110﴾ |

– హ.నెం. 4257). ఈ ఆయత్‌లో అల్లాహ్‌తఆలా ఈవిధంగా ధర్మసమ్మతం చేయలేదని తెలుపబడినది. ఎందుకంటే బలి ఇవ్వటం మొదలైనవన్నీ కేవలం తన కోసం ప్రత్యేకించాడు. కాని విగ్రహాలకు బలి ఇవ్వటం అనేది ముష్రికులు ప్రారంభించారు. ఇంకా విగ్రహాల మరియు ఇతరుల పేరిట జంతువులను విడిచిపెట్టుట, బలి ఇచ్చుట, సమర్పించుట మొదలయిన ఈ పరంపర ఈనాడు కూడా విగ్రహారాధకుల్లో, ముస్లిముల్లో ఉన్నాయి. అల్లాహ్‌తఆలా మనందరినీ వీటినుండి కాపాడుగాక! (అహ్‌సనుల్ బయాన్).

ఆయత్ 104లో, ముష్రికులనుద్దేశించబడింది. ముష్రికులు వివిధ రకాలకు చెందిన సాటి కల్పించే కార్యాలలో నిమగ్నులై ఉండేవారు. వారితో, "మీరు అల్లాహ్‌పై అబద్ధాలు కల్పించిన మీ తాత ముత్తాతల పరంపరను విడిచిపెట్టండి. మరియు అల్లాహ్ మరియు అతని ప్రవక్త ఆదేశాలపై అమలు చేయండి" అని అన్నప్పుడు వారు వెంటనే మేము మా తాత ముత్తాతల పద్ధతినే అనుసరిస్తాం అని అంటారు. సమాధానంగా అల్లాహ్, "వారి తాత ముత్తాతలు సత్యం తెలియని వారైనప్పటికీ, వారు వారి తాత ముత్తాతలనే అనుసరిస్తారా?" అని ప్రశ్నించాడు. ఈ అంధానుసరణ మరియు భయంకరమైన కల్పనల తరువాత విశ్వాసులకు ఖుర్ఆన్‌ని అనుసరించి తమ్ము తాము సరిదిద్దుకోవాలని బోధించబడింది.

ఒక వ్యక్తి రుజుమార్గంపై ఉండి తన శక్తికొలదీ మంచిని బోధిస్తూ చెడును నిర్మూలిస్తూ ఉంటే, తీర్పుదినం నాడు ఇతరుల భారం అతనిపై పడదు. ప్రతి వ్యక్తికి అతను చేసిన దానికి ఫలితం దక్కుతుంది. ఈ ఆయత్‌లో ఈ విషయమే తెలుపబడింది.

ఆయత్ 105లో, మంచిని బోధించటం, చెడుల నుండి వారించటం అనేది ముస్లిములందరి బాధ్యత. ఒక

(111) అప్పుడు నేనే హవారీలకు, "నన్నూ, నా ప్రవక్తను విశ్వసించండి" అని సూచించినప్పుడు వారు "మేము విశ్వసించాము, మేము ముస్లిములము అయ్యామన్న దానికి నీవే సాక్షివి" అని అన్నారు.
(112) మరొక సంఘటనను కూడా జ్ఞాపకం తెచ్చుకో. వారు "మర్యమ్ కుమారుడైన ఈసా! నీ ప్రభువు మా కొరకు ఆహార పదార్థాలతో నిండిన ఒక పళ్ళాన్ని ఆకాశం నుండి దించగలడా?" అని సవాలు చేసినప్పుడు, ఈసా, "మీరు విశ్వాసులే అయితే అల్లాహ్‌కు భయపడండి" అని అన్నాడు.
(113) వారు ఇలా అన్నారు : "ఆ పళ్ళెంలో ఉన్న ఆహారాన్ని తినాలనీ, మా హృదయాలకు తృప్తి కలగాలనీ, నీవు మాకు బోధించినదంతా సత్యమని మాకు తెలియాలనీ, ఇంకా మేము దానికి సాక్షులుగా ఉండాలనీ మాత్రమే మేము కోరుకుంటున్నాము."
(114) అప్పుడు మర్యమ్ కుమారుడైన ఈసా ఇలా ప్రార్థించాడు : "ఓ అల్లాహ్! మా ప్రభూ! ఆకాశం నుండి మాపై ఆహారంతో నిండిన పళ్ళాన్ని ఒక దానిని అవతరింపజెయ్యి. అది మాకూ, మా పూర్వీకులకూ, మా తరువాతి వారికీ ఒక పండుగ సమయంగా నిర్ణయించబడాలి. నీ వద్ద నుండి ఒక సూచన కాగల్గాలి. మాకు ఆహారం ప్రసాదించు. నీవు ఉత్తమ ఆహారం ప్రసాదించేవాడవు."

وَاِذۡ اَوۡحَيۡتُ اِلَى الۡحَوَارِيّٖنَ اَنۡ اٰمِنُوۡا بِىۡ
وَبِرَسُوۡلِىۡ‌ۚ قَالُوۡۤا اٰمَنَّا وَاشۡهَدۡ بِاَنَّنَا
مُسۡلِمُوۡنَ ﴿111﴾
اِذۡ قَالَ الۡحَوَارِيُّوۡنَ يٰعِيۡسَى ابۡنَ مَرۡيَمَ هَلۡ
يَسۡتَطِيۡعُ رَبُّكَ اَنۡ يُّنَزِّلَ عَلَيۡنَا مَآٮِٕدَةً مِّنَ
السَّمَآءِ‌ ؕ قَالَ اتَّقُوا اللّٰهَ اِنۡ كُنۡتُمۡ
مُّؤۡمِنِيۡنَ ﴿112﴾
قَالُوۡا نُرِيۡدُ اَنۡ نَّاۡكُلَ مِنۡهَا وَتَطۡمَٮِٕنَّ قُلُوۡبُنَا
وَنَعۡلَمَ اَنۡ قَدۡ صَدَقۡتَنَا وَنَكُوۡنَ عَلَيۡهَا مِنَ
الشّٰهِدِيۡنَ ﴿113﴾
قَالَ عِيۡسَى ابۡنُ مَرۡيَمَ اللّٰهُمَّ رَبَّنَاۤ اَنۡزِلۡ
عَلَيۡنَا مَآٮِٕدَةً مِّنَ السَّمَآءِ تَكُوۡنُ لَنَا عِيۡدًا
لِّاَوَّلِنَا وَاٰخِرِنَا وَاٰيَةً مِّنۡكَ‌ۚ وَارۡزُقۡنَا وَاَنۡتَ
خَيۡرُ الرّٰزِقِيۡنَ ﴿114﴾

ఉల్లేఖనంలో అబూబకర్ (రజి) దేవుని గొప్పతనాన్ని పొగిడిన తరువాత ఇలా అన్నారు, "ప్రజలారా! మీరు ఈ ఆయత్‌ని పఠిస్తారు. దాని తప్పుడు భావం గ్రహిస్తారు. నేను ప్రవక్త (స)ని ఇలా అంటుండగా విన్నాను, "ఎప్పుడైతే ప్రజలు చెడును చూసి వారించరో వారందరిపై అల్లాహ్ శిక్ష అవతరిస్తుందనే అనాలి." (సహీహ్ అబూదావూద్ – హ.నెం. 4338) తిర్మిజిలోని అబూ సాలబా ఇలా ఉల్లేఖించారు – దీని భావమేమంటే, చివరి కాలంలో వచ్చే ముస్లింలు. అప్పుడు ప్రతి వ్యక్తి మనోవాంఛలకు దాసుడైపోతాడు. ప్రపంచ జీవితానికి ధర్మంపై ప్రాధాన్యతనిస్తాడు. ఇంకా ప్రతి వ్యక్తి తన నిర్వాకంపై సంతోషంగా ఉంటాడు. ప్రవక్త (స) ఈ కాలం ముస్లిములకు ఇలా బోధించారు, ఆ కాలం రాగానే ప్రజల్ని విడిచిపెట్టి తన గురించి ఆలోచించుకోవడం మంచిది. (తైసీరుర్రహ్మాన్)

(115) అల్లాహ్ ఇలా జవాబు పలికాడు : "నేను దానిని మీపై అవతరింపజేస్తాను. కాని దాని తరువాత కూడా మీలో ఎవరైనా అవిశ్వాసానికి గురైతే, వారికి నేను ఇంతవరకూ ఎవరికీ విధించని శిక్ష విధిస్తాను." (116) అల్లాహ్, "మర్యమ్ కుమారుడవైన ఓ ఈసా! నీవు మానవ జాతితో, అల్లాహ్‌ను కాదని నన్నూ, నా తల్లిని దేవుళ్ళుగా భావించండి అని అన్నావా?" అని అడిగినపుడు అతను ఇలా విన్నవించుకుంటాడు : "నీవు పరమ పవిత్రుడవు! ఏ మాటను అనే హక్కు నాకు లేదో ఆ మాటను అనటం నాకు తగిన పనికాదు. ఒకవేళ నేను అలా అని ఉంటే, అది నీకు తప్పకుండా తెలిసివుండేది. నా మనస్సులో ఏముందో నీకు తెలుసు. నీ మనస్సులో ఏముందో నాకు తెలియదు. నీవు రహస్యంగా ఉన్న విషయాలన్నీ తెలిసిన మహాజ్ఞానివి. (117) నీవు ఆదేశించిన దానిని తప్ప మరి దేన్నీ నేను వారికి చెప్పలేదు. అది "అల్లాహ్‌ను ఆరాధించండి. ఆయన నాకూ ప్రభువే, మీకూ ప్రభువే. నేను వారిమధ్య ఉన్నంత కాలం నేను వారిని కనిపెట్టి ఉన్నాను. నీవు నన్ను పిలుచుకున్న తరువాత నీవే వారిని కనిపెట్టుకొని ఉంటున్నావు. నీవు సమస్త విషయాలను కనిపెట్టుకొని ఉండేవాడవు. (118) ఒకవేళ నీవు వారిని శిక్షించదలచుకుంటే వారు నీ దాసులు, ఒకవేళ క్షమించదలచుకుంటే నీవు శక్తిమంతుడవు, వివేకవంతుడవు." (119) అప్పుడు అల్లాహ్ ఇలా సెలవిస్తాడు : "ఈ రోజు సత్యవంతులకు వారి సత్యం లాభాన్ని చేకూరుస్తుంది. వారికి క్రింద కాలువలు ప్రవహించే ఉన్యానవనాలు లభిస్తాయి. అక్కడ వారు ఎల్లప్పుడూ ఉంటారు. వారు అల్లాహ్ అంటే ఇష్టపడతారు. అల్లాహ్ వారంటే ఇష్టపడతాడు. ఇదే గొప్ప విజయం."

قَالَ اللّٰهُ اِنِّىۡ مُنَزِّلُهَا عَلَيۡكُمۡ‌ ۚ فَمَنۡ يَّكۡفُرۡ بَعۡدُ
مِنۡكُمۡ فَاِنِّىۡۤ اُعَذِّبُهٗ عَذَابًا لَّاۤ اُعَذِّبُهٗۤ اَحَدًا مِّنَ
الۡعٰلَمِيۡنَ ﴿115﴾ ع 15 7 5
وَاِذۡ قَالَ اللّٰهُ يٰعِيۡسَى ابۡنَ مَرۡيَمَ ءَاَنۡتَ قُلۡتَ
لِلنَّاسِ اتَّخِذُوۡنِىۡ وَاُمِّىَ اِلٰهَيۡنِ مِنۡ دُوۡنِ اللّٰهِ‌ؕ
قَالَ سُبۡحٰنَكَ مَا يَكُوۡنُ لِىۡۤ اَنۡ اَقُوۡلَ مَا لَيۡسَ
لِىۡ بِحَقٍّ‌ ؕ اِنۡ كُنۡتُ قُلۡتُهٗ فَقَدۡ عَلِمۡتَهٗ‌ ؕ تَعۡلَمُ
مَا فِىۡ نَفۡسِىۡ وَلَاۤ اَعۡلَمُ مَا فِىۡ نَفۡسِكَ‌ ؕ اِنَّكَ
اَنۡتَ عَلَّامُ الۡغُيُوۡبِ ﴿116﴾
مَا قُلۡتُ لَهُمۡ اِلَّا مَاۤ اَمَرۡتَنِىۡ بِهٖۤ اَنِ اعۡبُدُوا اللّٰهَ
رَبِّىۡ وَرَبَّكُمۡ‌ ۚ وَكُنۡتُ عَلَيۡهِمۡ شَهِيۡدًا مَّا دُمۡتُ
فِيۡهِمۡ‌ ۚ فَلَمَّا تَوَفَّيۡتَنِىۡ كُنۡتَ اَنۡتَ الرَّقِيۡبَ
عَلَيۡهِمۡ‌ ؕ وَاَنۡتَ عَلٰى كُلِّ شَىۡءٍ شَهِيۡدٌ ﴿117﴾
اِنۡ تُعَذِّبۡهُمۡ فَاِنَّهُمۡ عِبَادُكَ‌ ۚ وَاِنۡ تَغۡفِرۡ لَهُمۡ
فَاِنَّكَ اَنۡتَ الۡعَزِيۡزُ الۡحَكِيۡمُ ﴿118﴾
قَالَ اللّٰهُ هٰذَا يَوۡمُ يَنۡفَعُ الصّٰدِقِيۡنَ صِدۡقُهُمۡ‌ ؕ
لَهُمۡ جَنّٰتٌ تَجۡرِىۡ مِنۡ تَحۡتِهَا الۡاَنۡهٰرُ خٰلِدِيۡنَ
فِيۡهَاۤ اَبَدًا‌ ؕ رَضِىَ اللّٰهُ عَنۡهُمۡ وَرَضُوۡا عَنۡهُ‌ ؕ
ذٰلِكَ الۡفَوۡزُ الۡعَظِيۡمُ ﴿119﴾

| | |
|---|---|
| (120) భూమి, ఆకాశాలు వాటిలో ఉన్న సమస్త సామ్రాజ్యం అల్లాహ్‌కు చెందుతుంది. ఆయనకు వస్తువులన్నింటిపైనా అధికారం ఉంది. | لِلّٰهِ مُلْكُ السَّمٰوٰتِ وَالْاَرْضِ وَمَا فِيْهِنَّ ؕ وَهُوَ عَلٰى كُلِّ شَیْءٍ قَدِيْرٌ ﴿120﴾ |

ع 16 5 6

109 – 120 ఆయత్‌ల వివరణ :

ఆయత్‌ల మధ్య సంబంధం : వెనుకటి ఆయత్‌లలో ప్రజలు పరస్పరం న్యాయంగా, ధర్మంగా వ్యవహరించాలి. ప్రతీ విషయంలో దైవభీతి కలిగి ఉండాలి. మరణ సమయంలో కూడా వీలునామా వ్రాయించేటప్పుడు న్యాయంగా ధర్మంగా వ్యవహరించాలి అని ఆదేశించబడింది. ఇప్పుడు ఈ ఆయత్‌లలో అల్లాహ్‌తఆలా తీర్పుదినం నాడు అందరినీ ఒకచోట చేర్చునని, అందరి లెక్కలు తీసుకుంటాడని చివరికి ఈసా (అ) లాంటి గొప్ప ప్రవక్తలను కూడా, "నీవు క్రైస్తవులను నన్నూ, నా తల్లిని ఆరాధించండని, అల్లాహ్‌ను త్యజించండని అన్నావా?" అని అల్లాహ్ నిలదీస్తాడు. అప్పుడు ఈసా (అ) భయపడుతూ అతి అణకువతో, "ఓ అల్లాహ్! నేను ఇలా ఎన్నటికీ అనలేదు. వీళ్ళు తమ తాత ముత్తాతల అనుసరణలో నా తల్లిని పూజించారు. నేనెప్పుడూ దాన్ని గురించి ఆదేశించలేదు. నేను కేవలం అల్లాహ్‌నే ఆరాధించమని ఆదేశించాను. ఎందుకంటే ఆయనే మన ప్రభువు. సర్వం ఆయనదే ఇతరుల వద్ద ఏమి లేదు" అంటారు.

వ్యాఖ్యానం : 109వ ఆయత్‌లో అల్లాహ్ హషర్‌మైదానంలో మానవులందరినీ వారి ప్రవక్తలతో ఎలా వ్యవహరించారని ప్రశ్నిస్తాడు. దాన్ని గురించి వారికి బాగా తెలుసు. కాని వారు తీర్పుదినం యొక్క బాధల వల్ల తిరస్కరిస్తారు. అగోచరాల జ్ఞానం కేవలం అల్లాహ్‌కే ఉంది. అందువల్లే వారు, "నీవే అగోచర జ్ఞానం గలవాడిని" అని అంటారు. దీనివల్ల తెలిసిందేమిటంటే ప్రవక్తలు, సందేశహరులు, అగోచరజ్ఞానం కలిగి ఉండరు. ఏదైనా అగోచర జ్ఞానం ఉంటే అది దైవదౌత్యానికి, విధులకు సంబంధించిన విషయం అయి ఉంటుంది. వీటిని కూడా వారికి వహీ ద్వారా తెలియజేయటం జరుగుతుంది. ఎందుకంటే సమస్త విషయాలు తెలిసినవాడే అగోచర జ్ఞాని. ఇతరులు చెబితే తెలుసుకున్నవాడు, అగోచర జ్ఞానం కలవాడు కాదు, అజ్ఞానం అగోచర జ్ఞానం అనబడదు. (అహ్‌సనుల్ బయాన్).

110వ ఆయత్‌లో అల్లాహ్‌తఆలా తన ప్రవక్త మరియు దాసుడైన ఈసా (అ)కు ప్రసాదించిన గొప్ప గొప్ప మహిమల గురించి చర్చించబడింది. నేను నిన్ను తండ్రి లేకుండా కేవలం తల్లి ద్వారా సృష్టించాను. నీ తల్లిని నా నోటి ద్వారానే ఇతరుల ఆరోపణల నుండి విముక్తి కలిగించాను. నిన్ను ఒక దివ్య సూచనగా చేసాము. ఈ విధంగా నిన్ను జిబ్రీల్ ద్వారా శక్తిని ప్రసాదించాము. నిన్ను బాల్యంలో, యవ్వనంలో కూడా సందేశ ప్రచారకునిగా చేశాము. పాలు త్రాగే వయస్సులో మాట్లాడే శక్తిని ప్రసాదించాము. నువ్వు నీ తల్లి శీలం గురించి సాక్ష్యం ఇచ్చి ఆరోపణలనుండి రక్షించావు. ఇంకా నువ్వు నన్ను ఆరాధ్యుడిగా స్వీకరించావు. దైవప్రవక్తనని ఇతరులకు తెలియజేశావు. తరువాత అల్లాహ్, మేము నిన్ను వ్రాయడం, బుద్ధివివేకాన్ని మరియు మూసా (అ)పై అవతరించిన తౌరాతు గ్రంథాన్ని నేర్పాము. నా అనుమతితో నీవు మట్టితో పక్షులను చేసి అందులో ఊదితే అది పక్షి అయిపోయేది. ఇంకా నీవు గ్రుడ్డివారిని, కుష్ఠురోగుల్ని నయం చేసేవాడవు.

సూరె ఆలె ఇమ్రాన్‌లో దీన్ని గురించి ప్రస్తావించటం జరిగింది. మరల అల్లాహ్ ఇలా ఉపదేశించాడు, "నా అనుమతితో నీవు శవాలను బ్రతికించేవాడివి. నీవు పిలిచిన వెంటనే నా ఆనతితో, శక్తితో సమాధుల నుండి లేచివచ్చేవారు." (తఫ్‌సీర్ ఇబ్నెకసీర్)

112వ ఆయత్‌లో మాయిదహ్ గురించి ప్రస్తావించబడింది. మాయిదహ్ అంటే ఒక పెద్ద పళ్ళెం లేదా చాప. దీన్నే సూరా పేరుగా తీసుకోవడం జరిగింది. ఇబ్రాహీం (అ) అల్లాహ్‌ని, "శవాలను ఎలా బ్రతికింపజేస్తావు" అని ప్రశ్నించినట్లు హవారియ్యాలు మాయిదహ్ కొరకు ప్రశ్నించారు. అప్పుడు ఈసా (అ) మాపై మాయిదహ్

అవతరింపజేయమని అల్లాహ్‌ని ప్రార్థించారు. అప్పుడు అల్లాహ్ ఇలా అన్నాడు, “నేను మీపై ఆహారంతో నిండిన పళ్ళాన్ని లేదా విందు చాపను అవతరింపజేస్తాను. కాని ఆ తరువాత కూడా తిరస్కరిస్తే ఇతరులెవ్వరికీ శిక్షించని విధంగా శిక్షిస్తాను. అల్లాహ్ యొక్క ఈ వాక్యం వల్ల హవారియ్యూలు ఆగిపోయారు. ఆ తరువాత మాయిదహ్, ఆకాశం నుండి దిగిందా? దిగలేదా? కొందరు దిగిందని అంటున్నారు. మరికొందరు దిగలేదని అంటున్నారు. దీన్ని గురించి ఎటువంటి సహీహ్ హదీసూ లేదు. ఇమామ్ షౌకానీ, ఇబ్నె జరీర్ తబ్‌రీ దిగిందని అంటున్నారు. ఇమామ్ ఇబ్నె కసీర్ ముజాహిద్ మరియు హసన్ బస్రీలు మాయిదహ్ అవతరించబడలేదు అనే అభిప్రాయాన్ని సమర్థించారు. మాయిదహ్ అవతరించబడినట్లు ప్రపంచ చరిత్రలో ఎక్కడా వినలేదు. ఇంకా క్రైస్తవుల గ్రంథాలలో కూడా లేదు. ఒకవేళ అవతరించబడి ఉంటే ఈ విషయం ప్రజల్లో ఖ్యాతిగాంచి ఉండేది. గ్రంథాల్లో కూడా ప్రస్తావించబడి ఉండేది.

116వ ఆయత్‌లో తీర్పుదినాన ప్రశ్నించబడుతుందని ఉంది. అంటే అల్లాహ్‌ను వదలి ఇతరులను పూజించే వారికి ఇదొక హెచ్చరిక. ఎవర్ని మీరు దేవుళ్ళుగా భావించారో వారే ఈనాడు దైవం సమక్షంలో ప్రశ్నించబడుతున్నారు. ఇంకో విషయం ఏమిటంటే, క్రైస్తవులు ఈసా (అ)తో పాటు అతని తల్లి మర్యమ్‌ను కూడా ఆరాధ్యులుగా కల్పించుకున్నారు. ఇంకో విషయం ఏమిటంటే, అల్లాహ్ తప్ప అంటే ఎవరైనా కావచ్చు. విగ్రహాలు, సమాధులు, పుణ్య పురుషులు, చెక్కబొమ్మలు మొదలైనవి. అల్లాహ్‌ను వదలి ఇతరుల్ని ఎవరిని ఆరాధించినా వారు ముష్రికులే (సాటి కల్పించేవారే). అల్లాహ్ ఈసా (అ)తో నువ్వు వారితో నిన్ను ఆరాధ్యునిగా పూజించమని ఆదేశించావా? అని ప్రశ్నిస్తాడు. అప్పుడు ఈసా (అ) భయంతో ఓ అల్లాహ్ నీవు అంతా తెలిసినవాడవు. దేని గురించి నువ్వు ఆజ్ఞాపించావో దాన్నిగురించే ఆదేశించాను. కాని వారు నన్ను ఆరాధ్య దైవంగా చేసుకున్నారు. నేను నిరపరాధిని. నాకేం తెలియదు. నేను కేవలం నిన్నే ఆరాధించమని ఆదేశించాను. నీవు నన్ను ఎత్తుకున్న తరువాత వారు చేసిన వాటికి నేను బాధ్యుణ్ని కాను” అంటారు. అంతిమ దైవప్రవక్త (స) ఇలా అన్నారు, “తీర్పుదినం నాడు నా ఉమ్మత్‌కు చెందిన కొందరిని దైవదూతలు నరకంలోనికి తీసుకొని పోతారు. అప్పుడు నేను, “ఓ అల్లాహ్ వీరు నా అనుచరులు” అని అంటాను. సమాధానంగా ఇలా ఆదేశించబడుతుంది, “మీ తర్వాత ఇస్లాంలో తమ ఇష్టం వచ్చినట్లుగా కల్పనలు చేసారు.” అప్పుడు నేను ఈసా (అ) అన్నట్లుగానే అంటాను, “వారిలో ఉన్నంత కాలం నేను ధర్మాన్ని కాపాడాను. నీవు నన్ను ఎత్తుకున్న తరువాత వారి సంగతి నీకే తెలుసు.” సమాధానంగా “నువ్వు వారి నుండి వేరైనప్పటి నుండి వీరు ఇస్లాం నుండి వెనక్కి తగ్గుతూ ఉన్నారు.”